ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-11-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 279 పేజీలు: 14 వెల: 6.50

అమెరికా 'సెకండ్ లేడీ' తెలుగింటి ఆడపడుచు
సెనెట్‌కు తొలిసారి ట్రాన్స్‌జెండర్ ఎన్నిక
5

## ట్రంప్. 2.0



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయభేరి!

మళ్లీ శ్వేతసౌధంలోకి అడుగిడుతున్న ట్రంప్

ఆయనకు మేజిక్ ఫిగర్ 270 దాటిన ఎలక్టోరల్ ఓట్లు

224 మాత్రమే సాధించిన కమలా హ్యారిస్

స్వింగ్‌స్టేట్లలో రిపబ్లికన్ పార్టీకే ఆధిక్యత

మరో 30 ఓట్లు కూడా ట్రంప్‌కే వచ్చే అవకాశం

2

### ట్రంప్‌కు..

టెక్సాస్ - 40, ఫ్లోరిడా - 30, పెన్సిల్వేనియా - 19, ఒహాయో - 17, నార్త్ కరోలినా - 16, జార్జియా - 16, టెన్నిసి - 11, ఇండియానా - 11, విస్కాన్సిన్ - 10, మిస్సోరి - 10, అలబామా - 9, సౌత్ కరోనినా - 9, కెంటకి - 8, ఒక్లహామా - 7, అర్కాన్సాస్ - 6, అయోలా - 6, కన్సాస్ 6, మిసిసిపి -6, యుటా - 6, వెస్ట్‌వర్జీనియా - 4, మోంటానా - 4, ఐడహో - 4, నార్త్ డకోటా - 3, సౌత్ డకోటా - 3

### హ్యారిస్‌కు..

కాలిఫోర్నియా - 54, న్యూయార్క్ - 28, ఇల్లినాయిస్ - 19, న్యూజెర్సీ -14, వర్జీనియా - 13, వాషింగ్టన్ - 12, మసాచుసెట్స్ - 11, మేరీలాండ్ - 10, కొలరాడో - 10, మిన్నెసోటా - 10, ఓరెగాన్ - 8, కనెక్టికట్ - 7, న్యూమెక్సికో - 5, హవాయి - 4, న్యూహ్యాంప్‌షైర్ - 4, రోడ్‌ఐలాండ్ - 4, డెలవేర్ - 3, అరిజోనా - 11, మిషిగన్ - 15

# కొత్త 'ల్యాండ్ గ్రాబింగ్' చట్టం అమలు

### కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం

### జిఎస్టీ చట్ట సవరణ, నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల చెల్లింపునకు ఆమోదం

### సిఆర్‌డిఎ పరిధి అదనంగా 8,352 చ.కిమీ విస్తరణ

### పిఠాపురం, కుప్పం ప్రాంతాల ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు

### జ్యుడీషియల్ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 61కి పెంపు



**విజయవాడ,నవంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం కచ్చితంగా ప్రజాభ్యున్నతిని దృష్టిలో ఉంచుకునే తీసుకుంటామని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.గత ప్రభుత్వంలో అప్పటి అధికార పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులకుపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. ల్యాండ్ గ్రాంబింగ్ చట్టాన్ని నూతనంగా అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఎపి జిఎస్టీ 2004 చట్ట సవరణ, 2014-18 మధ్య నీరుచెట్టు, పెండింగ్ బిల్లుల చెల్లింపుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఆ దిశలో మంత్రి మండలి సమావేశంలో కీలకంగా నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం బుధవారం సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం ఉదయం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, సామాజిక సంక్షేమం, విద్యారంగం తదితర అంశాలపై సమావేశం చర్చించింది,ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 10 అజెండా అంశాలు ఆధారంగా మంత్రి వర్గంలో చర్చ సాగింది. సమావేశంలో ప్రతిపాదిత అంశాలన్నింటికి ఏకగ్రీవ ఆమోదం లభించింది. పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి శాఖలో పనులకు బిల్లులు చెల్లించాలని మంత్రివర్గం తీర్మానించింది.
2014-15 నుంచి 2018-19 సంవత్సరాల మధ్య పూర్తయిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి పనుల బిల్లులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎపి లాండ్ గ్రాబింగ్ ప్రొటెక్షన్ బిల్లు 2024లో కొత్త ముసాయిదా బిల్‌ను ప్రవేశపెట్టడం కేబినెట్ ఆమోదించింది.ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 1982బిల్లు ప్రతిపాదనపై కేబినేట్ కీలకంగా చర్చించింది.దీనిపై సమగ్రంగా ఆలోచన చేసిన తరువాత నూతన ల్యాండ్ గ్రాబియింగ్ చట్టాన్ని తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. భూసేకరణ చట్టంలోని కొన్ని నిబంధనల కారణంగా భూ అక్రమణల్లో కేసుల నమోదుకు ఇబ్బందులు వస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో లక్షల ఎకరాలు అన్యాక్రాంతమయినట్లు ప్రభుత్వం గుర్తించింది, ప్రభుత్వానికి అందిన ఫిర్యాదుల్లో భూ అక్రమణలకు సంబంధించినవే ఎక్కువ ఉన్నాయని సిఎం చంద్రబాబు నాయుడు సమావేశంలో ప్రస్తావించారు. ఆ స్థానంలో కొత్త చట్టం తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది.
ఇందులో భాగంగానే భూసేకరణ చట్టం 1982ను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది,కొత్తగా ల్యాండ్ గ్రాబింగ్ ప్రోహిభిషన్ బిల్లు-2024 తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం ముసాయిదాను రూపొందించింది. మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై చర్చించి ఆమోదించింది. ఎపి పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ 1984 సవరణకు కేంద్రం ఆమోదం తెలిపింది. జ్యుడిషియల్ ఆఫీసర్ల రిటైర్మెంట్ వయసు 60 నుండి 61 సంవత్సరాలకు పెంచేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది.ఈ సవరణ 2024 నవంబరు 1నుండి అమలులోకి రానుంది, ఎపి గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ సవరణ బిల్లు 2024కు కేబినేట్ ఆమోదం తెలిపింది. ఎపి ఎక్సైజ్ సవరణ ఆర్డినెన్స్ 2024 కేబినెట్ ఆమోదించిన మరో కీలక నిర్ణయాన్ని మంత్రి మండలి తీసుకుంది. దీనిలో రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సవరణ ఆర్డినెన్స్ 2024 కూడా ఆమోదం ఇచ్చారు. కుప్పం, పిఠాపురం ప్రాంతాల్లో ఏరియా డెవలప్మెంట్ అథారిటీలను ఏర్పాటుచేసేందుకు కేబినెట్ ఆమోదించింది. కుప్పం డెవలప్మెంట్ అథారిటీ నాలుగు మండలాలను, ఒకమున్సిపాలిటీని కవర్ >>2

## 'పిఎం విద్యాలక్ష్మి'కి కేంద్ర కేబినెట్ ఆమోదం

### వివరాలు వెల్లడించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, నవంబరు 6:** విద్యార్థులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. పిఎం విద్యాలక్ష్మి పథకానికి కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.
పిఎం విద్యాలక్ష్మి పథకం ద్వారా దేశవ్యాప్తంగా 860 విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో రూ.7.50 లక్షల వరకు రుణం లభించనుంది. రుణంలో 75 శాతం వరకు బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వనుంది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడిస్తూ ఎఫ్‌సిఐలో మూలధన అవసరాలకు రూ.10,700 కోట్లను కేటాయించేందుకు కేబి నెట్ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా యేటా 22 లక్షల మందికి పైగా ప్రతిభావంతులైన విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. రూ.8 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నవారికి ఈ పథకం వర్తింపచేయనున్నారు. రూ.10లక్షల వరకు రుణాలపై రూ.3 శాతం వడ్డీరాయితీ కల్పించనున్నారు. ఏదైనా ప్రభుత్వ స్కాలర్‌షిప్ లబ్దిదారులు ఈ పథకానికి అనర్హులు. విద్యార్థులు పిఎం విద్యాలక్ష్మి వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు

## డ్రోన్ పాలసీకి మంత్రి మండలి ఆమోదం

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో డ్రోన్ పాలసీకి మంత్రి మండలి ఆమోదం తెలిపింది.ఆ వెంటనే ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. రూ.1000 కోట్లు పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ఈ పాలసీ రూపొందించబడింది. మంత్రి మండలి సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న డ్రోన్ పాలసీ దేశంలోనే అత్యుత్తమ డ్రోన్ పాలసీగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ సంస్థ ఐదేళ్లలో చేపట్టాల్సిన లక్ష్యాలతో రూపొందించిన డ్రోన్ పాలసీ 2024-2029 ముసాయిదా పాలసీపై ఆయన పలు అంశాలను వివరించారు.
రాష్ట్రపెట్టుబడులు, మౌలిక సుదాపాయాల శాఖ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఎండీ కె.దినేష్ కుమార్‌లు ఈ పాలసీ గురించి ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ మన రాష్ట్రం రూపొందిస్తున్న డ్రోన్ పాలసీ దేశంలోనే అత్యుత్తమ డ్రోన్ పాలసీగాఉండాలని సూచించారు దేశంలో డ్రోన్ పరిశ్రమలకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ కేంద్రంగా ఉండేలా చూడాలన్నారు. డ్రోన్ తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే సంస్థలకు మంచి ప్రోత్సహకాలు ఇచ్చి ఈ రంగంలో భారీగా పెట్టుబడులు ఆకర్షించాలని చెప్పారు. కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లును డ్రోన్ తయారీ పరిశ్రమలు నెలకొల్పడానికి అనుకూలమైందిగా అభివృద్ధి చేయడానికి >>2

# అమిత్‌షాతో పవన్ భేటీ

### రాష్ట్రంలోని తాజా పరిస్థితిపై చర్చలు

### సున్నిత అంశాలను అంతర్గత సమావేశాలకే పరిమితం చేయాలని డిప్యూటీ సిఎంకు అమిత్‌షా సూచించినట్లు సమాచారం

### మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారానికి రావాలని కోరిన అమిత్‌షా



కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు జ్ఞాపికను అందిస్తున్న డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,నవంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యారు. వెలగపూడి సచివాలయంలో మంత్రివర్గ సమావేశం అనంతరం పవన్ విజయవాడ (గన్నవరం) విమానాశ్రయం నుంచి ప్రత్యేక ఫ్లైయిట్ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.అనంతరం ఆయన ముందుగా తీసుకున్న అప్పాయింట్‌మెంట్‌ను అనుసరించి కేంద్రమంత్రి అమిత్‌షాను కలుసుకున్నారు.ఈ సమావేశంలో పవన్ కేంద్రమంత్రి అమిత్ షాతో రాష్ట్రానికి రావాల్సిన నిధులు, సహకార శాఖ నుంచి నిధుల కేటాయింపుపైతో మాట్లాడినట్లు సమాచారం.కీలకంగా అమరావతికి, పోలవరానికి నిధుల కేటాయింపు ధన్యవాదాలు తెలిపి, వాటిని వెంటనే అందుబాటులోకి తీసుకుని రావాలని కోరినట్లు చెబుతున్నారు.
రాష్ట్రంలో శాంతి భద్రతల అంశాలు,సామాజిక మాధ్యమాల్లో అనుచిత రాతలు వంటి అంశాల్లో చట్టాల సాకుతో పోలీసులు వారిపై స్పందించని తీరును వివరించినట్లు చెబుతున్నారు.కేంద్రం బాలికలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలపై కఠినమైన చట్టాలు తీసుకుని రావాలని కోరినట్లు తెలిపారు. >>2

## మెగా డిఎస్సీ ప్రకటన వాయిదా

**విజయవాడ,నవంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటన వాయిదా పడింది. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం బుధవారం నోటిఫికేషన్స్ ఇవ్వాల్సి ఉంది.అయితే ఈ నోటిఫికేషన్‌ను ఈ రోజు విడుదల కాలేదు. అనివార్యకారణాలతో అధికారులు ఈ ప్రకటనను వాయిదా వేసారు.
మరో నాలుగైదు రోజుల్లో ప్రకటన వెలువడే అవకాశం ఉందంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలను విడుదల చేసారు.ఈ ఫలితాలు విడుదల సందర్భంలో విద్యామంత్రి నారా లోకేష్ త్వరలోనే డిఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. 16,423 వరకు ఉపాధ్యాయ పోస్టులను డిఎస్సీ ద్వారా నిర్వహిస్తామని సిఎం చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే వెల్లడిచేసారు.



నూతన టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకి స్వామివారి చిత్రపటం బహుకరిస్తున్న ఆలయ అధికారులు

## భక్తులకు చేసే సేవ పూర్వజన్మ సుకృతం

### టిటిడి కొత్త ఛైర్మన్ బిఆర్ నాయుడు

### బాధ్యతల స్వీకరణ అనంతరం తిరుమలేశుని దర్శనం

**తిరుమల, నవంబరు 6ప్రభాతవార్త ప్రతినిధి:** చిన్నప్పటినుండే కాలినడకన తిరుమలకు వచ్చి ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేవాడినని, ఇప్పుడు లక్షలాదిమంది భక్తులకు సేవచేసుకునే అరుదైన అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతమని టిటిడి బోర్డు నూతన ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు(బిఆర్)అన్నారు.
భక్తులకుసేవచేసేందుకు మీడియాతో సహా >>2

# నెల రోజుల్లో పోలీసు వ్యవస్థను గాడిన పెడదాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** నెల రోజుల్లో పోలీసు వ్యవస్థను గాడిన పెడదామని సిఎం చంద్రబాబు మంత్రులతో అన్నారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత రాజకీయ అంశాలపై మంత్రులతో చంద్రబాబు చర్చించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైకాంగ్రెస్ పార్టీ చేస్తున్న సోషల్ మీడియా ప్రచారంపైన సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రభుత్వాన్ని కించపరిచే పోస్టులపై ఉదాసీనత తగదని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మొదటిగా ప్రస్తావించినట్లు తెలిసింది. అసభ్య, అవాస్తవ పోస్టులపై ఫిర్యాదులు వస్తున్నా, కొందరు పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పవన్‌కల్యాణ్ అన్నట్లు సమాచారం. అంతే కాకుండా సామాజిక మాధ్యమాల్లో తమ కుటుంబసభ్యులపైన చేస్తున్న అసభ్యకర పోస్టింగ్‌లు తట్టుకోలేని పరిస్థితి అన్నారు. ఈ విషయంలో పోలీసు అధికారులు స్పందిస్తున్న తీరు ఆక్షేపణీయంగా ఉందన్నారు.
జగన్ ప్రభుత్వంలో క్రియాశీలంగా వ్యవహరించిన కొందరు అధికారులే ఇప్పుడు కీలక పదవుల్లో ఉన్నారనే అంశం చర్చకు వచ్చింది, అందువలనే తాను ఈ విషయంపై స్పందించవలసి వచ్చిందని పవన్ కల్యాణ్ సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్లారు. గత ప్రభుత్వం నుంచే పోలీసులు ఇలా తయారయ్యారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంమంత్రి అనిత సైతం పోలీసు ఉన్నతాధికారుల వైఖరిని తప్పు బట్టారు. ఈ వ్యవహారంలో కీలకంగా >>2

## కుటుంబంలో భిన్నాభిప్రాయాలు సహజమే: వైఎస్ విజయమ్మ

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ పూర్వపు గౌరవ అధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ మరో పర్యాయం తమ కుటుంబ వివాదాలపై స్పందించారు.కుటుంబాల్లో ఇటువంటి సమస్యలు సహజమేనని ఆమె స్పందించారు. కుటుంబంలో భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు. అయితే ఆ తల్లికి కుమారుడు కాకుండా పోతాడా? కొడుక్కి అమ్మ కాకుండా పోతుందా? ఓ అన్నకు చెల్లి కాకుండా పోతుందా? చెల్లికి అన్న కాకుండా పోతాడా అని వైఎస్ విజయమ్మ ప్రశ్నించారు. మంగళవారం ఆమె ఈ మేరకు వీడియో సందేశాన్ని విడుదల చేశారు.
మా పిల్లల్ని చాలా సంస్కారవంతంగా పెంచాం. మమ్మల్ని అడ్డం పెట్టుకుని రాజకీయ ప్రయోజనాల కోసం ఇంతగా దిగజారతారా? మా కుటుంబంపై సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న దుష్ప్రచారం బాధ కలిగిస్తోంది. రెండేళ్ల క్రితం జరిగిన నా కారు ప్రమాదానికి నా కుమారుడు >>2



ఆస్ట్రేలియాలోని కాన్‌బెర్రాలో బుధవారం లిబరల్ పార్టీ నేత పీటర్ డట్టన్‌తో చర్చలు జరుపుతున్న విదేశాంగ మంత్రి జయశంకర్

# అమిత్‌షాతో పవన్ భేటీ

>> ఎపిలో సామాజిక మాధ్యమాల్లో వస్తున్న పోస్టింగ్‌లపై పవన్ కల్యాణ్ తీవ్ర అసహనంతో ఉన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర స్థాయిలో ఓ పరిష్కారం ఉండాలని పవన్ అమిత్‌షాకు విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా దాదాపు ప్రజా సమస్యలపై ఒక చిత్తశుద్ధి కలిగిన పవన్ స్పందిస్తున్న తీరుపై అమిత్‌షా డిప్యూటీ సిఎం పవన్‌కు పలు సూచనలు చేసినట్లు సమాచారం. పవన్ కొన్ని సున్నిత అంశాలను అంతర్గగత సమావేశాలకే పరిమితం చేయాలని, దీని వలన ప్రభుత్వ చిత్తశుద్ధిపై విపక్షాలు వ్యతిరేకంగా ప్రచారాస్త్రాలు సందించే అవకాశాలున్నాయని వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఇదే సందర్భంగా మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారానికి పవన్ రావాల్సిందిగా అమిత్‌షా ఆహ్వానించినట్లు సమాచారం. మహారాష్ట్రాల్లో పవన్ కల్యాణ్‌కు మంచి ఫాలోయింగ్ ఉంది. దీనికి తోడు తెలుగువారు అధికంగా ఉండే మహారాష్ట్ర ప్రాంతాల్లో పవన్‌ను ఎన్డీఏ కూటమికి అనుకూల రీతిలో ఎన్నికల ప్రచారం చేయాలని అమిత్‌షా పవన్‌ను ఆహ్వానించారు. పుణే, షోలాపూర్, నాగపూర్ తదితర ప్రాంతాల్లో పవన్ ఎన్నికల ప్రచారం చేయాలని అమిత్‌షా పవన్‌ను కోరినట్లు చెబుతున్నారు. పవన్ కల్యాణ్‌కు అందుకు అంగీకరించారంటున్నారు. ఎపి లో జలజీవన్ మిషన్ అమలు, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీతో సహా పలు అంశాలను పవన్ అమిత్‌షాతో ప్రస్తావించారంటున్నారు. అమిత్‌ను కలుసుకున్న వెంటనే పవన్ ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి, చిరు సత్కారం చేసారు. జ్ఞాపికను అందించారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ పాలనావ్యవహారాలు, నిధుల కేటాయింపు అంశాలపై చర్చించేందుకు అమిత్‌షాను ఢిల్లీ వెళ్లి కలుసుకోవడం ఇదే మొదటి సారి అంటున్నారు.



బుధవారం నాగ్‌పూర్‌లోని దీక్షా భూమిని సందర్శించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

# ట్రంప్.. 2.0

## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయభేరి

**వాషింగ్టన్ నవంబర్ 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘనవిజయం సాధించారు. తాజాగా విస్కాన్సిన్‌లో గెలుపుతో మేజిక్ ఫిగర్ (270)ని దాటి 277 ఎలక్టోరల్ ఓట్లతో జయకేతనం ఎగురవేశారు. దీనితో దేశమంతా రిపబ్లికన్ల సంబరాలు మొదలయ్యాయి. హోరాహోరీగా సాగిన ఉత్కంఠపోరులో ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ గట్టి పోటీ ఇచ్చినా, కొద్ది తేడాతో వెనుకబడ్డారు. గెలుపుకు కారణమయ్యే స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్‌కు గణనీయంగా ఓట్లు రావడంతో ఆయన విజయపథంవైపు దూసుకుపోయారు. తుది ఫలితాలు తెలియడానికి మరికొంత వ్యవధి అవసరమైనా, ఎలక్టోరల్ కాలేజి ఓట్ల ప్రకారం ట్రంప్‌కే భారీ మెజారిటీ లభించినట్లయింది. కీలకమైన ఏడు స్వింగ్ స్టేట్స్‌లో నాలుగింటిని ట్రంప్ కైవసం చేసుకోగా, మూడుచోట్ల హ్యారిస్‌కు ఆధిక్యత లభించింది. ప్రపంచ ప్రజలందరు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూసిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్లు విజయఢంకా మోగించడంతో ట్రంప్ రెండో పర్యాయం అధికారపీఠం అధిరోహించనున్నారు. తనకు మెజారిటీ రానున్నదని తెలియగానే అమెరికా స్వర్ణయుగంలోకి ప్రవేశించబోతున్న దని ట్రంప్ వ్యాఖ్యానించడం విశేషం. ఇప్పటికి 277 ఎలక్టోరల్ ఓట్లు దక్కించుకున్న ట్రంప్‌కు మరో 30 ఓట్లు లభించే అవకాశాలున్నాయి. రిపబ్లికన్ పార్టీ 315 ఎలక్టోరల్ ఓట్లు గెలుచుకొంటుందని డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ధీమా వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్ష పీఠం దక్కించుకొనేందుకు కీలక స్వింగ్ స్టేట్స్‌లో జార్జియా, నార్త్‌కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ రాష్ట్రాలు ఇప్పటికే ట్రంప్ ఖాతాలో పడ్డాయి. డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి అయిన కమలాహారిస్ 224 ఓట్లు మాత్రమే సాధించగలిగారు. కాలిఫోర్నియా, ఒరెగాన్, వాషింగ్టన్, న్యూమెక్సికో, వర్జీనియా, న్యూజెర్సీ తదితర రాష్ట్రాలలో ఆమె ఆధిక్యత సాధించారు.

సంప్రదాయ రిపబ్లికన్ రాష్ట్రాలను నిలబెట్టుకోవడంతో పాటు గంపగుత్తగా స్వింగ్ స్టేట్స్ ఏడింటా ట్రంప్ హవా నడిచింది. ముఖ్యంగా అమెరికాలో ద్రవ్యోల్బణం, ఉద్యోగాలు, వేతనాలు, అక్రమ చొరబాట్లు వంటి అంశాలు ఈ ఎన్నికల్లో తిరుగులేని విధంగా ప్రభావాన్ని చూపాయి. అరబ్, ముస్లింలు అధికంగా ఉన్న జార్జియాలో ఈసారి మొదటి నుంచి కమలాహారిస్ వెనుకంజలో ఉన్నారు. గతంలో ఇక్కడ బైడెన్ హవా నడిచింది. కానీ, గాజా యుద్ధం విషయంలో డెమొక్రాట్ల వైఖరిపై వీరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

వీరిని బుజ్జగించేందుకు కమలాహారిస్ ప్రచారం చివరిలో కూడా తాను గాజాలో శాంతిని నెలకొల్పేందుకు వీలైనంతగా యత్నిస్తానని హామీ ఇచ్చారు. అదేమీ పెద్దగా ఫలితం చూపలేదు. మరోవైపు ట్రంప్ తాను అధికారంలోకి వస్తే వారం రోజుల్లో యుద్ధాన్ని ఆపేస్తానని హామీ ఇచ్చారు. దీనికి తోడు ఆయన హయాంలో అఫ్గాన్ యుద్ధాన్ని ఆపడం, మరే కొత్త యుద్ధంలోనూ అమెరికా తలదూర్చకుండా ఉండటం కూడా సానుకూలంగా మారింది. ట్రంప్ మద్దతుదారులు వలస అంశానికే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిరు. ఈ విషయాన్ని ఎపి ఓట్‌కాస్ట్ ప్రజాభిప్రాయ సేకరణ కూడా వెల్లడించింది. వాస్తవానికి ఉత్తరఅమెరికాలో అక్రమవలసదారులు పెద్దసమస్యగా మారారు. ఈ విషయాన్ని ట్రంప్ బలంగా వాడుకొన్నారు. జార్జియాలోని ప్రచారంలో మాట్లాడుతూ ఏకంగా 1798 నాటి ఎలియన్ యాక్ట్‌ను తాను మళ్లీ తెరపైకి తెస్తానని హామీ ఇచ్చారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్, జర్మనీ, ఇటలీ వాసులను కట్టడి చేయడానికి దీనిని వాడేవారు. దీని ప్రకారం అక్రమ వలసదారులు అమెరికన్లను హత్య చేస్తే వారికి మరణదండన విధిస్తారు. మాడిసన్ స్క్వేర్ గార్డెన్ ర్యాలీలో కూడా ఇదే హామీ ఇచ్చారు. అక్రమ వలసల నిరోధంపైనే రిపబ్లికన్లు ఏకంగా 243 మిలియన్ డాలర్లు వెచ్చించారు. ట్రంప్ విదేశాంగ విధానంలో యుద్ధాలకు పెద్దగా ప్రాధాన్యం లేకపోవడం ఓటర్లను ఆకర్షించిన అంశం. ఇప్పటికే ఉక్రెయిన్, గాజా యుద్ధాల్లో ఆ దేశం పాత్ర ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా కీవ్‌ను కాపాడేందుకు బిలియన్ల డాలర్ల సొమ్ము ఇవ్వడం సగటు అమెరికా వాసికి నచ్చలేదు. ట్రంప్ అధికారంలో ఉంటే రష్యాతో సరిగా డీల్ చేసేవారని స్వింగ్ స్టేట్స్‌లో నిర్వహించిన సర్వేల్లో ఓటర్లు అభిప్రాయ పడ్డారంటే పరిస్థితి అర్థమవుతుంది. చైనా విషయంలో బైడెన్ అత్యంత బలహీనంగా కనిపించారు. మరోవైపు గతంలో ఏ నిర్ణయాన్ని అయినా రెండో ఆలోచన లేకుండా స్థిరంగా తీసుకోవడం ట్రంప్‌కు స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్‌ను తీసుకొచ్చింది. ట్రంప్‌ను విజయతీరాలకు చేర్చిన బలమైన అంశాల్లో ఆర్థిక వ్యవస్థ నిర్వహణ కూడా ఒకటి. 2020లో బైడెన్ అధికారం చేపట్టాక తీసుకొన్న నిర్ణయాలతో అమెరికా చాలాకాలం ద్రవ్యోల్బణం కారణంగా ధరల పెరుగుదలతో అవస్థపడింది. అప్పట్లో బైడెనామిక్స్ అంటూ డెమొక్రాట్ల విధానాలను హేళనచేసే పరిస్థితి తలెత్తింది. బైడెన్ పాలసీలకారణంగా తాము అవస్థలుపడ్డామని చాలామంది ఓటర్లు వెల్లడించారు.

## తెలంగాణలో ప్రారంభమైన
# సమగ్ర కుటుంబ సర్వే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు6:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు తొలుత కుటుంబాలను గుర్తించే పనిలో ఉన్నారు. ఇంటింటికివెళ్లి ఎన్ని కుటుంబాలు ఉన్నాయో గుర్తించి స్టిక్కర్లుఅతికిస్తున్నారు. ఈనెల 9న వివరాలు నమోదు చేస్తామని తెలుపుతూ సమగ్ర కుటుంబ సర్వేలో ఏయే అంశాలు చెప్పాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సిబ్బందికి మార్గ నిర్దేశం చేస్తున్నారు. 87 వేల 900 మంది సిబ్బంది సమగ్ర ఇంటింటికి సర్వేలో పాల్గొంటున్నారు. తొలుత కుటుంబాల గుర్తింపు పూర్తైన తర్వాత ఈనెల 9 నుంచి 75 ప్రశ్నలతో కూడిన వివరాలు సేకరిస్తారు.

కుటుంబాల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కులవివరాలను నమోదు చేస్తారు. ప్రధాన ప్రశ్నలు 56, ఉప ప్రశ్నలు 19 కలిపి మొత్తం 75 ప్రశ్నలతో కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేస్తారు. ఏంచదువుకున్నారు?ఏం ఉద్యోగం చేస్తున్నారు? ఎంత సంపాదిస్తున్నారు? మీ కులంఏంటీ? తదితరమైనప్రశ్నలు ఉంటాయి. కుటుంబ సభ్యుల పేర్లతో పాటు అందరి మొబైల్ నంబరు సేకరిస్తారు. కులంతో పాటు ఆ కులాన్ని ఇతర పేర్లతో పిలిస్తే వాటిని కూడా రాసుకుం టారు. కుటుంబ సభ్యుల వారీగా విద్య, చదివిన మాధ్యమం, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, వార్షికాదాయం తెలుసుకుంటారు. కుటుంబానికి ఉన్న భూములు, ఇళ్లు, ఇతర స్థిర, చరాస్తుల వివరాలు సేకరిస్తారు. ఈ నెలాఖరు వరకు ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## రబీ సాగుకు రైతులు సిద్ధం
# జోరుగా వరినాట్లు
## మరోవైపు గంగ నిండా నీరు, మళ్లీ మొదలైన వర్షం

**తొట్టంబేడు, నవంబరు 6 ప్రభాతవార్త:** మండలంలో అన్నదాతలు రబీ సాగుకు సిద్ధమవుతున్నారు. తూర్పుమండలాల్లో ప్రధాన కేంద్రాలుగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లోనే వరి పంటను సాగుచేస్తారు. గత ఖరీఫ్ సీజన్‌లో అన్నదాతలకు బాగానే సాగువచ్చినా గిట్టుబాటు ధర మాత్రం అంతంత మాత్రమే. ప్రస్తుతం రబీ సీజన్ గతనెల అక్టోబర్ 5 నుంచి ప్రారంభమైంది. మండలంలో వరి పంట 4425 హెక్టార్లులో ప్రస్తుతం 600 హెక్టార్లలో సాగుచేయగా, వేరుశనగ 81 హెక్టార్లుగా ఉంది. అయితే వేరుశనగ పంట మాత్రం బోనుపల్లి, చిట్టత్తూరు, కొన్ని ప్రాంతాల్లోనే సాగుచేస్తారు. ఇక మండలంలో మొత్తం అన్ని పంటలు కలిపి 4653 హెక్టార్లలోసాగుచేస్తున్నారని వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి తెలిపారు. ప్రస్తుతం కెఎన్ఎం 1638, బిపిటి 5204, ఆర్ఎన్ఆర్‌లు 15408 రకాలు పండించాలని కోరగా, వేరుశనగ పట మాత్రం ట్యాగ్ 25 విత్తనాలు మాత్రమే సాగుచేస్తారు. గత ఖరీఫ్‌లో అన్నదాతలు 1010, 1770 హెక్టార్లలో పండించగా ధరలు మాత్రం బాగానే వచ్చాయని పెట్టుబడులు ఎక్కువవుతుండగా తొట్టంబేడు మండలంలో సాధారణ వర్షపాతం 264.6 మి.మీ కాగా నవంబరు 5వతేదీ వరకు 7.1మి.మీ పడింది. ఈఏడాది సాధారణ వర్షపాతం కంటే మొత్తం 661.3 మి.మీ వర్షపాతం నమోదైంది. అన్నదాతలు సేంద్రీయ వ్యవసాయం చేస్తేనే బాగుంటుందని ఏవైనా అనుమానాలు ఉంటే వ్యవసాయశాఖ కార్యాలయంలో తెలుసుకోవచ్చని ఎఓ వివరించారు.

**గంగ కాలువ నిండా నీరు..**

గంగ కాలువ నిండా నీరు ప్రవహిస్తోంది. మండలంలో మొత్తం 104 చెరువులు ఉండగా వీటిలో 93 మైనర్ చెరువులు, 11 మీడియం చెరువులు ఉన్నాయి. 32 చెరువులు తెలుగుగంగ కాలువ పరిధిలోఉన్నాయి. ఈ చెరువుల కింద సుమారు 6వేల ఎకరాలు సాగునీరు అందుతోంది. ఇక చెరువులకుకూడా గంగకాలువగేట్లద్వారా అన్నదాతలు నింపుకుంటున్నారు. ప్రస్తుతం కార్తీక మాసంకావడంలో ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉంది. దీంతో గంగ కాలువలో నీరు తగ్గిస్తే చెరువులు తెగకుండా ఉంటాయి. చెరువుల కింద మొత్తం 9,100 ఎకరాలకు సాగునీరు అందుతోంది. ఇవి కాకుండా పెద్దకన్నలి, చియ్యవరం, రాంబట్లపల్లి, చేమూరు, మల్లిగుంట, మామిడిగుంట చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్‌తో పాటు ఇక ఎంఎల్ఏ బొజ్జలసుధీర్‌రెడ్డి ఆదేశాలతో గంగ కాలువ 6వ బ్రాంచి కెనాల్ ద్వారా కొండ్రాజుపల్లి చెరువుకు నీరందిస్తున్నారు.

# గాడిన పెడదాం

>> స్పందించాలని సిఎం చంద్రబాబును కోరారు. మరి కొంత మంది మంత్రులుసైతం సామాజిక మాధ్యమాలో పోస్టింగ్‌గురించి సిఎం వివరించారు. ఈసమస్యలపై ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటూ నెలరోజుల్లో వ్యవస్థను గాడిన పెడదామని సిఎంస్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అసత్య పోస్టులకు ఇకపై ఉపేక్షించేది లేదన్నారు.

# సహజమే

>> జగన్‌కు ముడిపెడుతున్నారు. షర్మిల నా కూతురే కాదంటున్నారు. నా మనవల దగ్గరకు వెళితే అదోకథ. ఇంతగా వ్యక్తిత్వహననానికి పాల్పడతారా? అని విజయమ్మ పేర్కొన్నారు. ఇటువంటి తప్పుడు కథనాలను మానుకోవాలని కోరారు.

# పూర్వజన్మ సుకృతం

>> ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని ఆయన కోరారు. దేశవిదేశాల నుండి తిరుమలకు వచ్చే శ్రీవారి భక్తులకు సేవచేసుకునే భాగ్యం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. సామాన్యభక్తులకు దర్శనం మరింత సౌలభ్యంగా కల్పించేలా, రానున్న రోజుల్లో ఏలాంటి కార్యాచరణ అమలుచేస్తే బావుంటుందనే ఆలోచన చేస్తామన్నారు. స్వామివారి వైభవాన్ని ప్రజల హృదయాల్లో నిలిచిపోయేలా ఆధ్యాత్మిక వెలుగులు నింపుతామని చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి 54వ ఛైర్మన్‌గా నియమితులైన బిఆర్‌నాయుడు బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చారు.

తొలుత క్షేత్రసాంప్రదాయాన్ని పాటిస్తూ వరాహా స్వామిని దర్శించుకున్నారు. అనంతరం వైకుంఠంమ్ 1 క్యూకాంప్లెక్స్ నుండి ఆలయ మహా ద్వారం వద్దకు వచ్చారు. ఇక్కడ టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన ఛైర్మన్ ఆనందనిలయంలోనికి వెళ్ళారు. అక్కడ శ్రీవేంకటేశ్వరస్వామిమూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఇఒ భాస్కర్, సివిఎస్ఒ శ్రీధర్ శ్రీవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. శేషవస్త్రం బహుకరించారు. 2025 నూతన సంవత్సరం క్యాలండర్, డైరీలను అందించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తిరుమలలో గతనెలలో జరిగిన దేవదేవుని వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించి భక్తుల నుండి అభినందనలు అందుకున్న టిటిడి అధికారులను ప్రత్యేకంగా నూతన ఛైర్మన్ నాయుడు అభినందించారు.

# మంత్రి మండలి ఆమోదం

>> తగిన పరిశ్రమలు నెలకొల్పడానికి అనుకూలమైందిగా అభివృద్ధి చేయడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. డ్రోన్ల రంగంలో విస్తృతంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిగేలా పాలసీలో విధాన రూపకల్పనలుండాలన్నారు. డ్రోన్ తయారీ సేవల రంగానికి సంబంధించి ఎపిలో ఒక మంచి వాతావరణం ఉండేలా చర్యలుతీసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ వీలైనన్ని చోట్ల వీలైనంత మేర డ్రోన్ సేవలను వినియోగించుకునేలా చూడాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో డ్రోన్లు ఎలా ఉపయోగించుకోవాలి అనే దానిపై ఆయా శాఖల్లో అవగాహన కల్పించాలని తద్వారా ఆ శాఖలు కూడా డ్రోన్ల వినియోగాన్ని పెంచుకోవడానికి దోహదపడాలన్నారు. రాష్ట్రంలో డ్రోన్ల రంగానికి సంబంధించి రీసెర్చి అండ్ డెవలప్‌మెంటు పరంగా కూడా ఏపీలో తగిన అనుకూల వాతావరణం ఉండేలా చూడాలని తెలిపారు. ఒక మంచి అనుకూల వాతావరణం ఏర్పాటు చేయడం ద్వారా డ్రోన్ తయారీ పరిశ్రమలన్నీ కూడా ఎపి వైపు చూసేలా చేయొచ్చునని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని దేశంలోనే డ్రోన్ క్యాపిటల్ సిటీగా అభివృద్ధి చేయాలని ఆ దిశగా కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. డ్రోన్ పాలసీ 2024-29 వరకు అమలులో ఉండే విధంగా రూపొందించబడింది. ఈ రంగంలో 40వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ప్రపంచ డ్రోన్ డెస్టినేషన్‌గా ఎపి ఉంటుంది. డ్రోన్ హబ్‌గా ఓర్వకల్లు ఉంటుంది. 25వేల మందికి డ్రోన్ పైలెట్లుగా శిక్షణ ఇస్తారు. రాష్ట్రంలో 20రిమోట్ పైలెట్ ట్రైనింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసారు. 50 డ్రోన్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసారు

# చట్టం అమలు

>> చేస్తూ స్థాపించబడింది. సిఆర్డీఏ పరిధి విస్తరణను మంత్రి మండలి చేసింది. సత్తెనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1069.55 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం, పల్నాడు జిల్లాలకు చెందిన 92 గ్రామాలు, బాపట్ల జిల్లా 62 గ్రామాలను తిరిగి సిఆర్డీఏ పరిధిలోకి చేర్చేలా కేబినెట్ నిర్ణయించింది. మంత్రి మండలి తాజా నిర్ణయంతో సిఆర్డీఏ (క్రీడా) పరిధి అదనంగా 8,352 చదరపు కిలో మీటర్లుకు పెంచినట్లు అయింది. సిఆర్డీఏ పరిధిలో పల్నాడు, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నుంచి 154 గ్రామాలు కలుస్తాయి. పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్‌ను విద్యార్థుల కళాశాల బ్యాంకు అకౌంట్లో నేరుగా జమ చేయాలని మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా విద్యార్థులకు సర్టిఫికెట్లు త్వరగా జారీ చేయడం సాధ్యం అవుతుంది. 2024 జూన్ 24 నుండి అక్టోబరు 23 వరకు తీసుకున్న మంత్రివర్గ నిర్ణయాలపై యాక్సన్ టేకెన్ రిపోర్టులపై కేబినెట్‌లో చర్చ జరి గింది. మంత్రి మండలిలో చర్చించిన ప్రతి అంశాన్ని శాసనసభలో ప్రవేశపెట్టి, ఆమోదం తీసుకుంటున్నామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 07-11-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
షష్ఠి రా.12.35
పూర్వాషాఢ ఉ.11.46
వర్జ్యం : రా.7.52-9.29
దు.ఉ.10.05-10.51, 2) మ.2.39-3.25
శుభసమయం: ఉ.7.50-8.30
2) సా.3.30-4.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. వాహనాలు కొనుగోలు చేసే పరిస్థితులు ఏర్పడుతాయి.

**వృషభం:** రాజకీయ, కళారంగాలలోని వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**మిథునం:** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. వ్యవహారాలలో తొందరపాటు వద్దు.

**కర్కాటకం :** ఆరోగ్యం వాహనాల విషయంలో తొందరపాటు వద్దు. మెలకువ పాటించండి. స్వల్పధనలాభం.

**సింహం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**కన్య :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండటం మంచిది. మిత్రుల నుండి కీలక సమాచారం.

**తుల :** వివాహ యత్నాలు సాగిస్తారు. భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. కుటుంబ సమస్యలు చికాకుపరుస్తాయి.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు చికాకు పరుస్తాయి. పెట్టుబడుల విషయాలలో తొందరపాటు వద్దు.

**మకరం:** రహస్య విషయాలు బయటపడి మనస్తాపం పొందుతారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**కుంభం:** ఇంటర్వ్యూలు, పోటీ పరీక్షలలో చురుకుగా పాల్గొంటారు. ఓర్పుతో ముందుకు సాగుతారు.

**మీనం :** నూతన ప్రయత్నాలలో అనుకూలత ఉంటుంది. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 06/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 698179
2nd Prize Rs.7000/- 45831
3rd Prize Rs.3500/-
05160 08344 14603 15007 32800
55294 65207 69453 80991 96929
4th Prize Rs.200/-
0577 0831 1310 2851 6233
6950 6961 7180 7252 8149
5th Prize Rs.100/-
0055 0445 2064 2463 3060
4017 4232 5629 6625 6644
6th Prize Rs.50/-
0035 1435 2599 5297 7189 8565
0135 1486 2647 5352 7290 8575
0151 1646 2650 5402 7577 8611
0228 1678 2658 5407 7662 8658
0336 1684 2662 5574 7728 8903
0488 1735 2771 5579 7735 8990
0600 1758 2943 5632 7845 9050
0813 1762 3279 5663 7892 9056
0848 2001 3554 6076 7900 9104
0907 2138 3902 6116 8014 9309
0929 2142 3909 6382 8113 9487
0936 2177 3993 6456 8194 9515
0945 2292 4082 6711 8301 9588
0971 2324 4293 6829 8316 9922
1068 2439 4437 6953 8336 9953
1169 2477 4771 7008 8391
1363 2597 5100 7113 8558

SINGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 474360
2nd Prize Rs.7000/- 01238
3rd Prize Rs.3500/-
14458 16263 18885 24088 41590
44714 47591 73918 86435 91363
4th Prize Rs.200/-
0993 2838 3069 4888 6708
7991 8460 9143 9544 9651
5th Prize Rs.100/-
3265 3280 3700 3807 4506
5500 6123 6482 6538 8633
6th Prize Rs.50/-
0088 1984 3854 5914 8116 9236
0325 2078 3892 5983 8178 9245
0349 2096 3895 6099 8263 9278
0403 2176 3931 6108 8314 9311
0492 2241 4136 6206 8358 9324
0583 2420 4179 6310 8373 9327
0635 2431 4216 6360 8374 9355
0743 2529 4286 6504 8435 9360
0751 2563 4717 6621 8437 9408
0845 2819 4910 6728 8445 9464
0849 2832 5031 7044 8499 9472
0899 2961 5068 7054 8518 9525
0967 2974 5326 7171 8581 9536
1008 2985 5332 7246 8691 9711
1079 3031 5804 7492 8797 9732
1408 3535 5843 7497 9043
1648 3566 5899 8099 9110

KUIL SERIES Dr No:19
1st Prize Rs.100000/- 051869
2nd Prize Rs.7000/- 85250
3rd Prize Rs.3500/-
00146 01956 16824 16826 28246
45335 46251 67988 83094 98476
4th Prize Rs.200/-
2447 2803 2963 3146 3440
4157 4259 4671 5369 8216
5th Prize Rs.100/-
3046 3503 4096 4387 4951
5064 5403 6779 6937 9682
6th Prize Rs.50/-
0007 1721 3383 4507 7104 8749
0030 1748 3502 4518 7513 8833
0121 1826 3505 4763 7773 8887
0160 1899 3567 4796 7825 8900
0261 1926 3585 4850 8002 9016
0467 2087 3587 5150 8060 9148
0556 2147 3597 5331 8121 9247
0634 2368 3835 5370 8175 9293
0658 2539 3862 5526 8181 9302
0717 2600 3914 5821 8222 9594
0906 2733 3943 6089 8235 9662
0913 2777 3967 6247 8313 9694
0970 2960 4050 6308 8595 9836
0996 2994 4088 6435 8602 9924
0997 3022 4114 6474 8604 9975
1275 3079 4155 6734 8722
1492 3175 4389 7081 8747

ROSA SERIES Dr No:19
1st Prize Rs.100000/- 574497
2nd Prize Rs.7000/- 16436
3rd Prize Rs.3500/-
15608 16970 23537 24650 33569
40000 70954 83731 84646 98174
4th Prize Rs.200/-
1295 2039 2275 2501 2649
3905 4506 6923 7851 9785
5th Prize Rs.100/-
1265 2828 2992 3501 4611
6536 7453 8790 9357 9678
6th Prize Rs.50/-
0004 1540 3659 5401 7154 8627
0097 1583 3715 5410 7215 8845
0129 1752 3792 5735 7380 8938
0189 1935 4062 5874 7428 9020
0437 2019 4234 5881 7467 9051
0581 2031 4264 6024 7515 9103
0602 2273 4275 6333 7549 9208
0621 2540 4288 6338 7567 9217
0671 2626 4355 6388 7681 9409
0870 2683 4789 6427 7721 9413
0974 2821 4810 6770 7731 9424
1029 2892 4893 6796 7787 9518
1069 2893 4930 6949 7912 9609
1239 2939 5090 6971 8029 9741
1267 2976 5265 7079 8064 9866
1276 3028 5309 7098 8429
1509 3425 5310 7119 8570

KUMARAN SERIES Dr No:19
1st Prize Rs.100000/- 826430
2nd Prize Rs.7000/- 98364
3rd Prize Rs.3500/-
00414 08018 21376 22374 39350
70167 70540 72216 87120 88269
4th Prize Rs.200/-
0470 0522 0733 1263 2449
6016 6193 7678 7730 9163
5th Prize Rs.100/-
2039 3058 4050 4778 5741
6195 7283 8010 8133 9142
6th Prize Rs.50/-
0027 1415 3213 5013 6860 8517
0028 1426 3250 5203 7025 8619
0177 1474 3280 5515 7039 8651
0318 1593 3699 5530 7116 8730
0382 1730 3707 5581 7151 8806
0494 1758 3876 5730 7181 8857
0712 1907 4026 5782 7185 8880
0739 1995 4048 5822 7448 9171
0960 1997 4087 5844 7480 9202
0971 2018 4101 6319 7636 9561
1054 2045 4116 6320 7810 9569
1116 2208 4125 6397 7970 9794
1178 2282 4188 6436 8121 9893
1233 2349 4189 6439 8152 9926
1256 2437 4463 6495 8163 9991
1299 2852 4470 6521 8283
1312 3017 4645 6848 8307

VISHNU SERIES Dr No:19
1st Prize Rs.100000/- 276676
2nd Prize Rs.7000/- 32413
3rd Prize Rs.3500/-
13920 22251 24775 37115 43170
43356 52830 56031 58056 86344
4th Prize Rs.200/-
0011 1699 1911 3004 3371
3672 5966 6028 7302 8004
5th Prize Rs.100/-
0626 0758 1563 2275 2652
2914 2953 7829 8248 9049
6th Prize Rs.50/-
0173 1997 3972 5419 6915 8494
0259 2038 4238 5427 7012 8729
0474 2080 4337 5492 7029 8842
0547 2129 4410 5894 7042 8911
0584 2223 4508 6116 7350 9155
0591 2283 4546 6246 7497 9353
0666 2402 4638 6248 7581 9531
0828 2528 4657 6327 7617 9581
0870 2944 4694 6357 7668 9603
0910 3000 4797 6407 7708 9734
1032 3111 4820 6451 7720 9754
1520 3646 4973 6498 7724 9883
1539 3652 5053 6579 8028 9931
1590 3711 5060 6798 8224 9981
1727 3869 5247 6815 8286 9992
1853 3890 5301 6873 8350
1885 3927 5331 6908 8377

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/11/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:19
1st Prize Rs.100000/- 976352
2nd Prize Rs.7000/- 21598
3rd Prize Rs.3500/-
05353 13466 33499 34914 40028
50849 66959 71474 74936 99862
4th Prize Rs.200/-
3807 4066 4373 5377 6103
6872 7036 7220 8580 8788
5th Prize Rs.100/-
1385 3538 4603 6762 7334
7338 7468 8180 8246 8837
6th Prize Rs.50/-
0022 1395 4040 5891 7467 8821
0138 1464 4327 6005 7757 9003
0168 1540 4386 6045 7798 9064
0228 1902 4450 6055 7899 9174
0384 1949 4478 6192 7915 9207
0564 1995 4506 6395 7923 9331
0565 2068 4706 6464 8070 9351
0646 2171 4847 6519 8081 9527
0650 2263 5100 6564 8138 9689
0678 2267 5230 6759 8147 9733
0733 2379 5258 6805 8225 9737
0898 2698 5344 6903 8302 9752
0920 2764 5389 6926 8392 9792
0924 3355 5465 7248 8467 9889
1028 3415 5480 7332 8514 9970
1235 3439 5555 7367 8703
1257 3500 5736 7416 8754

THANGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 197849
2nd Prize Rs.7000/- 81895
3rd Prize Rs.3500/-
15061 17807 22596 24949 31932
40809 59283 69261 78694 95496
4th Prize Rs.200/-
0344 1236 1688 1725 4893
5440 5630 7103 9191 9547
5th Prize Rs.100/-
0520 2930 5308 5513 5751
5754 6975 9589 9713 9966
6th Prize Rs.50/-
0175 1574 3353 5262 7037 8543
0260 1680 3381 5488 7118 8621
0284 2184 3474 5557 7281 8742
0433 2420 3540 5578 7495 8835
0447 2430 3666 5589 7593 9018
0564 2510 3739 5744 7711 9069
0648 2722 3878 5829 7737 9107
0835 2772 3995 5915 7840 9113
0904 2875 4159 6062 7908 9148
0956 2922 4164 6192 7955 9316
0980 3053 4253 6239 7973 9520
1078 3082 4385 6268 8065 9734
1156 3157 4596 6411 8231 9751
1168 3175 4838 6449 8239 9786
1299 3206 4941 6623 8249 9958
1375 3273 5103 6747 8425
1404 3297 5214 6751 8516

ABBLE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 345638
2nd Prize Rs.7000/- 67997
3rd Prize Rs.3500/-
00147 05103 30453 55928 57781
60008 83880 85218 96600 98907
4th Prize Rs.200/-
0641 0727 3900 4190 4580
5510 6149 6418 8053 8358
5th Prize Rs.100/-
0150 1729 2249 2900 3384
3705 5627 5730 5854 5941
6th Prize Rs.50/-
0030 1483 3403 4897 6819 7878
0039 1585 3449 5021 6880 8324
0168 1698 3528 5127 6905 8758
0420 1726 3736 5240 6979 8809
0582 1852 3967 5272 7021 8899
0611 1930 3968 5438 7068 8918
0649 2107 4017 5494 7107 9159
0700 2129 4018 5529 7130 9232
0718 2164 4436 5681 7222 9312
0836 2367 4491 5697 7226 9497
0842 2492 4513 5954 7443 9516
0894 2717 4527 6014 7472 9674
0982 2797 4537 6108 7674 9905
1313 2827 4592 6318 7716 9916
1335 2955 4631 6372 7733 9964
1359 3004 4664 6479 7751
1459 3385 4848 6745 7829

NALLANERAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 619819
2nd Prize Rs.7000/- 91823
3rd Prize Rs.3500/-
13710 25508 38660 49208 59261
66641 72484 78086 95583 98265
4th Prize Rs.200/-
0779 0956 1119 1647 4989
5693 5764 6772 7106 9576
5th Prize Rs.100/-
1258 1721 2665 3512 4074
4636 5816 6671 9336 9522
6th Prize Rs.50/-
0107 2100 3884 5391 6591 8713
0397 2124 4047 5466 6775 8730
0451 2161 4050 5651 6846 8741
0500 2264 4053 5727 6955 8778
0748 2425 4075 5743 6996 8910
1085 2432 4204 5774 7136 8967
1110 2503 4235 5837 7282 9017
1202 2526 4395 5989 7331 9048
1340 2583 4397 6036 7631 9056
1382 2760 4599 6147 7655 9144
1520 2866 4610 6194 7733 9212
1552 3169 4673 6210 7792 9233
1592 3184 4724 6293 7893 9497
1631 3375 4773 6441 8167 9677
1783 3457 4902 6548 8285 9857
1879 3489 5065 6560 8431
1921 3622 5326 6583 8478

SWARNALAXMI SERIES Dr No:19
1st Prize Rs.100000/- 494673
2nd Prize Rs.7000/- 83957
3rd Prize Rs.3500/-
13653 28894 31606 44557 52817
67834 71165 85622 89770 91547
4th Prize Rs.200/-
0761 0871 4047 4986 5367
6124 7873 8295 8533 9861
5th Prize Rs.100/-
0255 0746 3026 3626 3788
5681 7029 8422 9479 9759
6th Prize Rs.50/-
0012 1426 3683 6171 8351 9369
0052 1825 3885 6186 8354 9376
0077 1906 4027 6333 8362 9436
0242 2038 4183 6386 8393 9462
0260 2082 4455 6577 8425 9468
0272 2141 4495 6587 8435 9505
0280 2169 4992 6621 8443 9554
0394 2267 5122 6667 8565 9578
0472 2311 5353 6718 8622 9689
0479 2607 5532 6722 8665 9796
0598 2894 5539 6746 8807 9846
0607 3017 5548 6819 8818 9896
0639 3120 5647 6941 8856 9900
0677 3334 5689 7067 8867 9943
0979 3402 5756 7157 9078 9952
1056 3657 5899 7390 9171
1344 3682 6005 7745 9277

LION SERIES Dr No:19
1st Prize Rs.100000/- 725735
2nd Prize Rs.7000/- 18356
3rd Prize Rs.3500/-
17462 28645 39716 41704 56732
69564 72342 86374 91076 99365
4th Prize Rs.200/-
0376 2028 4164 4392 4882
5340 6619 7686 7885 8336
5th Prize Rs.100/-
2250 4778 5412 6057 6143
6567 7476 8683 9022 9841
6th Prize Rs.50/-
0079 2083 3202 5626 7295 8849
0149 2107 3365 5682 7573 8965
0154 2130 3431 5725 7596 9130
0195 2145 3499 5783 7628 9149
0374 2150 3735 5818 7654 9186
0479 2205 3842 5930 7661 9213
0669 2391 4377 6139 7695 9219
0727 2417 4469 6349 7711 9255
0758 2468 4503 6366 7774 9340
1043 2499 4555 6556 7980 9373
1062 2549 4558 6702 8076 9516
1403 2897 4667 6721 8145 9650
1464 3014 4679 6975 8229 9825
1679 3080 4808 7003 8415 9871
1765 3086 5134 7102 8560 9930
1895 3123 5186 7168 8587
2016 3141 5428 7220 8799

7-11Pg3exHMNWJQECT.qxd:7-11Pg3exHMNWJQECT.qxd 1/1/02 6:31 AM Page 1



# వర్రాతో బోర్లపడిన ఎస్పీ



**సీఎం, డిప్యూటీ సీఎం, హోం మంత్రులపై అసభ్యకరంగా పోస్ట్ పెట్టారన్న ఆరోపణలతో వర్రాను అదుపులోకి తీసుకున్న చిన్నచౌకు పోలీసులు**

**41 నోటీసుతో అరెస్టు చేసి వదిలేసిన వైనం**

**ఎంపీ అవినాష్‌రెడ్డి ఫోన్‌తో వదిలేశారన్న ఆరోపణలు?**

**సస్పెన్షన్‌కు గురైన చిన్నచౌకు సీఐ తేజోమూర్తి**

**4 నెలలు గడవక ముందే బదలీ వేటు పడ్డ ఎస్పీ హార్షవర్ధన్‌రాజు**

**ఇన్‌ఛార్జి ఎస్పీగా అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు**

**కడప క్రైం, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి అనితలపై అసభ్యకర పోస్టులు పెట్టారన్న నెపంతో వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ వర్రా రవీంద్రారెడ్డిని అరెస్టు చేసి వదిలేసిన వైనంలో జిల్లా ఎస్పీ బొక్కా బోర్ల పడ్డాడు. వర్రా రవీంద్రారెడ్డిని అరెస్టు చేసి ఎలాంటి చర్యలు తీసుకోకుండా కకేవలం 41 నోటీసుతోనే సరిపెట్టారన్న నెపంతో రాష్ట్ర అధినాయకత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుంది. 24 గంటలు గడవకముందే ఎస్పీపై వేటు పడింది. ఆయన్ను బదిలీ చేస్తూ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ఉత్తర్వులుజారీ చేశారు. ఈ మేరకు ఆయన్ను డీజీ ఆఫీసులో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆయన స్థానంలో ఎవరినీ నియమించకపోగా ఇన్‌ఛార్జి ఎస్పీగా అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడును ప్రభుత్వం తాత్కాలిక ఎస్పీగా నియమించింది. ఈ డ్రామా వ్యవహారానికి సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి. పులివెందులకు చెందిన వర్రా రవీంద్రారెడ్డి పులివెందులలోని నారాయణ స్కూలు సమీపంలోని మైత్రీ లేఅవుట్‌లో నివాసం ఉంటున్నాడు. ఈయన స్వస్థలం వేముల మండలం. అయితే వైసీపీలో సోషల్ మీడియా కన్వీనర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో సీఎం, డిప్యూటీ సీఎం, హోంమంత్రి అనితలపై గతంలో ఈయన సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టాడన్న ఆరోపణలపై కేసు నమోదైంది. స్వయానా సీఎం, డిప్యూటీ సీఎంలపై పోస్టులు పెట్టినా పోలీసులు పట్టించుకోకపోవడంతో అధినాయకత్వం సీరియస్ అయింది. పార్టీ ఆదేశాల మేరకు అతన్ని రవీంద్రారెడ్డిని జిల్లా ఎస్పీ ఆదేశాలతో చిన్నచౌకు సీఐ తేజోమూర్తి వారి సిబ్బంది మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. అయితే అతనిపై కేసులు పెట్టి చర్యలు తీసుకోకుండా కేవలం 41 నోటీసుతోనే విచారించి వదిలేశారన్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ హార్షవర్ధన్‌రాజుపై బదిలీ వేటు పడింది. ఈ వ్యవహారంలో చిన్నచౌకు సీఐ తేజోమూర్తిపై సస్పెన్షన్ వేటు పడింది. దీనికి సంబంధించి పలు రకాల ఆరోపణలు వినిపిస్తున్నాయి. కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి ఎస్పీ హార్షవర్ధన్ రాజుకు ఫోన్ చేసి రవీంద్రారెడ్డిని వదిలేయాల నడంతోనే సీఐ తేజోమూర్తి అతన్ని వదిలేశాడని తెలుస్తోంది. సాక్షాత్తు సీఎం డిప్యూటీ సీఎంలపై పోస్టులు పెట్టినా చర్యలు ఏంటని పలువురు ప్రశ్నించడంతో పాటు కిందిస్థాయి వారు పార్టీ కోసం ఎన్నో కేసులు పెట్టించుకొని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడిన కార్యకర్తల మాటేంటని ఎస్పీపై టీడీపీ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. అంతేకాకుండా సోమవారం జరిగిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు బలంగానే ఆయనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తి ఇన్‌ఛార్జి మంత్రికి ఆయనపైన తమ గోడును వినిపించారు. తమ మాట వినకపోవడంతో పాటు గతంలో తమపై దాడులు చేసి కేసులు పెట్టిన వారిపై ఏమాత్రం చర్యలు తీసుకోవడంలేదని పలువురు ఎమ్మెల్యేలు ఆరోపించారు. ముఖ్యంగా కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి గత వైసీపీ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా పనిచేసిన అంజాద్‌బాషా సోదరుడు తనను మహిళ అని కూడా చూడకుండా అసబ్యపదజాలంతో దూషించి తన ఇంటిపై దాడి చేస్తానని బెదిరించిన విషయంలో ఫిర్యాదు చేసినా ఎస్పీకి చీమకుట్టినట్లు కూడా లేదని ఇన్‌ఛార్జి మంత్రి ఎదుట గోడు వెల్లబోసుకున్నారు. 24 గంటలు గడవకముందే రవీంద్రారెడ్డి విషయంలో ఎస్పీ ప్రవర్తించిన తీరు తీసుకున్న నిర్ణయంపై ఎట్టకేలకు ఎస్పీ ఈతతంగంలో బోర్లా పడ్డాడు. ఆయనతో పాటు సీఐ తేజోమూర్తిపై సస్పెన్షన్ వేటు పడింది. సీఐ గతంలో బదిలీపై వస్తున్న తరుణంలో పలు ఆరోపణలు వినిపించాయి. ఈయన అవినీతి తారా స్థాయికి చేరిందని అతనికి ఇక్కడ సీఐగా ఎలా ఇస్తారని గత ప్రభుత్వానికి చెందిన ఓ పత్రికలో ఇతనిపై పలు రకాల కథనాలు వెలువడ్డాయి. అయినప్పటికీ ప్రస్తుత తెదేపా నాయకుల అభ్యర్థనతో తేజోమూర్తికి చిన్నచౌకు పీఎస్‌లో పోస్టు దక్కింది. అయినప్పటికీ ఆయన వైసీపీ నాయకులకు అనుగుణంగా పనిచేస్తున్నట్లు ఆరోపనలు వినిపించాయి. ఈ నేపథ్యంలో రవీంద్రారెడ్డి కుటుంబ సభ్యులను కూడా మంగళవారం ఉదయం స్థానిక రూరల్ పీఎస్‌లో ఉంచి సాయంత్రం విచారించి ఆయనను వదిలేశారు. ఈ వ్యవహారంలో ఎస్పీకి బదిలీతో పాటు చిన్నచౌకు సీఐ తేజోమూర్తి సస్పెన్షన్‌తో ముగిసింది.

# ఇండో-యుఎస్ సంబంధాలు మరింత బలోపేతమవ్వాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌నకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. తమ దేశాన్ని ముందుకు నడిపించే ప్రక్రియలో విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ట్రంప్ మొదట పదవీ కాలంలో ఇండో యూఎస్ సంబంధాలు గణనీయంగా బలోపేతమయ్యాయని చంద్రబాబు గుర్తు చేశారు. ప్రధాని మోడీ, ట్రంప్ నాయకత్వంలో రెండు దేశాల సంబంధాలను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. రెండు దేశాలు పరస్పర సహకారాన్ని పెంపొందింప జేసుకుంటాయని విశ్వసిస్తున్నానని చంద్ర బాబు పేర్కొన్నారు. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అన్‌స్టాపబుల్ విజయం అందుకున్న రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ట్రంప్‌కు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటింగ్‌లో పాల్గొన్న వారందర్నీ బాలకృష్ణ అభినందించారు.



# మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు ఎదురుదెబ్బ బెయిల్ పిటిషన్ కొట్టివేత

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీఎంపీ నందిగం సురేశ్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మరియమ్మ అనే మహిళ హత్య కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తుళ్లూరు మండలం వెలగపూడిలో 2020 డిసెంబర్‌లో రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. రాళ్లు రువ్వుకున్న ఘటనలో వెలగపూడికి చెందిన మరియమ్మ మృతి చెందారు. ఆమె కుటుంబం సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అప్పట్లో తుళ్లూరు ఠాణాలో కేసు నమోదు చేశారు. ఈ కేసులో నందిగం సురేశ్‌ను పోలీసులు 78వ నిందితుడిగా చేర్చారు. బెయిలు మంజూరు చేయాలని చేసిన అభ్యర్థనను గుంటూరు కోర్టు తోసిపుచ్చడంతో ఆయన హైకోర్టును ఆశ్రయిం చారు. విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం సురేశ్ బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

## ఉండ్రాజవరం మండలంలో వారం వ్యవధిలో
# 12 మంది అగ్ని బాధిత మృతులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 6, ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలంలో గత వారం రోజుల వ్యవధిలో అగ్ని సంబంధిత ప్రమాదాల వల్ల 12 మంది మృతి చెందడం జరిగింది. అక్టోబర్ 30వ తేదీ బుధవారం పసలపూడి గ్రామంలో సాయి ఫైర్ వర్క్స్‌లో పిడుగు పడటం వల్ల ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఐదుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఐదుగురు చికిత్స నిమిత్తం ఏలూరు ఆశ్రమం హాస్పిటల్‌కు తరలించారు. ప్రమాదం జరిగిన రోజున వేగిరోతు శ్రీవల్లి (36), గుమ్మడి సునీత (35), మృతి చెందారు. హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్న విప్పర్తి వెంకటేశ్వరరావు (50), నవంబర్ 2వ తేదీన మృతి చెందారు.కడియం కుమారి (48), శీలం లక్ష్మి (47), 4వ తేదీన, మందలంక కమలరత్నం (47), 5వతేదీన చుక్క పెద్దింట్లు (45), 6వతేదీ బుధవారం మృతి చెందారు. క్షతగాత్రులు అందరూ వరుసగా మృతి చెందడం దురదృష్టకరం. ఇదిలా ఉండగా దీపావళి రోజున గురువారం వెలగదురు గ్రామంలో యాతం వెంకటరత్నం (31), టపాసులు కాలుస్తుండగా ప్రమాదవశాత్తు చేతిలో పేలి తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నవంబర్ 1వ తేదీ శుక్రవారం మృతి చెందాడు. నవంబర్ 4వ తేదీ సోమ వారం తెల్లవారుజామున తాడిపర్రు గ్రామంలో ఫ్లెక్సీ కడుతూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై బొల్లా వీర్రాజు (26), మారిశెట్టి మణికంఠ (28), పామర్తి నాగేంద్ర (23), కాసగాని కృష్ణ (20) అనే నలుగురు యువకులు మృతిచెందారు. ఈ విధంగా ఉండ్రాజవరం మండలంలో వారం రోజులు వ్యవధిలో వరుసగా అగ్ని సంబంధిత ప్రమాదాలు వలన 12 మంది మృతి చెందడం జరిగింది. ఇలా మండలంలో వరుస అగ్ని సంబంధిత మరణాలు సంభవించడం ఒక దురదృష్టకర సంఘటనగా మిగిలింది.





సమస్యలు పరిష్కరించాలంటూ కలక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఎస్‌ఎఫ్ఐ విద్యార్థి నాయకులు, అరెస్టు చేస్తున్న పోలీసులు

# కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సుకు ఎంపీ పురందేశ్వరి



కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో ఎంపీ పురందేశ్వరి

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆస్ట్రేలియాలో జరుగుతున్న 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి హాజరయ్యారు. ఈ సదస్సులో చర్చిస్తున్న అంశాలపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సదస్సు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ పార్లమెంటరీ దేశాల ప్రతినిధులతో కలిసి జరుపుకోవడం ఎం తో గర్వంగా ఉందన్నారు. ఈ సదస్సులో అర్థవంతమైన చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. మహిళా సాధికారిత కోసం మన ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశంలో చేపడుతున్న సానుకూల కచ్చితమైన అంశాలను సవివరంగా వివరించడానికి ఈ సద స్సు ద్వారా మంచి అవకాశం దొరికిందని ఆమె పేర్కొన్నారు. 8వ తేదీ వరకు కాన్ఫరెన్స్‌లో పాల్గొని 11న స్వదేశానికి తిరిగి రానున్నారు.

# విజయనగరం స్థానిక సంస్థల వైఎస్సార్సీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన అప్పలనాయుడు


**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం స్థానిక సంస్థల వైకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీనియర్ నాయకుడు, శంబంగి వెంకట చిన అప్పలనాయుడిని ఆ పార్టీ నేత వైఎస్ జగన్ ప్రకటించారు. విజయనగరం జిల్లా వైకాంగ్రెస్ పార్టీ నేతల సమావేశంలో జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. వైకాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చిన అప్పల నాయుడు 4సార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. పార్టీ నాయకులు వ్యక్తం చేసిన ఏకాభిప్రాయాన్ని అనుసరించి శంబంగిని అభ్యర్థిగా నిర్ణయిం చమన్నారు. విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత బొత్సకు అవకాశం కల్పించా మన్నారు. ఈసారి వెలమ సామాజిక వర్గానికి చెందిన అప్పల నాయుడు పార్టీ నేతలంతా బలపరిచినందున ఈ నిర్ణయం తీసుకున్నామ న్నారు. అనుభవం, సామాజిక వర్గం రీత్యా అప్పలనాయుడు పేరు ప్రకటించామన్నారు. అప్పలనాయుడు అనుభవజ్ఞుడు సీనియర్ అయి నందున అందరి గౌరవాన్ని పొందుతారన్నారు. సమిష్టి కృషితో విశాఖపట్నం ఎమ్మెల్సీ స్థానాన్ని గెలిచామని వెల్లడించారు. విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీని కూడా అదే స్ఫూర్తితో గెలుచుకోవాలన్నారు. విజయనగరం జిల్లాల్లో స్థానిక సంస్థలకు చెందిన మొత్తం ప్రతినిధుల సంఖ్య 753 అని ఇందులో 592 మంది వైఎస్సార్సీ స్థానిక సంస్థల ప్రతినిధులుగా గెలుపొందిన వారు ఉన్నారన్నారు. ఇక సమావేశంలో సామాజిక మాధ్యమాల్లో వస్తున్న పోస్టింగ్‌లపైన మాజీ ముఖ్యమంత్రి జగన్ ఈ సమావేశంలో కీలకంగా చర్చించారు. ఎవ్వరో పెట్టిన పోస్టింగ్‌లపై తమ పార్టీ కార్యకర్తలను అదుపులోకి తీసుకోవడం దారుణ మన్నారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామన్నారు. కార్యకర్తలపై అక్రమ కేసులను ఎదుర్కోవడానికి, పార్టీలో న్యాయవిభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.



పార్టీ నేతల,కార్యకర్తల సమావేశంలో వైఎస్ జగన్

# మందకృష్ణ వినతిపత్రంపై సిఎం చంద్రబాబు సానుకూలం

**విజయవాడ, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బుధవారం కలిశారు. వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి ఎస్సీ వర్గీకరణ సహా పలు అంశాలపై సిఎంకు వినతిపత్రం సమర్పించారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని సిఎం చంద్రబాబు మంద కృష్ణకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ స్టేట్ ప్రెసి డెంట్ ఎలీషా మాదిగ తో పాటుపలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# ఆదివాసి సంస్కృతిని కాపాడడానికి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి

## ఏఎస్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి

**జలుమూరు (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 6 ప్రభాతవార్త:** ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కాపాడాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి అన్నారు. బుధవారం న్యూఢిల్లీలో జాతీయ సెమినార్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. కనుమరుగవుతున్న ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కాపాడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని ఆయన తెలిపారు. సమాజానికి దూరంగా నాగరికత ప్రపంచానికి దూరంగా కొండల్లో కోనల్లో జీవిస్తున్న ఆదివాసీలు వారి యొక్క ఆచార వ్యవహారాలపై ప్రభుత్వాలు అధ్యయనం చేయాలని వారు సంస్కృతిని కాపాడడానికి తగిన చర్యలు తీసుకోవాలని వారు జీవన విధానం మెరుగుపరిచే విధంగా ఉండాలని వారికి కావల్సిన మ్యూజియం, ఇన్వెస్టెమ్మెంట్స్ పరికరాలు ప్రభుత్వం అందజేయాలని, అడవుల్లో కొండల్లో స్వేచ్ఛగా జీవించే ఆదివాసీల మనుగడకు ఎటువంటి ఆటంకం కల్పించకూడదని అప్పుడే ఆదివాసీల స్వేచ్ఛాయుతంగా తమ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడగలుగుతారని ఆయన తెలిపారు. ఆదివాసీలు వారంతా ఆదిమానవులకు పోలి ఉన్నవాళ్లు మూల వాసీలు వారు సంస్కృతి సాంప్రదాయాలు ఏ మతానికి సంబంధం లేదు. ఆదివాసీల జీవన విధానం ఒక ప్రత్యేకత కలిగి ఉంది. ఇవాళ ఆదిఆసీల మనుగడకు ప్రమాదం వాటిల్లుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఓట్లు కోసం అగ్ర కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు తీర్మానం చేయడంవల్ల నిజమైన ఆదివాసీలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని భవిష్యత్తులో ఆదివాసులకు మ్యూజియంలో చూడవల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్కృతి సంప్రదాయాలు కాపాడాలని చెప్పి జాతీయ సెమినార్‌లో వాబ యోగి నొక్కి చెప్పారు. వివిధ రాష్ట్రాల ప్రతినిధులు ఈ సెమినార్‌లో ప్రొఫెసర్స్ బి.కె.పాణిగ్రాహి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఐఐటి ఢిల్లీ, ప్రొఫెసర్ ధర్మేంద్ర రౌత్‌లాల్ బహుదూర్ శాస్త్రి, నేషనల్ సాంస్క్రిట్ యూనివర్శిటీ న్యూఢిల్లీ, గంగా సహాయ్ మీనా అసిస్టెంట్ ప్రొఫెసర్ సీ.ఐ.ఎల్.జె.ఎన్.యు పాల్గొన్నారు.




బుధవారం న్యూఢిల్లీలో జాతీయ సెమినార్‌లో ప్రసంగిస్తున్న ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్రష ఉపాధ్యక్షులు వాబ యోగి

# 'పంచ్ ప్రభాకర్'పై విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు

**విజయవాడ,నవంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు, డీ,సీఎం పవన్ కల్యాణ్‌పై దూర్భాషలాడుతూ సామాజిక మాధ్యమాల్లో వీడియోలు పెట్టిన ప్రభాకర్‌రెడ్డి చీనేపల్లి అలియాస్ పంచ్ ప్రభాకర్‌పై సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసారు. విజయ వాడ మొఘల్రాజుపురానికి చెందిన డి.రాజు ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. పంచ్ ప్రభాకర్ తన ఛానల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు, డీ,సీఎంపవన్ కల్యాణ్‌ల ఫోటోల ను పెట్టి అసభ్యంగా తిడుతూ పోస్టింగ్‌చేసాడు. వి.బాయి జయంతి అనే ఎక్స్ సామాజిక మాధ్యమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డీ,సీఎం పవన్‌కల్యాణ్‌లను మార్ఫింగ్‌చేసి అనుచిత పోస్టు లను పెట్టాడు. సాదిరెడ్డి శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వి.బాయి జయంతిపై కేసును నమోదుచేసారు. డీ,సీఎం పవన్ కల్యాణ్‌పై ఎక్స్ లో అసభ్యకరంగా పోస్టులుపెట్టిన వ్యక్తిపై నున్న పోలీసులు కేసు నమోదు చేసారు. ఈకేసులో పాతపాయకాపురానికి చెందిన జనసేననాయకుడు రాధా కిరణ్ పోలీసులకు ఫిర్యాదు చేసారు.

# పెండింగ్ ఫీజులను వెంటనే విడుదల చేయాలి

## మంత్రి వర్గంలో విద్యా రంగ సమస్యలపై చర్చించాలి: ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు

**అనంతపురం, నవంబరు 6 ప్రభాతవార్త బ్యూరో:** పెండింగ్‌లో ఉన్న విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనంతపురం ఛలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టారు. కొద్దిసేపు విద్యార్థి సంఘం నాయకులు పోలీసుల మధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. అనంతరం ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఓతూరు పరమేష్, సిద్దులు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా రంగంలో ఉన్న సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని యువగళం పాదయాత్రలో నారాలోకేష్ హామీ ఇచ్చారని అయితే అధికారంలోకి వచ్చిన ఐదు నెలలు అవుతున్నా పెండింగ్‌లో ఉన్న 3,480 కోట్ల విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని విడుదల చేయలేదన్నారు. దాంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అప్పు తెచ్చి కట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అదే విధంగా కెవిసెఆర్.జూనియర్ కళాశాలకు హాస్టల్ భవనాలు నిర్మించాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారని ఇంతవరకు అమలు చేయలేదని ఇప్పటికైనా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 3వేలకు పెంచానలి, మండల కేంద్రాల్లో ఏపి మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని తల్లికి వందనం కింద ఇస్తానన్న 15వేల రూపాయలు వెంటనే విడుదల చేయానలి డిగ్రీలో మేజర్ మైనర్ విధానాన్ని రద్దు చేయాలని ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేసి పిజి చదివి విద్యార్థులందరికీ ఫీజు రీయెంబర్స్‌మెంట్ వర్తింప చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఛలో అసెంబ్లీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ స్పందిస్తూ స్థానిక సమస్యలు పరిష్కరిస్తామని, మ ఇగిలిన సమస్యలపై ప్రభుత్వానికి లేఖ రాస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్, అధికారులతో రెండు రోజుల్లో చర్చలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వై.టి.రమేష్, రజిత, బంగి శివ, జిల్లా ఉపాధ్యక్షులు శంశీ, తరిమెల గిరి, జిల్లా సహాయ కార్యదర్శిలు వెంకటేష్, రాచపల్లి సూర్య ప్రకాష్, శివ, భీమేష్, జిల్లా కమిటీ సభ్యులు సోము, గణేష్, మహేష్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ హుండీ ఆదాయం రు.2కోట్ల 83లక్షలు

**11 నుండి భవానీ దీక్షల ప్రారంభం**

**వైదికయుక్తంగా కార్తీకమాస పూజలు**

**ఇంద్రకీలాద్రి, నవంబరు 6, ప్రభాతవార్త:** ఈనెల 11 నుండి భవానీ దీక్షాపరుల మాలధారణలు ప్రారంభవుతాయని ఇఓ కెవిఎస్ రామారావు తెలిపారు. ఈనెల 11 నుండి 15 వరకు మండల దీక్షలు, డిసెంబర్ 1 న అర్థమండల దీక్షధారులు మాలధారణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 14 కలశజ్యోతి మహోత్సవం, డిసెంబర్ 21న దీక్షవిరమణలు, డిసెంబర్ 25న పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు. భవానీ దీక్షల విరమణల సందర్భంగా డిసెంబర్ 21 నుండి 26 వరకు అన్ని ఆర్జిత సేవలను శ్రీ అమ్మవారికి ఏకాంతంగా నిర్వహిస్తామన్నారు.

**హుండీ లెక్కింపుల్లో రు.2కోట్ల 83లక్షలు:** దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను బుధవారం లెక్కించగా రు.2కోట్ల 83లక్షల 53వేల ,460లు లభించినట్లు డిప్యూటి ఇఓ రత్నరాజు తెలిపారు. మొత్తం 15 రోజులకు గాను వచ్చిన ఈ నగదుతో పాటు బంగారం 431 గ్రాములు, వెండి 6కెజిల 450 గ్రాములు, విదేశీ కరెన్సీ యుఎస్ఎ డాలర్లు 324, యుఎఇ 25దిర్హమ్స్, ఇండోనేషియా 30వేల రూపాయలు, యూరప్ 10 యూరోలు, ఒమన్ 1 రియాల్ 400 బైంసాలు, కెనెడా 40 + 200డాలర్లు, సౌదీ 6 రియాల్స్, ఇంగ్లాండ్ 30 డాలర్లు, ఆస్ట్రేలియా 25 డాలర్లు, కతార్ 144 రియాల్స్ ఆన్‌లైన్ ద్వారా రు.89,633లు కానుకలు లభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి ఇఓ రత్నరాజు, దేవదాయ శాఖాధికారులు, ఏఇఓలు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, ఒన్‌టౌన్ పోలీసులు, అమ్మవారి సేవాదారులు పాల్గొన్నారు.

**శ్రీమల్లేశ్వరునికి కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు బుధవారం ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెవిఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చుఅని ఇఓ కెవిఎస్ రామారావు ప్రకటించారు.

**దుర్గమ్మ సన్నిధిలో తోలుబొమ్మలాట:** దుర్గమ్మ ఆలయంలో బుధ కాకినాడకు చెందిన శ్రీ సాయి నిలయం చర్మ చిత్రకళా ప్రదర్శన కమిటీ వారితో తోలుబొమ్మలాట ప్రదర్శన నిర్వహించారు.



హుండీలు లెక్కిస్తున్న దృశ్యం



సహస్రదీపాలంకరణ సేవలో భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీ స్వామి అమ్మవార్లు

# ద్రాక్షరామంలో మహిళా అఘోరీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 6, ప్రభాతవార్త:** ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామిని మహిళ అఘోరి నాగ సాధు దర్శించుకున్నారు. అఘోరిని చూసేందుకు ప్రజలు తరలి వచ్చారు. ఆమె రాకతో ఆలయంలో సందడి వాతావరణం నెలకొంది. భీమేశ్వర స్వామి దర్శనం అనంతరం ద్రాక్షారామం నుంచి కాకినాడ శ్రీ పీఠంకు వెళ్లారు.



7-11Pg6exHMNWJQE.qxd:7-11Pg6exHMNWJQE.qxd 1/1/02 6:23 AM Page 1



## తిరుమల సమాచారం



## మిశ్రమ పదార్థాల బయోగ్యాస్ అన్నప్రసాదాల తయారీకి వినియోగం

### ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ

**తిరుమల,నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల కొండపై భక్తుల అవసరాలకు తగ్గట్లు వినియోగిస్తున్న అన్నప్రసాదాల తయారీకి అవసరమైన బయోగ్యాస్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం స్వతహాగా ఉత్పత్తి చేసుకోనుంది. ఇందుకోసం శేషాచలకొండల్లోని కాకులమానుతిప్ప వద్ద అవసరమైన బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి బుధవారం మధ్యాహ్నం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి భూమిపూజ చేశారు. ఇక్కడ 2.22ఎకరాల్లో బయోగ్యాస్ ప్లాంట్‌ను ఐఒసిఎల్ నిర్మించనుంది. 0.17ఎకరాల్లో కంపోస్టు నిల్వ కేంద్రాన్ని నిర్మించనున్నారు. రోజుకు 40టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఈ బయోగ్యాస్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్లాంటు నిర్మాణాన్ని 12.85కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో రూపొందించగా 7.05కోట్ల రూపాయలతో ఐఒసిఎల్, 5.80కోట్ల నిధులను టిటిడి సమకూర్చుతుంది. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ సత్యనారాయణ, డిప్యూటీ ఇఒ ఆశాజ్యోతి, ఐఒసిఎల్ ఈడిఎస్‌హెచ్ బి.అనిల్‌కుమార్, సిజిఎంలు వైవి రమణరావు, ఎంఆర్‌వి బద్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు సేవకులం!

### సామాన్యభక్తులకు మరింత సౌకర్యాల దిశగా కార్యాచరణ

### పలువురు బోర్డు సభ్యులు ప్రమాణం

**తిరుమల,నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** ఆపద మొుక్కులవాడు..కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ వచ్చే స్వామి



వారి భక్తులకు తాము సేవకులుగా పనిచేస్తామని ,వారికి మెరుగైన సౌకర్యాల కల్పనకు చూస్తామని టిటిడి నూతన ధర్మకర్తలమండలి సభ్యులు తెలిపారు. ఛైర్మన్ బిఆర్ నాయుడు నాయకత్వంలో తామంతా సామాన్యభక్తులకు స్వామివారి దర్శనం మరింత సంతృప్తికరంగా చేయించడానికే ప్రాధాన్యతనిస్తామని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి సభ్యులుగా నియమితులైన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జంగా కృష్ణమూర్తి, మల్లెల రాజశేఖర్‌గౌడ్, జాస్తి పూర్ణ సాంబశివరావు, ఎంఎస్ రాజు, నర్శిరెడ్డి, మహేందర్‌రెడ్డి, అనుగోలు రంగ, ఆనంద్‌సాయి, జానకీ దేవి, డాక్టర్ ఆదిత్ దేశాయ్, నరేశ్‌కుమార్, శాంతారామ్, దర్శన్, తమ్మిశెట్టి,దేవాదాయశాఖ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు ఆలయంలోని రంగనాయకుల మండపంలో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మాం వీరిచేత ప్రమాణస్వీకారం చేయించారు. కుటుంబసభ్యులు, అనుచరులుతో కలసి ఏడుకొండల వెంకన్న దర్శనం చేసుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అభివృద్ధితోబాటు సామాన్య భక్తులకు ఏ ఇబ్బంది లేకుండా సులభతరంగా దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంతటి అదృష్టం ఇచ్చిన స్వామి వారికి, భక్తులకు సేవచేసుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.



హుండీల కౌటింగ్‌లో పాల్గొన్న ఇఓ బాపిరెడ్డి, పక్కన డిప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి

## శివయ్య హుండీ రాబడి

### రూ.1.94కోట్లు, 607 కిలోల వెండి

**శ్రీకాళహస్తి నవంబరు 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని హుండీ రాబడి ఏ నెలకా నెల పెరుగుతోంది. ఆలయంలో బుధవారం కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో చేపట్టిన హుండీల్లో కరెన్సి రూ.1కోటి 87లక్షల64 వేల 526లు వచ్చినట్లు వివరించారు.అలాగే చిల్లర నాణేములు రూ.6లక్షల 77వేల 55లు వచ్చినట్లు దేవస్థానం ప్రకటించింది.మొత్తం సొమ్ములు రూ.కోటి 94లక్షలు దాటింది. ఆలయ కార్యనిర్వహణాధికారిగా బాపిరెడ్డి బాధ్యతలు తీసుకున్న మూడో రోజూ హుండీలను లెక్కించారు. ఆదాయం గతం కన్నా రూ.20లక్షలు అధికంగా వచ్చింది. బాపిరెడ్డి పరిపాలనా ప్రస్తానం మొదట హుండీల్లో అధిక ఆదాయంతోనే ప్రారంభం అయ్యింది. ఇక హుండీల్లో భక్తులు రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకున్న వెండి నాగపడగల రూపంలో 607కిలోలు సమర్పించారు. ఇక ఆలయానికి ఇటీవల కాలంలో విదేశీ భక్తులు భారీ సంఖ్యలో వస్తున్నారు.ఈ నేపథ్యంలో అమెరికాకు సంబంధించిన డాలర్లు 35 మలేషియాకు చెందిన కరెన్సి65 నోట్లు వచ్చాయి.కాగా నాణ్యాలుప్రత్యేకంగా లెక్కించారు.

**సంస్కరణలు సత్ఫలితాలు:**

శ్రీకాళహస్తి శాసనసభ్యుడుగా గెలిచిన వెంటనే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచించిన సంస్కరణలను అలాగే ఆయన లోచనలకు తగ్గట్లు పరిపాలించుటకు 40రోజుల పాటు ఇక్కడ పని చేసిన తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ అమలు చేసిన విధానాలు, పరిపాలనా ప్రక్షాళన, దళారులకు చెక్, పూజలు,సేవల్లో సంస్కరణలు రాహుకేతుదోష నివారణ పూజల్లో సంభావనలకు బ్రేక్, స్వామి అమ్మవార్ల ఆలయాల వద్ద తట్టల సంప్రదాయాలకు స్వస్తి చెప్పారు.అంతేకాక నిత్యం పరిపాలనా సంస్కరణలతో జవాబుదారి తనంతో శివయ్య ఆదాయాలు పెరిగాయి. ఆయన చేపట్టిన సంస్కరణలతో హుండీల్లో ఆదాయం ఒక్కసారిగా నెలకు రూ.20లక్షలు పెరిగింది. ఇక పార్కింగ్ వసూళ్లు మూడు రోజుల్లో రెండున్నర లక్షలు వచ్చింది. ఇక్కడ 40రోజుల్లో సంస్కరణ లు సత్ఫలితాలనిచ్చాయని శివయ్య ఆదాయాలు గణనీయంగా పెరిగాయని చెప్పవచ్చు.

# పవిత్రతకు తొలిప్రాధాన్యం

### భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు ప్రణాళికలు

### శ్రీవాణిట్రస్ట్‌పై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు

### టిటిడి బోర్డు నూతన ఛైర్మన్ బిఆర్‌నాయుడు

**తిరుమల, నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాది మంది హిందుభక్తుల విశ్వాసమైన తిరుమల పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడుకోవడమే తమ ముందున్న లక్ష్యమని, అందుకు తగ్గట్లు తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ధర్మకర్తలమండలి ప్రాధాన్యత ఉంటుందని నూతన ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు(బిఆర్‌నాయుడు) స్పష్టం చేశారు. తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులకు మరింత సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తామని అన్నారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో, భక్తులకు



సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు టిటిడి అధికారులు సమిష్ట కృషిని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. తిరుమలలో అన్యమత ప్రచారం జరిగితే చర్యలు తప్పవనఅ అన్నారు. శ్రీవాణి ట్రస్ట్ నిర్వహణపై విజిలెన్స్ నివేదికలు వస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. టిటిడి ధర్మకర్తలమండలి 54వ ఛైర్మన్‌గా ఆలయంలోని రంగనాయకుల మండపంలో బిఆర్‌నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. సాయంత్రం అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, డిప్యూటీ ఇఒలు భాస్కర్, హరీంద్రనాథ్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఐటి జిఎం శేషారెడ్డి, ఇతర విభాగాధిపతులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మీడియాప్రతినిదులతో మాట్లాడుతూ తిరుమలలో పలు రకాల సవాళ్ళను ఎదుర్కొనేందుకు ప్రస్తుత నూతన ధర్మకర్తలమండలి సిద్దమవుతుందన్నారు.

రానున్న రోజుల్లో అమలు చేయాల్సిన కార్యక్రమాలు, అభివృద్ధిపనులు, అధికారుల పనితీరు, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన ,అన్నప్రసాదాలు, విజిలెన్స్ వింగ్, వైద్య, విద్యవిభాగాల పనితీరు గురించి ఇఒ,అదనపు ఇఒ నుండి సమాచారం సేకరించారు. నిబద్ధతతో పనిచేసి దేవుని చెంత భక్తులకు సేవాభావంతో సేవలందించాలన్నారు. రానున్న ధర్మకర్తల మండలి సమావేశంలో ఇంకా పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నామని ఛైర్మన్ నాయుడు తెలిపారు. అంతకుముందు ఆయన గతంలో టిటిడిలో జరిగిన తప్పిదాలు, అక్రమాలు, నిధుల దుర్వి నియోగం, ఇంజనీరింగ్ పనులు అప్పగించడం, టెండర్లు, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సోదాలు, హోటళ్ల పనితీరు. అన్నప్రసాదాలు, టిటిడి ఆస్తులు, ఆదాయ వనరులు పలు అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## సెమీ కండక్టర్ల రంగానికి ప్రోత్సాహం: సీఎం చంద్రబాబు

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో సెమీకండక్టర్ల రంగంలో పెట్టుబడుల ఆకర్షణ కోసం ప్రభుత్వం మొదటి సారి ప్రత్యేక విధానాన్ని అమలు చేయనున్నది. ఈ పాలసీకి సంబంధించిన ముసాయిదాను ప్రభుత్వం సిద్ధం చేసింది. 2024-29 మధ్య అమలులో ఉండేలా దీనిని రూపొందించారు.ఈ విషయాన్ని "ఎక్స్" వేదికగా సీఎం చంద్రబాబు వివరించారు.అమెరికా యూరప్ దేశాలకు సంబంధించిన పలు సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమలు గుజరాత్ కర్ణాట , మహారాష్ట్రల్లో ఏర్పాటయ్యాయి. ఆయా రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టే సంస్థలకు కేంద్రంతోపాటు అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. ఈ దృష్ట్యా చిప్‌లు సెమీకండక్టర్ల తయారీ రంగంలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కొత్త విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లు డిస్క్రీట్ సెమీకండక్టర్లు, ఆప్టోఎలక్ట్రానిక్స్, సెన్సర్ల మార్కెట్ 2023 లో రూ.4458 లక్షల కోట్లు కాగా ఇది వచ్చే దశాబ్ద కాలంలో రూ.7822 లక్షల కోట్లకు విస్తరించే అవకాశం ఉంది. ఈ రంగంలో ఏటా 6.5 శాతం మేర అభివృద్ధి ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. సెమికాన్ ఇండియా పథకం కింద సెమీకండక్టర్ల తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు ప్రోత్సాహకాల కింద రూ.60 వేల కోట్లు అందించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకం కింద సెమీకండక్టర్ ఫ్యాబ్ , డిస్‌ప్లే ఫ్యాబ్, కాంపౌండ్ ఫ్యాబ్/ఔట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లింగ్ అండ్ టెస్టింగ్ అసెంబ్లీ , టెస్టింగ్ మార్కెటింగ్ అండ్ ప్యాకేజింగ్ రంగాల్లో పెట్టుబడులకు కేంద్రం అవకాశం కల్పించింది. అందుకు అనుగుణంగా ప్రోత్సాహకాలను ప్రకటించింది. కేంద్రం ప్రకటించిన పతకం కింద తైవాన్‌కు చెందిన పవర్‌చిప్ సెమీకండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ సంస్థ చిప్‌లు ఇతర ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ప్రపంచంలో చిప్‌ల తయారీలో అతి పెద్ద సంస్థగా పీఎస్ఎంసీ గుర్తింపు పొందింది. ఆ సంస్థ గుజరాత్‌లో రూ.9251.80 కోట్ల పెట్టుబడులు పెట్టింది.

## సిబిఐ నేతృత్వంలోని 'సిట్'వచ్చేస్తోంది!

**తిరుమల,నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పవిత్ర లడ్డూప్రసాదాల తయారీకి జంతువుల కొవ్వునూనె, ఇతర శాఖాహారపదార్థాలతో కల్తీచేసిన నెయ్యివినియోగించారనే అభియోగాలను తేల్చడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో నియమితులైన సిబిఐ నేతృత్వంలోని సిట్ త్వరలోనే తిరుమలకు చేరుకోనుంది. ఈ సిట్ బృందంలో సిబిఐ నుండి హైదరాబాద్‌లోని ఏజెన్సీ జాయింట్ డైరెక్టర్ ఎస్పీ వీరేష్‌ప్రభు , విశాఖపట్నంలోని సిబిఐ ఎస్పీ మురళీరంభ, పోలీసుశాఖ నుండి గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్ఠత్రిపాఠి, విశాఖ డిఐజి గోపీనాథజెట్టీ నియమితులైన విషయం విదితమే. ఇంకా ఎఫ్ఎస్ఎస్ఎఐ నుండి ఇక అధికారి నియమితులు అయ్యారు. వీరంతా కలసి త్వరలోనే తిరుమలకు చేరుకుకొంటారని బుధవారం రాత్రి టిటిడికి అందిన సమాచారం. క్షేత్రస్థాయిలో విచారణ,దర్యాప్తుకు ఈ బృందం త్వరలో తిరుమలకు,తిరుపతికి చేరుకునే సూచనలు ఉన్నాయి. దేవుని లడ్డూప్రసాదాల కల్తీనెయ్యి వాడకంపై గత టిటిడి ధర్మకర్తలమండళ్ళు, గత అధికారుల పనితీరుపై పలురకాల ఆరోపణలు, విమర్శల నేపథ్యంలో సమగ్ర దర్యాప్తుకు సుప్రీంకోర్టు దర్మాసనం గతనెలలోనే"స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్"(సిట్)ను నియమించి దర్యాప్తు చేయాలని ఆదేశించింది.గత కొద్దిరోజులుగా సైలెంట్‌గా ఉన్న ఈ సిట్ బృందం అధికారులు త్వరలోనే తిరుమలకు చేరుకుని చేపట్టనున్న దర్యాప్తు కీలకంగా మారనుంది. అసలు దేవుని



### లడ్డూ కల్తీనెయ్యి ఘటనపై మళ్లీ దర్యాప్తు పునఃప్రారంభం

### ఎవరిమెడకు కల్తీపాపం చుట్టుకుంటుందో!?

ప్రసాదం లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు కల్తీనెయ్యి వినియోగించారనేది ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ల్యాబ్‌లకు పంపి చేపట్టిన పరీక్షల్లో ఆధారాలతో తేల్చారు. లడ్డూల తయారీకి ఐదుమంది కాంట్రాక్టర్లు టెండర్లలో దక్కించుకున్న ఒప్పందం ప్రకారం సరఫరా చేయాల్సిన నాణ్యతప్రమాణాలతో నెయ్యికి బదులు నాసిరకంగా, జంతువుల కొవ్వునూనె కలిపారనేది ఇప్పుడు శ్రీవారి భక్తుల్లో విశ్వాసాలు సన్నగిల్లేలా చేశాయి. దీనిపై గత ఐదురోజుల క్రిందట ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా లడ్డూలకు జంతువుల కొవ్వుకల్తీచేసిన నెయ్యి వాడారనేది వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఈ వివాదం దేశవ్యాప్తంగా పెద్దదుమారం రేపింది. సామాన్యభక్తుల నుండి ఎన్‌డిఎ కూటమిలోని అధికార పార్టీల ప్రజాప్రతినిధులు, రాజకీయనేతలు, ప్రజాసంఘాలు చివరకు సినిమారంగప్రముఖులు తీవ్రస్థాయిలో ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు. దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూల తయారీలో కల్తీనెయ్యితో గత వైసిపి ప్రభుత్వం, టిటిడి బోర్డు పెద్దలు, టిటిడి అధికారులు అపవిత్రం చేశారనే విమర్శలు గుప్పించారు. చివరకు శ్రీవారికి నైవేద్యాలకోసం వినియోగించిన నెయ్యిలోనూ, లడ్డూల తయారీ నెయ్యిలోనూ కల్తీజరిగిందనేది ప్రధాన ఆరోపణ, దీనిపై వాస్తవాలు నిగ్గుతేల్చేందుకు సిబిఐ నేతృత్వంలోని సిట్ బృందం బాధ్యతలు చేపట్టి , తిరుమల ఆలలయంలో గత ఐదేళ్ళలో జరిగిన కల్తీ నెయ్యి ఘటనలపై,కేసులపై విచారణ పునఃప్రారంభంచేయనుంది.

లడ్డూల తయారీలో కల్తీనెయ్యి ఘటనపై టెండర్లు కేటాయించినప్పటి నుండి నెయ్యి సరఫరా చేసిన రోజుల వరకు సమగ్రంగా దర్యాప్తు చేపట్టనున్నారనేది టిటిడి వర్గాల్లో ఇప్పుడు చర్చ మొదలైంది. ఈ వ్యవహారంలో కీలకంగా గత టిటిడి ధర్మకర్తలమం డలి మాజీ ఛైర్మన్లతోబాటు కొందరు మాజీ సభ్యులను, టిటిడిలో బాధ్యతగల అధికారులను, కొనుగోళ్ళ కమిటీలో ఉన్న అధికారులను విచారణ చేస్తారనేది సంచలనంగా మారింది. మరీ సిబిఐ ఆధ్వర్యంలోని సిట్ బృందం వీరందరికీ నోటీసులు ఇస్తే ఎంతవరకు విచారణకు హాజరై సహకరిస్తారనేది చూడాల్సిందే.



## వైఎస్సార్సీకి షాక్.. రఘురాజు బ్యాక్

**విజయనగరం, నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి :** విజయనగరం స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంచలనం జరిగింది. రఘురాజుపై మండలి ఛైర్మన్ వేసిన అనర్హత వేటుని రాష్ట్ర హై కోర్టు రద్దు చేసింది. గతంలో రఘు రాజు తనపై మండలి ఛైర్మన్ వేసిన అనర్హత వేటుపై హై కోర్టును ఆశ్రయించారు.. ఈవేళ దానిపై విచారణ జరిగింది. దీనిపై న్యాయ స్థానం తీర్పు వెలువరించింది. కొద్ది గంటల్లోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏం చేయాలో టీడీపీ ఓ నిర్ణయం తీసుకోకముందే వైసీపీ అభ్యర్థిని ప్రకటించేసింది. బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడుని అధికారికంగా కూడా ప్రకటించారు. విశాఖలో బొత్సలాగానే శంబంగి కూడా ఎమ్మెల్సీ అవుతారని అందరూ అనుకున్నారు.ఆ తర్వాత జరిగిన పరిణామం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంఅయింది. రాష్ట్ర హైకోర్టు తీర్పుతో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది.

## తెలంగాణ సిఎం సహాయనిధికి సహకార అపెక్స్ బ్యాంక్ పాలకవర్గం

### రూ.కోటి 51 లక్షల విరాళం అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 6:** ముఖ్యమంత్రి సహాయనిధికి తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ పాలకవర్గం రూ.1,51,01,116 విరాళం అందజేసింది. బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి చెక్‌ను పాలకవర్గం అందజేసింది. టిజిసిఏబీ ఛైర్మన్ ఎం.రవీందర్ రావు, వైస్ ఛైర్మన్ కె.సత్తయ్య, డైరెక్టర్లు హాజరయ్యారు.

# అపార్ నమోదుకు అష్టకష్టాలు..

**ఒంగోలు, ప్రభాతవార్త:** ఒకే దేశం ఒకే విద్యావిధానం లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆటోమేటెట్ ఐడీ పర్మినెంట్ ఎకాడమిక్ అకౌంట్ రిజిష్టర్(అపార్) పేరుతో విద్యార్థులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తుంది. జిల్లాలో అపార్ నమోదు కార్యక్రమం నత్తనడకన సాగుతుంది. ఇంత వరకు 50శాతం కూడా పూర్తి చేయలేకపోయారు. అపార్ నమోదులో భాగంగా ఒకటి నుంచి ఇంటర్ వరకు చదువుకుంటున్న ప్రతి విద్యార్థి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంది. జిల్లాలోని 38 మండలాల్లో 3104పాఠశాలలో 3,20,179 మంది విద్యార్థులు ఉండగా మొత్తం లక్ష 90వేలకు పైగా విద్యార్థుల సంఖ్య జనరేట్ అవక ఇంకా లక్షా 30వేలకు పైగా విద్యార్థులు జనరేట్ కావాల్సి ఉన్నట్లు నివేదికలు ఉన్నాయి. ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థుల సంఖ్య కొంత మేర వేగంగా ఉన్నా మిగతా 6, 10 తరగతుల విద్యార్థుల సంఖ్య నత్తనడకన సాగుతుంది. వీరందరికి గుర్తింపు కార్డులు జారీ చేసేందుకు మండల స్థాయి విద్యాశాఖ అధికారులకు 15నిబంధనలతో కూడిన మార్గదర్శకాలు జారీ అయ్యాయి. ఈ మేరకు విద్యా సంస్థతో పాటు అధికారులు, సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు. విద్యార్థి వివరాలకు వారి ఆధార్ నమోదు సందర్భంలో సమర్పించిన వివరాల నడుమ తేడాలుండటంతో ఇబ్బంది తలెత్తుతుంది. విద్యార్థులు పాఠశాలలో చేరే సమయంలో రిజిష్టర్‌లో వివరాలు నమోదు చేస్తారు. దీనికి తోడు ప్రతి విద్యార్థి వివరాలు యు-డైస్‌ప్లస్ యాప్‌లో నమోదు చేశారు. అపార్ నమోదుకు ఆధార్‌లోని వివరాలు, పాఠశాలలోని రిజిస్ట్రేషన్‌లోని వివరాలు యు-డైస్ ప్లస్‌లోని వివరాలు ఒకేలా ఉండాలి. చాలా మంది వివరాలు తేడాలు ఉన్నాయి. తండ్రి పేరు, విద్యార్థి పేరు ఒక్కో విధంగా ఉంది. ఒక అక్షరం తేడా ఉన్నా ఆధార్‌లో సరిచేసుకోవాల్సి ఉంటుంది. అందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆధార్ కేంద్రాల చుట్టు తిరగాల్సి వస్తుంది. రెండు మూడు పర్యాయాలు వెళ్తే తప్పా మార్చడం వీలవడం లేదని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. అలా మార్చిన తరువాత యు-డైస్ ప్లస్‌లో నమోదు ఉపాధ్యాయులకు తలనొప్పిగా మారింది. ఈ యాప్‌లో ఒక సారికి ఒక అక్షరం మాత్రమే మార్చడానికి అవకాశం ఉంది. ఎన్ని అక్షరాలు తేడా ఉంటే అన్ని సార్లు నమోదు చేయాలి. చాలా చోట్ల అంతర్జాలం సరిగ్గా పనిచేయడం లేదు. జిల్లాలో 3,20,211 మంది విద్యార్థులకు ఇంత వరకు 1.90లక్షలకు పైగా విద్యార్థులకు మాత్రమే పూర్తయింది. బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను దూరంగా ఉంచాలని, ఇటువంటి పనులకు సిబ్బందిని నియమించాలని, ఇటీవల విద్యార్థులకు బోధించాల్సిన అమైల్యమైన సమయం వృధా అవుతుందని, ఇటువంటి పనులకు ఒక పాఠశాలకు ఒక గుమస్తాను నియమించాలని ఉపాధ్యాయ యూనియన్ నాయకులు కోరుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థుల్లో చదివే విద్యార్థులకు ప్రత్యేక ఐడీ నెంబరు కేటాయించి అపార్ కార్డులు జారీ చేస్తారు. విద్యార్థి ఒక చోట నుంచి మరో చోటకి బదిలీ అయినప్పుడు ఈ కార్డును నమోదు చేయగానే పూర్తి వివరాలు తెలుస్తాయి. ఎలాంటి దృవపత్రాలు సమర్పించకుండానే నేరుగా పై తరగతికి అప్‌డేట్ అయ్యేందుకు మార్గం సుగమం అవుతుంది. ఇప్పటి వరకు చాలా మంది ఒకే సంవత్సరంలో రెండేసి డిగ్రీలు చేసే వారు ఇక వీలుండదు. ఆధార్‌లో తప్పులను సవరించుకోవడానికి విద్యార్థులు, తల్లిదండ్రులు జనన దృవీకరణ పత్రాల కోసం నానా అగచాట్లు పడుతున్నారు. గతంలో మంజూరు చేసిన దృవీకరణ పత్రాలు ఉన్నా అందులో తప్పులు కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు రెవెన్యూ కార్యాలయాల ద్వారా జనన దృవీకరణ పత్రాలు పొందగా వాటిలో వివరాలు చేతి రాతతో ఉన్నందున ఆధార్ వివరాలు మార్పుకు అంగీకరించడం లేదు. అలాగే జనన దృవీకరణకు సంబంధించి పాఠశాల స్టడీ సర్టిఫికేట్‌పై గెజిటేడ్ అధికారి సంతకం ఉన్నా అంగీకరించడం లేదు. ఏడు ఎనిమిది సంవత్సరాల కింద ఆదార్ తీసుకున్న వారి వివరాల్లో పెద్ద ఎత్తున తప్పులు ఉన్నాయి. ప్రస్తుత అపార్ కార్డును ప్రాధాన్య అంశంగా పరిగణించాలని చెప్తున్నారు. దీంతో ఆధార్ కార్డులోని తప్పులను సరిచేసుకోవాల్సి ఉంది. ఇందుకోసం ఆధార్ కేంద్రాల చుట్టు తిరగాల్సి వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. కొన్ని గ్రామాల్లో ఆధార్ కేంద్రాలు లేవు. కొన్ని చోట్ల ఆధార్ కేంద్రాలు సచివాలయాల్లో పెడుతున్నట్లు అధికారులు ప్రకటనలు చేస్తున్నా క్షేత్ర స్థాయిలో అవి ఆచరణకు నోచుకోలేదనే విమర్శలు ఉన్నాయి. దీంతో వేరే గ్రామాలకుపట్టణాలకు వచ్చి ఆధార్ తప్పులను సరి చేసుకోవాల్సిన పరిస్థితి. చిన్న చిన్న మార్పులను మాత్రమే ఆధార్ కేంద్రాల్లో సరి చేస్తున్నారు. దీంతో గ్రామీణ విద్యార్థులు పడే అవస్థలు వర్ణనాతీతం.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆకాశ దీపం ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి,నవంబరు 6 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం సందర్భంగా కోట మండపం వద్ద ఆకాశ దీపం ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం ఓ వైపు వర్షం కురుస్తున్నా స్థానిక ఆచారం, సంప్రదాయం మేరకు ఆకాశ దీపం ఆవిష్కరణ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠిస్తూ పూజలు జరిపారు. ఆలయానికి చెందిన సురేష్‌రెడ్డి బుధవారం ఆకాశ దీపాన్ని ఆధిరోహింపజేసారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ సూపరింటెండెంట్ ఎస్ఓ నాగభూషణం యాదవ్,టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, సుబ్రమణ్యంలు పాల్గొనగా భక్తి శ్రద్దలతో ఆకాశదీపాన్ని ఆవిష్కరింపజేసారు.



ఆకాశ దీపానికి పూజలు నిర్వహిస్తున్న అధికారులు

## సామాన్యభక్తులతో కలసి తొలిరోజే అన్నప్రసాదం స్వీకరణ

**తిరుమల,నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కొన్నిగంటల్లోనే బిఆర్‌నాయుడు కుటుంబంతో కలసి సామాన్య భక్తుల్లాగా అన్నప్రసాదాలు స్వీకరించారు. బుధవారం రాత్రి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్‌కు కుటుంబసభ్యులతో కలసి సామాన్యభక్తుల్లాగే వచ్చారు. ఇక్కడ భక్తులతో కలసి సమానంగా అన్నప్రసాదాలు స్వీకరించారు. అక్కడ సిబ్బంది కూడా తమదైన రీతిలో సేవలందించారు. భక్తులు అన్నప్రసాదాల రుచి, నాణ్యత తెలిపారు.



7-11Pg5F.qxd:7-11Pg5F.qxd 1/1/02 6:09 AM Page 1



# అమెరికా 'సెకండ్ లేడీ' తెలుగింటి ఆడపడుచు

## ఉపాధ్యక్షుడు కానున్న జెడి వాన్స్ 'ఆంధ్రా అల్లుడు'

## ఎన్నికల్లో రిపబ్లికన్ల విజయభేరితో ఏపిలో ఆనందోత్సాహాలు



**వాషింగ్టన్, నవంబర్ 6:** అమెరికాకు 47వ అధ్యక్షుడిగా రిపబ్లికన్ పార్టీకి చెందిన డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టనున్నారు. ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ వ్యవహారించనున్నారు. అంటే ఆంధ్రా అల్లుడు అగ్రరాజ్యానికి ఉపాధ్యక్షుడు కానున్నారన్నమాట. ఆయన భార్య ఉష తెలుగమ్మాయి కావడం ఇందుకు నేపథ్యం. ఆమె అమెరికాకు సెకండ్ లేడీగా వ్యవహారించబోతున్నారన్నమాట. ఒహాయో రాష్ట్ర సెనేటర్‌గా జెడీ వాన్స్‌ను ఉపాధ్యక్ష అభ్యర్థిగా ట్రంప్ ఎంపి చేసుకున్నప్పటి నుంచే ఉష పేరు మార్మోగింది. ఎన్నికల్లో రిపబ్లికన్ల విజయం వేళ ఆమె పేరు మరోసారి తెరపైకి వచ్చింది. ఉషా చిలుకూరి అమెరికాలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1980ల్లోనే అమెరికా వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. తల్లి లక్ష్మి మాలిక్యులర్ బయాలజీ, బయోకెమిస్ట్రీరంగ నిపుణురాలు. ప్రస్తుతం ప్రొఫెసర్‌గా విధులు నిర్వరిస్తూనే శాన్‌డియాగో విశ్వవిద్యాలయంలో కీలకమైన అడ్మినిస్ట్రేటివ్ పదవిలో ఉన్నారు. తండ్రి రాధాకృష్ణ క్రిష్ చిలుకూరిగా అందరికీ పరిచయం. ఆయన ఏరో స్పేస్ ఇంజనీర్, యునైటెడ్ టెక్నాలజీస్ ఏరోస్పేస్ సిస్టమ్స్ ఏరోడైనమిక్స్ స్పెషలిస్ట్‌గా పనిచేశారు. ఆపై కాలిన్స్ ఏరోస్పేస్‌లో అసోసియేట్ డైరెక్టర్‌గానూ వ్యవహరించారు. కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో ఉషా చిలుకూరి పుట్టి పెరిగారు. యూనివర్సిటీ నుంచి చరిత్రలో బ్యాచిలర్ డిగ్రీపొందారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ పూర్తి చేశారు. న్యాయ సంబంధమైన విభాగాల్లో సుదీర్ఘంగా పనిచేశారు.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు జస్టిస్ జాన్ రాబర్ట్స్, జస్టిస్ బ్రెట్ కెవానా వద్ద విధులు నిర్వర్తించారు. పటిష్టమైన విద్యా నేపథ్యమున్న ఆమె యేల్ విశ్వవిద్యాలయంలో లా అండ్ టెక్ జర్నల్‌కు మేనేజింగ్ ఎడిటర్‌గా, యేల్ లా జర్నల్‌కు ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ఎడిటర్‌గా పనిచేశారు. నాలుగేళ్లపాటు అదే విశ్వవిద్యాలయంలో ఆమె అనేక కార్యక్రమాల్లోచురుగ్గా పాల్గొన్నారు. అనంతరం కేంబ్రిడ్జి యూనివర్సిటీకి గేట్స్ ఫెలోగా వెళ్లారు. అక్కడ ఆమె లెఫ్ట్ వింగ్, లిబ రల్ గ్రూప్స్‌తో కలిసి పనిచేశారు. యేల్ లా స్కూల్‌లోనే ఉషా, జెడివాన్స్ తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరి నొకరు ఇష్టపడ్డారు. 2014లో కెంటకీలో వారు వివాహం చేసుకున్నారు. హిందూ సంప్రదాయంలో వీరి వివాహం జరగడం విశేషం. వీరికి ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. రాజకీయంగా ఆయనకు అనేక అంశాల్లో అండగా నిలబడ్డారు. ఒహాయో సెనేటర్‌గా పోటీచేస్తున్నసమయంలో ప్రచారంలో ఉష కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తన భర్త ప్రజాకర్షక విధానాలతో ముందుకెళుతున్నారని వచ్చిన విమర్శలను దీటుగా తిప్పికొట్టారు. తన కెరీర్‌లో అడుగడుగునా వెన్నుతట్టే తన అర్ధాంగి తన మనసుకు తనకంటే లోతుగా చదవగలదని ఓ పాడ్‌కాస్ట్‌షోలో చెప్పుకొచ్చారు వాన్స్.



డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోడీకరచాలనం (ఫైల్)

# కంగ్రాట్స్ మై ఫ్రెండ్..

## డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ, నవంబరు 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం దాదాపుగా ఖాయమైంది. ఈ సందర్భంగా ట్రంప్‌కు ప్రధాని మోడీ శుభాకాంక్షలు తెలిపారు. కంగ్రాట్స్ మై ఫ్రెండ్ అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. చరిత్రాత్మక ఎన్నికల విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ మునుపటి పదవీకాల విజయాలకు తగ్గట్లుగా భారత్, యుఎస్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కలిసిపనిచేద్దాం. ప్రపంచశాంతి, సుస్థిరత్వం, శ్రేయస్సు కోసం పాటుపడదాం అని ఆ పోస్టులో రాసుకొచ్చారు. అలాగే గతంలో పలు వేదికల్లో ఇద్దరు కలిసి దిగిన చిత్రాలను పంచుకున్నారు. ఇదిలా ఉంటే ట్రంప్ 267 ఎలక్టోరల్ ఓట్లతో విజయానికి అతి సమీపంలో ఉన్నారు. మరో మూడు ఎలక్టోరల్ ఓట్లు సాధిస్తే అధ్యక్షుడిగా ట్రంప్ విజయం ఖరారైనట్లే. ఈ సందర్భంగా ఆయన తన మద్దతుదారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్లు నిర్వహించిన ప్రచారం అదిపెద్ద రాజకీయ ఉద్యమం. అమెరికా గతంలో ఎన్నడూ చూడని విజయాన్ని మనం దక్కించుకున్నాం. ఈ సందర్భంగా దేశ ప్రజలకు కృతజతలు తెలియచేస్తున్నాను. ఇకపై ప్రతిక్షణం మీ కోసం, మీ కుటుంబం కోసం పోరాటం చేస్తాను అని అన్నారు.

# నిరుద్యోగులకు టోకరా

## ఇద్దరిని అరెస్టుచేసిన సిఐడి

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** విదేశాల్లో మంచి వర్సిటీలలో ఉన్నత చదువులతో పాటు బడా కంపెనీల్లో ఉద్యోగాల పేరిట అమాయకుల నుంచి లక్షలాది రూపాయలను వసూలు చేసి, బిచాణా ఎత్తేసిన హైదరాబాద్‌కు చెందిన గోల్‌మాల్ కంపెనీకి చెందిన ఇద్దరు మోసగాళ్లను సిఐడి పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ శిఖా గోయల్ బుధవారం మీడియాకు వెల్లడించారు. నగర శివార్లలోని బాచుపల్లికి చెందిన ఘంటా అనిల్ కుమార్, ఘంటా సునీల్ కుమార్, కొట్టు సాయి మనోజ్ శుభం, వంశీ, చీకటి నవ్యశ్రీ తదితరులు హైదరాబాద్‌లోని కెపిహెచ్‌బి విజయవాడ, ఢిల్లీలలో 'అబ్రాడ్ స్టడీ ప్లాన్ ఓవర్‌సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టన్సీ పేరిట కార్యాలయాలు ఏర్పాటు చేసి మాల్టా సహా పలు దేశాలలో మంచి వర్సిటీలలో చదువులతో పాటు బడా కంపెనీల్లో మంచి వేతనంతో కూడిన ఉన్నత ఉద్యోగాలు ఇప్పిస్తామని చెబుతూ తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్నాటకు చెందిన వంద మంది నుంచి ఐదు లక్షల రూపాయలు మొదలుకుని అంత కన్నా ఎక్కువగానే వసూలు చేసి వారిని నిండా ముంచారు. వీరిని నమ్మిన కరీంనగర్‌కు చెందిన కమలాకర్ ఎనిమిది లక్షల రూపాయలు చెల్లించి మోసపోయాడు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు మొదట స్థానిక పోలీసులు కేసు నమోదు చేయగా ఆ తరువాత దీనిని సిఐడికి బదలాయించారు. ఈ కేసులో నిందితులు ఎ3గా వున్న గంటా సునీల్ కుమార్, ఎ12గా వున్న చీకటి నవ్యశ్రీలను సిఐడి అధికారులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

# అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి రూ.16 కోట్ల ఇంజక్షన్!

**కోల్‌కతా, నవంబరు 6:** అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారికి సరైన సమయంలో చికిత్స అందించి వైద్యులు ప్రాణం పోశారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన దిన్‌ముహమ్మద్ అనే చిన్నారి గత కొద్దికాలంగా స్పైనల్ మస్కులర్ అట్రోఫీ అనే అరుదైన జన్యువ్యాధితో బాధపడుతున్నాడు.

చిన్నారికి ఆరు నెలల వయస్సు ఉన్న ప్పుడే అతని చేతులు, కాళ్ల కదపలేకపోవడం తన తల్లి గమనించింది. తల ఎత్తడం, కూర్చో వడం కష్టంగా మారింది. దీంతో తల్లిదండ్రులు వైద్యులకు చూపించగా స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. అరుదైన ఈ వ్యాధికి రెండేళ్లు నిండకుండా కొన్ని రకాల ఔషధాలు వాడితేనే చికిత్సకు వీలవుతుందని కోల్‌కతా వైద్యులు సూచించారు. ఈ వ్యాధిని నయం చేయాలంటే నొవార్టిస్ ఫార్మా తయారు చేసిన రూ.16 కోట్లు ఖరీదైన జొల్జెన్‌స్మా ఇంజక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అయితే వారి వద్ద అంత డబ్బు లేకపోవడంతో దాతలు, ప్రభుత్వ సాయంతో తాజాగా బాలుడికి ఆ ఇంజక్షన్ ఇచ్చారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉన్నట్లు కోల్‌కతా వైద్యులు తెలిపారు. ఎస్ఎంఎ.. స్పైనల్ మస్క్యులార్ అట్రోఫీ ఇదొక నరాల వ్యాధి. ఇది ప్రపంచంలోనే అత్యంత అరుదైన వ్యాధి. కండరాలు బలహీనంగా ఉండటం, శరీరంలోని ఏదో ఒక అవయవంలో కదలికలు లేకపోవడం దీని ప్రధానలక్షణం. చికిత్స తీసుకోకుంటే అనారోగ్యం తీవ్రమై మంచానికే పరిమితమవ్వాల్సి ఉంటుంది. ఒక్కోసారి ప్రాణాలు కూడా దక్కవు. అయితే ఈ వ్యాధికి చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్నది.

# దేశవ్యాప్తంగా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు

## రైల్వే పెన్షనర్లకు గొప్ప వరం

## ప్రచార సామాగ్రిని విడుదల చేసిన పిఎఫ్ఎ వివేకానంద

**గుంతకల్లు రైల్వే,నవంబరు 6,ప్రభాతవార్త :** భారత రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దక్షిణ మధ్య రైల్వే, పెన్షన్, పెన్షనర్ల సంక్షేమ శాఖ(డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెన్షన్, పెన్షనర్లు వెల్ఫేర్) సహకారంతో తెలుగు రాష్ట్రాల రైల్వే జోన్‌లో ఈ నెల 1 నుండి 30వ తేదీ వరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 3.0ని నిర్వహిస్తున్నట్లు తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రధాన ఆర్థిక సలహాదారు యస్ వివేకానంద తెలిపారు. ఇందుకు సంబంధించి పించన్‌దారులకు అవగాహన కల్పించేందుకు నిమిత్తం దక్షిణ మధ్య రైల్వే రూపొందించిన సందేశాత్మక ప్రచార సామాగ్రిని పోస్టర్లు, బ్యానర్లను ఆయన తన సహచర అధికారులు పి కోటేశ్వర్‌రావు, డిసి దివాకర్‌లతో కలిసి బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యానర్లు, పోస్టర్లు పించన్‌దారుల సమాచారం కోసం బ్యాంకులు, పోస్టాఫీసులు, పెన్షనర్స్ అసోసియేషన్‌ల వద్ద ఇందుకు సంబంధించిన బ్యానర్లు, పోస్టర్లను ప్రదర్శిస్తున్నామన్నారు. పించనుదారులు తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్లను సక్రమంగా సమర్పించడానికి అనుకూలంగా కొంతమంది బ్యాంక్, పోస్ట్ ఆఫీస్ సిబ్బందిని కేటాయించడం ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ల సమర్పణను ప్రోత్సహించడానికి బా ్యంకులు, పోస్టాఫీసులకు లేఖల ద్వారా సూచనలను పంపామని తెలిపారు.



డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ప్రచార సామాగ్రిని విడుదల చేస్తున్న తెలుగు రాష్ట్రాల రైల్వే పిఎఫ్ఎ వివేకానంద

పెన్షనర్లు తమ పెన్షన్ పంపిణీ కార్యాలయాలకు పెన్షనర్లు వ్యక్తిగతంగా వెళ్లకుండానే లైవ్ సర్టిఫికేట్ ఆధార్, ఆధారిత బయోమెట్రిక్ ప్రమాణీకరణ ప్రక్రియ ద్వారా "ఫేస్ అథెంటిఫికేషన్" ద్వారా జీవిత ధృవీకరణ పత్రాన్ని సమర్పించవచ్చన్నారు.

# సెనెట్‌లోకి తొలిసారి ట్రాన్స్‌జెండర్



**వాషింగ్టన్, నవంబరు 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓ ట్రాన్స్‌జెండర్ చరిత్ర సృష్టించారు. సెనేట్‌కు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించారు. తొలిసారి అధికారికంగా సెనేట్‌లోకి అడుగుపెట్టనున్న ట్రాన్స్ జెండర్‌గా రికార్డులకెక్కారు. డెమోక్రటిక్ పార్టీ తరఫున డెలావర్ నుంచి సెనేట్‌కు పోటీ చేసిన సారా మెక్ బ్రైడ్ ఈ ఘనత సాధించారు. ఓటర్లు ఆమెకు పట్టం కట్టారు. మూడింట్ రెండొంతుల మంది ఓటర్లు ఆమెకే ఓటేశారు. ప్రత్యర్థి, రిపబ్లికన్ అభ్యర్థి జాన్ వాలెన్ 3పై ఆమె సునాయాస విజయాన్ని సాధించారు. సెనేటర్‌గా గెలిచిన తర్వాత సారా మెక్ బ్రైడ్ సోషల్ మీడియాలో స్పందించారు. పునరుత్పత్తి విషయంలో స్వేచ్ఛను పరిరక్షించేందుకు అమెరికా కట్టుబడి ఉంటుందనే విషయాన్ని డెలావర్ ఓటర్లు గట్టిగా చాటి చెప్పారు. అమెరికన్లుగా మనకందరికీ కావాల్సిన ప్రజాస్వామ్యం ఇదే అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా ఎన్నికల ప్రచారం సందర్భంగా తాను గెలిస్తే చైల్డ్‌కేర్‌కు సంబంధించిన ఖర్చులు అందుబాటులో ఉండేందుకు చర్యలు తీసుకుంటానని, ఉద్యోగస్తులకు పెయిడ్ ఫ్యామిలీ, మెడికల్ లీవ్ సౌకర్యం కల్పిస్తానని, హౌసింగ్, హెల్త్‌కేర్ విషయాల్లో మెరుగైన వసతులు కల్పిస్తానని సారా హామీ ఇచ్చారు. ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణకు పాటుపడతానని, సభలో వారి తరఫున గళం వినిపిస్తానని సారా మెక్ బ్రైడ్ తెలిపారు.

# ట్రంప్‌ను అభినందించని పుతిన్!

**వాషింగ్టన్, నవంబరు 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించినట్లు ప్రకటించుకున్న డొనాల్డ్ ట్రంప్‌కు ప్రపంచ దేశాల అధినేతలందరి నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అయితే రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ మాత్రం తమకు ట్రంప్‌ను అభినందించే ఆలోచనేమీ లేదంటూ కీలక వ్యాఖ్యలు చేసింది. ఉక్రెయిన్‌తో వైఖరి విషయంలో రష్యా, యుఎస్ మధ్య సంబంధాలు చాలా క్షీణించి ఉన్నాయి. ఈ ఎన్నికల్లో తాను ఎన్నికైతే ఉక్రెయిన్‌లో పోరాటాన్ని 24 గంటల్లో ముగిస్తానని ట్రంప్ ప్రకటించారు. ట్రంప్ గెలిస్తే ఇరుదేశాల మధ్య ఉద్రిక్తలను తగ్గించగలడు కానీ, అదే దేశం ఇప్పుడున్న పరిస్థితులకు మరింత ఆజ్యం కూడా పోయగలదు అని క్రెమ్లిన్ ప్రతినిధి ఒకరు అన్నారు. అయితే అమెరికా తమకు మిత్ర దేశమే అయినప్పటికీ ట్రంప్‌ను అభినందించాలనే విషయంలో పుతిన్ నిర్ణయం గురించి తనకు తెలియదని అతను తెలిపాడు. 2020 ఎన్నికల విజయంపై జో బైడెన్‌ను అభినందించిన చివరి నాయకులలో పుతిన్ ఒకరు, ఓటువేసిన ఆరు వారాల తర్వాత తన అభినందన సందేశాన్ని పంపారు.

# 'గడియారం' గుర్తుపై అజిత్ పవార్‌కు 'సుప్రీం' డెడ్‌లైన్

**ముంబయి, నవంబరు 6:** మహారాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి సుప్రీంకోర్టు డెడ్‌లైన్ ఇచ్చింది. ఎన్నికల్లో గడియారం గుర్తు వినియోగంపై క్లారిటీ ఇచ్చింది. అయితే ఈ వివాదం ఇంకా కోర్టు పరిశీలనలో ఉన్నట్లుగా 36 గంటల్లోగా డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించింది. అజిత్ పవార్ వర్గానికి గడియారం గుర్తును ఎన్నికల కమిషన్ కేటాయించడాన్ని శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపి, ఎస్పీ వర్గం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. గతంలో కోర్టుఇచ్చిన ఆదేశాలను అజిత్ పవార్ వర్గం ఉల్లంఘించిదని, వివాదంపై స్పష్టత ఇవ్వకుండా గడియారం గుర్తు వినియోగాన్ని కొనసాగిస్తున్నారని ఆరోపించింది. ఈ నేపథ్యంలో అజిత్ పవార్ వర్గానికి కొత్త ఎన్నికల గుర్తు కేటాయించాలని బుధవారం సుప్రీంకోర్టులో మళ్లీ వాదించింది. కాగా, న్యాయమూర్తులు దీపాంకర్ దత్తా, సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్‌తో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఇరు వర్గాల వాదనలు విన్నది.

అజిత్ పవార్ వర్గం తమ ఆదేశాలను పాటించలేదని బెంచ్ గుర్తించింది. ఈ నేపథ్యంలో ఆయన వర్గానికి డెడ్‌లైన్ విధించింది. గడియారం గుర్తు వివాదం ఇంకా సుప్రీంకోర్టు పరిశీలనలో ఉందంటూ 36 గంటల్లోగా డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించింది. మరాఠీ, హిందీ, ఇంగ్లీష్ వార్తాపత్రికల్లో పబ్లిక్ నోటీసులు జారీ చేసి కోర్టుకు చూపించాలని పేర్కొంది. గడియారం గుర్తును అజిత్ పవార్ వర్గం వినియోగించుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను నవంబర్ 13కు వాయిదా వేసింది. అయితే నవంబరు 20న ఒకే దశలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి.

# ఎల్ఎంవి లైసెన్స్‌తో రవాణా వాహనాన్ని నడపొచ్చు

## స్పష్టం చేసిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, నవంబరు 6:** లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ వివాదంపై సుప్రీంకోర్టు ఓ కీలక తీర్పు వెలువరించింది. ఎల్ఎంవి లైసెన్స్ ఉన్నవారు రవాణా వాహనాన్ని కూడా నడపొచ్చని దానికి మరో లైసెన్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. వ్యాపారం చేసుకునే వ్యక్తులు, ఆటోలు, క్యాబ్‌లు నడిపే వారు ఎల్ఎంవి లైసెన్స్‌తో 7,500 కిలోల కంటే తక్కువ బరువున్న కమర్షియల్ వాహనాలను నడపొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం వెల్లడించింది. 2017 ముకుంద్ దేవాంగన్ వర్సెస్ ఓరియంటెల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కేసులో త్రిసభ్య ధర్మాసనం 7500 కిలోల గరిష్ట బరువుకు మించని రవాణా వాహనాన్ని తేలికపాటి వాహనం పరిధి నుంచి మినహాయించవద్దని తీర్పునిచ్చింది. అయితే దానికి అనుమతిస్తే ఎల్ఎంవి లైసెన్స్ ఉన్న వ్యక్తి బస్సు, ట్రక్కు లేదా రోడ్ రోలర్‌ను కూడా నడపడానికి వీలు కల్పిస్తుందని, దీనివల్ల పౌరుల జీవితాలు ప్రమాదంలో పడతాయని పేర్కొంది. నష్టపరిహారం చెల్లించడానికి బీమా కంపెనీలపై భారం పెరిగే అవకాశం ఉందని భావించిన ఇన్సూరెన్స్ కంపెనీలు త్రిసభ్య ధర్మాసనం తీర్పును సవాలు చేస్తూ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునే పూర్తిగా సమర్థిస్తూ ఇన్సూరెన్స్ కంపెనీలు వేసిన పిటిషన్లను కొట్టేసింది. మోటారు వాహనాల చట్టం కింద పేర్కొన్న అదనపు శిక్షణ, అర్హత ప్రమాణాలు 7,500 కిలోల కంటే తక్కువ బరువును రవాణా చేసే వాహ నాలను నడపాలనుకునే వ్యక్తులకు వర్తిస్తాయని పేర్కొంది. ఇది డ్రైవర్ల జీవనోపాధికి సంబం ధించిన సమస్య కాబట్టి చట్టానికి సవరణలు తీసుకువచ్చి వారికి ఒక మార్గాన్ని చూపాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ సవరణలు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ వద్ద పెండింగ్‌లోఉన్నాయని అటార్నీజనరల్ ఆర్.వెంకట రమణి న్యాయస్థానానికి తెలియజేశారు. సరైన సమయంలో వాటిని నోటిపై చేస్తామన్నారు.

# మేనిఫెస్టో విడుదల చేసిన ఎన్సీపి

**ముంబయి, నవంబరు 6:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అజిత్ పవార్ సారథ్యంలోని ఎన్సీపి మేనిఫెస్టో విడుదల చేసింది. బారామతిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే కొత్త మహారాష్ట్ర విజన్‌ను అందచేస్తామని అజిత్ పవార్ చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, వ్యవసాయ సదుపాయాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సునీల్ తట్కరే ముంబయిలో, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్ గోండియాలో మేనిఫెస్టోను విడివిడిగా ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 2.5 మిలియన్ల ఉద్యోగాల కల్పన, లడ్కీ బహిన్ పథకం నెలవారీ సాయం రూ.1,500 నుంచి రూ.2,100కు పెంపు, వరి రైతులకు హెక్టార్‌కు 25 వేల బోనస్, వృద్ధాప్య పింఛను రూ.1,500 నుంచి రూ.2,100కు పెంపు, షెట్కారీ సన్మాన్ నిధి పథకం ద్వారా రైతులకు ఏడాదికి రూ.15,000, గ్రామీణ ప్రాంతాల్లో 45,000 'పనంద్' రోడ్ల నిర్మాణం, అంగన్‌వాడీలు, ఆశావర్కర్‌లకు రూ.15,000 నెలవారీ జీతం, సౌర, పునరుత్పాదక ఇంధనానికి ప్రాధాన్యత, విద్యుత్తు బిల్లుల్లో 30 శాతం తగ్గింపు, 288 మంది శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. నవంబర్ 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ప్రస్తుతం బిజెపి, శివసేన, ఎన్సీపిలతో కూడిన మహాయుతి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించి మళ్లీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్, ఎన్సీపి, శివసేనలతో కూడిన ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి ప్రయత్నిస్తోంది.



# 370 అధికరణం పునరుద్ధరణపై జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో తీర్మానం ఆమోదం



**శ్రీనగర్, నవంబరు 6:** జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను పునరుద్ధరించేందుకు ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కేంద్రం చర్చలు జరపాలని కోరుతూ జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని బుధవారం ఆమోదించింది. విపక్ష బిజెపి సభ్యుల తీవ్ర వ్యతిరేకత, సభలో గందరగోళంమధ్య ఎలాంటిచర్చ లేకుండా మూజువాణి ఓటుతో తీర్మానం ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఉపముఖ్యమంత్రి సురిందర్ కుమార్ చౌదరి ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం ఉపముఖ్యమంత్రి చౌదరి మీడియాతో మాట్లాడుతూ, 2019లో జమ్మూకశ్మీర్ నుంచి ఊడలాక్కున్న ప్రత్యేక ప్రతిపత్తి గురించే తాము మాట్లాడుతున్నామని, బిజెపికి నార్కో టెస్ట్ జరిపితే వాళ్లు కూడా ఇదేమాట అంటారని ఆ పార్టీపై మండిపడ్డారు. జమ్మూకశ్మీర్‌లో బయట నుంచి వచ్చిన వారు ఆస్తులు కొనుగోలు చేస్తుండటంతో కేంద్ర పాలిత ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. బయట నుంచి వచ్చిన వారు ఉద్యోగాలు పొందుతున్నారని చెప్పారు. జమ్మూకశ్మీర్ ప్రజల భవిష్యత్తును పరిరక్షించేందుకు తాము ఈ తీర్మానం ప్రవేశపెట్టినట్లు చెప్పారు. బీహార్, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని బిజెపి ప్రామిస్‌చేసింది. వాళ్లు రాముడి పేరు తెచ్చారు. వాళ్లకు మేము చెప్పదలచుకున్నది ఒకటే. ప్రతి ఒక్కరికి హక్కులు ఉంటాయి. జమ్మూకశ్మీర్‌కు స్పెషల్ స్టేటస్ కావాలి. లెఫ్టినెంట్ గవర్నర్ హయాంలో రాజౌరి, చినాబ్ వ్యాలీ, కథువా, సాంబలో ఉగ్రవాదాన్ని తుడిచి పెట్టారా? అని చౌదరి ప్రశ్నించారు. జమ్మూకాశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను తొలగించడం ఏకపక్షమని జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానం పేర్కొంది. జమ్మూకశ్మీర్ ప్రజల గుర్తింపు, సంస్కృత, హక్కుల పరిరక్షణకు రాజ్యాంగపరమైన హామీలను ప్రత్యేక ప్రతిపత్తి కల్పించింది. దీని ప్రాధాన్యతను మరోసారి లెజిస్లేటివ్ అసెంబ్లీ బలంగా చాటుతోంది.

జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేకప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను ఏకపక్షంగా తొలగించడంపై ఆందోళన వ్యక్తంచేస్తోంది అని ఈతీర్మానం పేర్కొంది. కాగా, ఈ తీర్మానాన్ని బిజెపి విపక్ష నేత సునీల్ శర్మ సహా ఆ పార్టీ సభ్యులు వ్యతిరేకించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని సునీల్ శర్మ అన్నారు.

లెఫ్టినెంట్ గవర్నర్ ప్రసంగంపై చర్చఅని తమకు చెప్పి సభలో ఈ తీర్మానం ప్రవేశ పెట్టడం ఏమిటని నిలదీశారు. విపక్ష సభ్యులు మాట్లాడటానికి ముందుకు రాకపోతే ఓటింగ్‌కు పెడతానని స్పీకర్ పేర్కొనడం, విపక్ష సభ్యులు వెనక్కి తగ్గకపోవడంతో మూజువాణి ఓటుకు స్పీకర్ ఆదేశించారు. 2019లో నరేంద్ర మోడీ ప్రభుత్వం 370వ అధికరణను రద్దుచేసి, జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది.

## డిసెంబర్ మొదట వారం నుంచి ధాన్యం కొనుగోలు

ఆనందపురం, నవంబర్, 06, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డిసెంబర్ మొదట వారం నుంచి ధాన్యం కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని భీమిలి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుడు బి.విజయ ప్రసాద్ చెప్పారు. ఆనందపురం మండలంలోని బోని, జగన్నాధపురం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు నుంచి సేకరించే కామన్ రకం ధాన్యానికి క్వింటాకు రూ.2300లు, గ్రేడ్ ఏ రకం ధాన్యానికి రూ.2320లు చొప్పున చెల్లిస్తామని తెలియజేశారు. అదే విదంగా రాగులకు క్వింటా ఒక్కంటికి రూ.4290 లుగా ధర నిర్ణయించడం వలన రెండో పంటగా వరికి బదులుగా రాగి పంటను వేసుకోవడం వలన రైతులకు ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు చదువులు సుబ్రమణ్యం మాట్లాడుతూ రెండో పంటగా మేలైన నువ్వు రకాలను వేసుకోవడం ద్వారా అధిక దిగుబడులను పొందవచ్చునని వివరించారు. వ్యవసాయ అధికారిని సంధ్య రత్న ప్రభ మాట్లాడుతూ రాగి పంటను వెదజల్లడం కన్నా నాటే పద్దతిలో వేసుకోవడం వలన ఎకరానికి అదనంగా 5 నుంచి 8 క్వింటాళ్ళ దిగుబడి పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోని, చందక అగ్రికల్చర్ అసిస్టెంట్ లు జి. దిలీప్ చక్రవర్తి, మాధురి రైతులు పాల్గొన్నారు.

## సొంట్యాంలో ఉమ్మడి జిల్లాస్థాయి ఘూట్కా పోటీలు



ఆనందపురం, నవంబర్, 06, ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలంలోని సొంట్యాంలో ఉన్న శ్రీ వెంకట్ విద్యాపీఠ్ పాఠశాలలో బుధవారం ఉమ్మడి విశాఖ జిల్లాలోని అండర్-17, అండర్ -19 బాల బాలికలకు జిల్లా స్థాయి ఘట్కా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అండర్ -17 అండర్ -19 విభాగాలలో శ్రీ వెంకట్ విద్యా పీఠ్ నుండి 12 మంది బాలికలు, 8 మంది బాలురు, శ్రీ వెంకటేశ్వర స్కూల్ నుంచి 8 మంది బాలురు, సొంట్యాంలో హైస్కూల్ నుంచి నలుగురు బాలికలు , ఆకాష్ కాలేజ్ నుంచి ఇద్దరు బాలురు చొప్పున మొత్తం 32 మంది బాల బాలికలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారు ఈ నెల 9, 10 వ తేదీలలో చిత్తూరు జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి ఘట్కా పోటీలలో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమం లో శ్రీ వెంకట్ విద్యా పీఠ్ చైర్మన్ శ్రీ రొంగలి వెంకటేశ్వర రావు, ఇన్ వెంటివ్ ప్రైమ్ అకాడమీ ఘట్కా కోచ్ లెంక అప్పల రాము, శ్రీ వెంకట్ విద్యా పీఠ్ కరెస్పాండెంట్ పద్మ ప్రిన్సిపాల్ సత్యవేణి పాల్గొన్నారు.

## వ్యర్థాలతో చెరువు నీరు కలుషితం

ఆనందపురం, నవంబర్, 06, ప్రభాతవార్త



పందలపాక లో ఉన్న బెటాలియన్ క్వార్టర్స్ సిబ్బంది వినియోగించే ఆహార వ్యర్థాలను చెరువులో వేయడం వలన మీరు కలుషి త మవుతోందని జగన్నాథ పురం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు నీటిని చేవిస్తున్న పశువులు రోగాలు బారిన పడుతున్నాయని వాపోతున్నారు. నీరు కలుషితమై దుర్గంధం వ్యాపించడం వలన స్థానికులు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే పల్లా చొరవతో 65వ వార్డు అభివృద్ధికి చర్యలు

### -కార్పొరేటర్ బొడ్డు నరసింహం పాత్రుడు

గాజువాక, నవంబర్, 06, ప్రభాతవార్త



జీవీఎంసీ 65వ వార్డు,భానోజితోట రోడ్ నంబర్-7 నుంచి వాంబే కోలనీకి వెళ్లే రోడ్డును వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు స్థానిక కూటమి నేతలతో కలిసి పరిశీలించారు.రోడ్డు నిర్మాణం జరగనున్న నేపథ్యంలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ,కాలువలపై కట్టడాలను పరిశీలించారు.రోడ్డు నిర్మాణానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్డుతో పాటు కాలువల నిర్మాణం జరిగితే అన్ని కోలనీలు అభివృద్ధి దిశగా ముందుకు వెళతాయని ఇందుకోసం ప్రజలతో మమేకమై పరిష్కార మార్గం చూపుతున్నట్లు తెలిపారు.తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు,శాసన సభ్యుడు పల్లా శ్రీనివాసరావు సహకారంతో వార్డులో పెండింగ్ పనులన్నింటినీ దశల వారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఇప్పటికే ఇండోర్ స్టేడియం,ఈత కొలను పూర్తి స్థాయిలో రూపుదిద్దుకున్నాయని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు పార్టీ అధ్యక్షుడు రట్టి నాగు, కర్రి కృష్ణ,కాకి స్వరూపా రాణి,సింగంపల్లి దేముడు, నాగేశ్వరరావు, చిన్నా, ఉమా, వెంకటరావు, రాధాకృష్ణ, కంబాల తాతారావు, శ్రీలక్ష్మి,గురుమూర్తి, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తస్మాత్ జాగ్రత్త.. లంచం ఇవ్వొద్దు

గాజువాక, నవంబర్, 06, ప్రభాతవార్త



పారిశుద్ధ్యం కార్మికుల జీతం నుంచి కట్ చేసిన ఇన్ కం టాక్స్ సొమ్ము కోసం కమీషన్ ఎవ్వరకు ఇవ్వొద్దు అని జి వి ఎం సి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సి ఐ టి యు గాజువాక జోన్ కమిటీ విజ్ఞప్తి చేసింది. బుధవారం జీవీఎంసీ 70 వ వార్డు పాత గాజువాక 38 బస్ స్టాప్ వద్ద వున్న పారిశుద్ధ్యం కార్మికులకు మధ్యాహ్నం 66,67వ వార్డు కాంట్రాక్ట్/బిట్ సోర్సింగ్ పారిశుద్ధ్యం ఉద్యోగులకు తెలియజేశారు. అనంతరం సిఐటియు విగనగద్లవా ఆఫీస్ నందు జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జోన్ -6 కమిటీ ఆఫీస్ బేరర్స్ సమావేశంలో గొలగాని అప్పారావు జనరల్ సెక్రెటరీ పాల్గొని మాట్లాడుతూ, జీవీఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉరుకూటి ఏ రాజు ఇచ్చిన సమాచారం గాజువాక జోన్ ముఖ్య కార్యకర్తలకు తెలియజేశారు. జీవీఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మాత్రమే ఇన్ కం టాక్స్ క్లైమ్ చేసి కార్మికుల సంక్షేమము కోసం కృషి మన యూనియన్ మాత్రమే చేసింది అని అన్నారు. కొన్ని జోనల్లో కొంతమంది దళారులు అమాయకులైన పారిశుద్ధ్య కార్మికులను మాయ చేసి సెక్షన్ కమిషన్ 100 నుంచి 500 వరకు దండుకునే పని చేస్తున్నారు. కార్మికులందరూ తస్మాత్ జాగ్రత్త ఎవరికి లంచం ఇవ్వొద్దు అని హెచ్చరించారు. నక్క నాగరాజు, చిన్నా రావు, మీనాక్షి, రాజు, పెంటారావు, తదితరులు కార్మికులకు సమాచారం తెలియజేశారు.

## ఆటోలో ప్రయాణిస్తుండగా నగలు చోరీ

విశాఖ క్రైం, నవంబర్, 06, ప్రభాతవార్త

ఆటోలో ప్రయాణిస్తున్న ఓ మహిళ సూట్ కేసులో నగలు చోరీ అయ్యాయి.. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసారు. పోలీసుల సమాచారం మేరకు మల్కాపురం కు చెందిన రాంలక్ష్మి(64) అనే మహిళ ఈ నెల 4వ తేదీ సాయంత్రం పిఎం పాలెం క్రికెట్ స్టేడియం ఎదురుగా ఉన్న తన కొడుకు ఇంటికి వచ్చింది. మల్కాపురం వద్ద ఆటో ఎక్కి పాత గాజువాక వద్ద దిగి మళ్లీ బస్సులో పీఎం పాలెం స్టేడియం జంక్షన్లో దిగింది. తర్వాత కొడుకు ఇంటికి వెళ్లి సూట్ కేసు తెరిచి చూసుకొనే సరికి పన్నెండున్నర తులాల బంగారు నగలు పోయినట్లు గుర్తించారు. తర్వాత ఆభరణాల కోసం ఇంట్లో వెతికినా కనపడలేదు .. ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు నగలు దొంగతనం జరిగినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసారు. పిఎంపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మా ఊరికి దారి చూపండి..!

## అధికారులకు పెద్దిపాలెం గ్రామస్తుల వేడుకోలు

ఆనందపురం, నవంబర్, 06, ప్రభాతవార్త



జాతీయ రహదారి నిర్మిస్తున్నారంటే ఆ గ్రామ ప్రజలు సంతోషంగా తమ భూములను ప్రభుత్వానికి అప్పగించారు. జాతీయ రహదారి నుంచి ఇళ్లకు, పొలాలకు చేరుకోవడానికి ఎటువంటి ఆటంకం లేకుండా రహదారిని నిర్మిస్తామని తెలపడంతో తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని సంతోషపడ్డారు. కానీ అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా నిర్మాణ పనులు చేపట్టడంతో గ్రామస్తులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారు ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమత మవుతున్నారు. ఇది ఆనందపురం మండలంలోని పెద్దిపాలెం గ్రామస్తుల ఆవేదన. జాతీయ రహదారిని నిర్మాణంలో భాగంగా పెద్దిపాలెం గ్రామానికి ఆనుకొని సర్వీసు రోడ్డుని నిర్మించి పెద్ద సిమెంట్ కాలువను ఏర్పాటు చేశారు. అయితే మొదట్లో రోడ్డు కంటే కాలువ ఎత్తుని తగ్గిస్తేనే తమ గ్రామానికి, పొలాలకు ప్రవేశించడానికి అవకాశం ఉంటుందని గ్రామస్తులు కోరగా అధికారులు అందుకు సమ్మతించారు. కానీ సర్వీసు రోడ్డు కంటే అడుగు ఎత్తులో కాలువను నిర్మించి పలకలను వేయడంతో సర్వీసు రోడ్డు నుంచి ఇళ్లకు, పొలాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఈ విషయమై అధికారులకు ఎన్నిమార్లు చెప్పినా పట్టించుకోలేదు. దీంతో గ్రామస్తులు బుధవారం కాలువ ఎత్తును తగ్గించి మార్గం చేసుకోవడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. ఈలోగా అధికారులు అక్కడికి చేరుకొని చేసిన పనులను కూలదోసి గ్రామస్తులతో వాగ్వాదానికి దిగారు. దీంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి తమకు దారి లేకుండా చేశారని మండిపడ్డారు. తమకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంలో అధికారులు చొరవ తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## ఎస్ఎస్ ఫిట్నెస్ వరల్డ్ జిమ్‌ను సీజ్ చేసిన జీవీఎంసీ అధికారులు



గాజువాక, నవంబర్, 06, ప్రభాతవార్త

ట్రేడ్ లైసెన్సులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కట్టాలని బకాయిలు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏ.ఎం.హెచ్.ఓ కిరణ్ కుమార్ తెలిపారు. గాజువాక వంటిల్లు దరి 60 ఫీట్ రోడ్డు లో ఉన్న ఎస్ ఎస్ ఫిట్నెస్ వరల్డ్ జిమ్ ను బుధవారం జీవీఎంసీ ఏ.ఎం.హెచ్.ఓ కిరణ్ కుమార్ సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండేళ్లగా ట్రేడ్ లైసెన్స్ జీవీఎంసీ బకాయి ఉన్నారని ఈ క్రమంలో గాజువాక పోలీసుల సహకారంతో జిమ్ ను సీజ్ చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరూ జీవీఎంసీకి తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలని బకాయి ఉంటే ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఎస్.ఎస్ రామరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ నగేష్ జీవీఎంసీ సిబ్బంది, గాజువాక పోలీసులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ రాధాకృష్ణ మహోత్సవ వేడుకలు

విశాఖపట్నం, నవంబర్, 06, ప్రభాతవార్త




విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన కార్తీక పౌర్ణమి మహా పర్వదినాన సాగరతీరంలోని గోకుల్ పార్క్ వద్ద శ్రీ రాధాకృష్ణ మహోత్సవ వేడుకలు పాలు పెరుగు యాదు మేళ అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు యాదవ్ తెలియజేశారు. బుధవారం బీచ్ రోడ్ లోని శ్రీ రాధాకృష్ణ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ సముద్ర తీరంలోని శ్రీరంగపురం లో గత 55 సంవత్సరాలుగా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాధాకృష్ణ ఆలయ ప్రాంగణంలో కార్తీక పౌర్ణమి రోజు పాలు పెరుగు యధుమేళ రాధాకృష్ణ మహోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారని అదేవిధంగా యాదవ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పల్లా సింహాచలం గారు. శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాసరావు మీరు గొల్ల గాని హరి వెంకట కుమారి ఆదేశాల మేరకు ఈ ఏడాది కూడా వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు కార్తీక పౌర్ణమి రోజు ఉదయం నుండి అర్ధరాత్రి వరకు పాలు పెరుగు వెన్న మొదలున్నవి సముద్రంలో స్వామి వారికి సమర్పించుకొని ప్రత్యేక పూజలు సముద్ర స్నానానికి ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు.. అయితే ఇటీవల అక్రమాన్ని వెంకటరావు వంటి వ్యక్తులు ఈ ఈ వేడుకలను ఉత్సవ కార్యక్రమాలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు... అక్రమాన్ని గతంలో భీమిలి సముద్ర తీరాన నిర్వహించుకునే వారనీ తెలిపారు విశాఖ తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన యాదవ సమాజం ఐక్యతతో ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందే దుకు శ్రీరంగపురంలోఅత్యంత ఘనంగా నిర్వహి ఇస్తున్నామని కానీ ఈ వేడుకలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని. అటువంటి ప్రయత్నాలు మానుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బొట్టా వెంకటరమణ. పక్కుర్తి చిన్నారావు.. ఓమ్మి విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన కార్తీక పౌర్ణమి మహా పర్వదినాన సాగరతీరంలోని గోకుల్ పార్క్ వద్ద శ్రీ రాధాకృష్ణ మహోత్సవ వేడుకలు పాలు పెరుగు యాదు మేళ అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు యాదవ్ తెలియజేశారు. బుధవారం బీచ్ రోడ్ లోని శ్రీ రాధాకృష్ణ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ సముద్ర తీరంలోని శ్రీరంగపురం లో గత 55 సంవత్సరాలుగా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాధాకృష్ణ ఆలయ ప్రాంగణంలో కార్తీక పౌర్ణమి రోజు పాలు పెరుగు యధుమేళ రాధాకృష్ణ మహోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారని అదేవిధంగా యాదవ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పల్లా సింహాచలం గారు. శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాసరావు మేయరు గొల్ల గాని హరి వెంకట కుమారి ఆదేశాల మేరకు ఈ ఏడాది కూడా వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు కార్తీక పౌర్ణమి రోజు ఉదయం నుండి అర్ధరాత్రి వరకు పాలు పెరుగు వెన్న మొదలున్నవి సముద్రంలో స్వామి వారికి సమర్పించుకొని ప్రత్యేక పూజలు సముద్ర స్నానానికి ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు.. అయితే ఇటీవల అక్రమాన్ని వెంకటరావు వంటి వ్యక్తులు ఈ ఈ వేడుకలను ఉత్సవ కార్యక్రమాలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు... అక్రమాన్ని గతంలో భీమిలి సముద్ర తీరాన నిర్వహించుకునే వారనీ తెలిపారు విశాఖ తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన యాదవ సమాజం ఐక్యతతో ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందే దుకు శ్రీరంగపురంలోఅత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని కానీ ఈ వేడుకలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని. అటువంటి ప్రయత్నాలు మానుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బొట్టా వెంకటరమణ. పక్కుర్తి చిన్నారావు.. ఓమ్మి అప్పారావు. బోట్టా పరదేశి యాదవ్. సారిపల్లి మహేష్ .పల్లా రమేష్ .గొల్ల గాని రవీశ్వరరావు. పల్లా బాబి తదితరులు పాల్గొన్నారు.

## నేడు అనకాపల్లి పరిసర ప్రాంతాలకు తాగునీటికీ అంతరాయం

విశాఖపట్నం, నవంబర్, 06, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్ 7 అనకాపల్లి పరిధిలో తుంపాల పంప్ హౌస్ నుండి అనకాపల్లి లో వివిధ ప్రాంతాలకు వెళ్లే పైపులైను లీక్ అయినందున నేడు అనకాపల్లి ప్రాంతాలలో ప్రజలకు తాగునీటికి అంతరాయం కలుగుతుందని నీటి సరఫరా విభాగం కార్య నిర్వాహక ఇంజనీరుమురళీకృష్ణ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. అనకాపల్లి పరిధిలోని ఉన్న 6 రిజర్వాయర్లకు మంచినీరు అందించే ప్రధాన పంపి లైన్ 6 ఎమ్.ఎమ్ సైజు గల పి ఎస్ పి పైపులైను లీక్ అయినందున దానిని మరమ్మత్తులు చేయు నిమిత్తం నేడు అనగా నవంబర్ 7వ తేదీ గురువారం అనకాపల్లి పరిసర ప్రాంతాలకు తాగునీరు సరఫరా నిలిపివేయబడునని కార్యనిర్వాహక ఇంజనీరు తెలిపారు. కావున తాగునీటి సరఫరాకు కలుగు అంతరాయానికి చింతిస్తూ జీవీఎంసీ కమిషనర్ తరఫున నగర ప్రజలు సహకరించవలసిందిగా కోరడమైనది. తాగునీరు అంతరాయమునకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా అవసరమగు ప్రాంతాలకు నీటి సరఫరా చేయబడునని కార్యనిర్వాహక ఇంజనీరు తెలిపారు. నవంబర్ 8 శుక్రవారం యధావిధిగా నీటి సరఫరాను పునరుద్దరించి సరఫరా చేయబడినని ఆయన తెలిపారు

## రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

మధురవాడ, నవంబర్, 06, ప్రభాతవార్త

శుక్రవారం ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు 33/11 కెవి చినముషిడివాడ సబ్‌స్టేషన్ పరిధికి సంబందించిన 11 కెవి గొల్లవిల్లి వాణిపాలెం , నిర్వహణ మరియు చెట్ల కొమ్మల నరికివేత సదర్భంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విశాఖపట్నం ఆరరేషన్ జోన్ 3 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. గొల్లవిల్లివాణిపాలెం, LIC కాలనీ, భవాని నగర్, పాపయ్యారాజుపాలెం పాత ఊరు, శివ గాయత్రి నగర్, RTC LAYOUT, BC కాలనీ, సాయిసొదా నగర్ ఫేస్. 1&2, సూర్య నగర్.. ఏరియాలు, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, ప్రజలు సహకరించాలని కోరారు.

## నగరంలో వ్యాపారస్తులకు ఓఎన్డీఎస్ లాభదాయక వ్యాపార వేదిక

### - జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్.

విశాఖపట్నం, నవంబర్, 06, ప్రభాతవార్త





కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న ఓ.ఎన్.డి.సి ( ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్) నగరంలో గల చిన్న చిన్న వ్యాపారస్తులకు, ఉత్పత్తి దారులకు, ఎస్ హెచ్ జి మహిళ వ్యాపారులకు ఒక మంచి లాభదాయక వ్యాపార వేదిక అని పేర్కొన్నారు. బుధవారం ఆయన నగరంలో గల చిన్న చిన్న వ్యాపారస్తులు, ఎస్ హెచ్ జి మహిళ వ్యాపారస్తులు తో ఓఎన్డిఎస్ ఆన్లైన్ వ్యాపార వేదిక వినియోగంపై జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సమీక్షలో కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అత్యధికంగా మార్కెట్ షేర్ జరగాలని దృఢ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో గల వ్యాపారస్తులు ఓఎన్డిసి ఆన్లైన్ వ్యాపార వేదిక ను వినియోగించి ఆర్థిక లాభం చేకూర్చుకోవాలని తద్వారా కొనుగోలుదారులకు సులభంగా వస్తువులను నిర్ణీత సమయంలో చేకూర్చే రీతిగా ఈ ఓ ఎన్ డి సి వేదిక రూపొందించడం అయినదని కమిషనర్ తెలిపారు. ఓఎన్డిఎస్ ఆన్లైన్ వ్యాపార వేదిక దేశంలోనే మొట్టమొదటి ఓపెన్ నెట్వర్క్ మార్కెట్ ప్లేస్ గా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఓఎన్డిఎస్ కనెక్టెడ్ మార్కెట్ ప్లేస్ అని, ఇది వ్యాపారస్తులకు, కొనుగోలుదారులకు ఒక సులభతరమైన లాభదాయకమైన వ్యాపార వేదిక అని కమిషనర్ తెలిపారు. ప్రస్తుత రోజుల్లో ఆన్లైన్ ద్వారా ప్రతి ఒక్కరు వస్తువులను కొనుగోలు చేస్తున్నారని, ఆయా ఆన్లైన్ వ్యాపార యాప్ లలో వస్తువుల కొనుగోలుపై ఎక్కువ కమిషన్ తో కూడుకున్న వ్యాపారాలు జరుగుతున్నాయని, అలాకాకుండా కొనుగోలుదారులకు వీలుగా చిన్న వ్యాపారస్తులకు తక్కువ కమిషన్ తో, పర్యావరణహితమైన ప్యాకేజీలతో ఈ ఓ ఎన్ డి సి వ్యాపార వేదికలో వ్యాపారస్తులు సులభంగా లాభదాయక వ్యాపారాన్ని చేసుకోవచ్చునని, తద్వారా ఆర్థికంగా వ్యాపారస్తులు, ఉత్పత్తిదారులు, ఎస్ హెచ్ జి మహిళ వ్యాపారస్తులు బలోపేతం అవుతారని కమిషనర్ తెలిపారు. ఈ ఓ ఎన్ డి సి లో వ్యాపార వస్తువులు సులభంగా మొబైల్ ఫోన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఇప్పటికే మెప్మా సాంకేతిక సహకారంతో ఎస్.హెచ్.జి మహిళలు ఉత్పత్తి చేసిన 185 రకాల వస్తువలను ఈ ఓ ఎన్ డి సి లో అప్లోడ్ చేయడం ద్వారా వ్యాపారం జరిగిందన్నారు. ఇందులో సులభంగా వస్తువులు రిటన్ పాలసీ విధానం బాగుందని, వెంటనే వ్యాపారస్తులు ఓ ఎన్ డి సి లో రిజిస్టర్ అయి వ్యాపారాన్ని కొనసాగిస్తూ ఆర్థిక లాభం పొందాలని కమిషనర్ తెలిపారు. ఈ ఓ ఎన్ డి సి వ్యాపార వేదికలో మిగిలిన ప్రైవేట్ ఆన్లైన్ వ్యాపార ఆప్ లు కూడా ప్రదర్శితమవుతుండడం వలన వస్తువుల ధరల వ్యత్యాసాన్ని కొనుగోలుదారులు గ్రహించవచ్చునన్నారు. తద్వారా ఆన్లైన్ వ్యాపారంలో జరుగుతున్న మోసాలకు గురికాకుండా జాగ్రత్త పడవచ్చునన్నారు. ఈ ఓ ఎన్ డి సి వ్యాపారం వేదిక కోసం ఆర్పీలు , ఎస్ హెచ్ జి లు ఇంటింటా ప్రచారం చేయాలని సూచించారు. ఈ వ్యాపార వేదిక లో సందేహాలను నివృత్తి చేసుకునేందుకు గాను జీవీఎంసీ మెప్మా యంత్రాంగం అందుబాటులో ఉంటుందని, ఈ విషయమై ఓఎండిసి సాంకేతిక సహాయకులు బాలశేఖర్ ను 6305875089 మొబైల్ ఫోన్ నెంబర్లో కార్యాలయ పని దినాల్లో సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని కమిషనర్ హాజరైన వ్యాపారస్తులకు తెలిపారుఅనంతరం మెప్మా ప్రధాన కార్యాలయం నుంచి ఎన్ ఎన్ ఆర్ శ్రీనివాస్ మరియు బ్లెస్సి వీడియో ద్వారా పాల్గొని ఓఎన్డీసీ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని మై స్టోర్ నుంచి వీడియో ద్వారా పాల్గొని ఓ ఎన్ డి సి లో ఎలా రిజిస్టర్ చేసుకోవాలి, ఏ విధంగా ఉత్పత్తులను అప్లోడ్ చేసుకోవాలి అనే దానిపై ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది.అనంతరం ఋషికొండ లో సీ షెల్ వ్యాపారం చేస్తున్న హేమలత అనే మహిళ మాట్లాడుతూ సీ షెల్స్ తో వివిధ రకాలైన వస్తువులను తయారు చేసి ఆన్లైన్లో అమ్మకాలు జరుపుతున్నానని తద్వారా ఆర్థిక లాభం చేకూరుతుందని కమిషనర్ కు తెలిపారు.అనంతరం అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, పిడి- యు సి డి పీఎం.సత్యవేణి మాట్లాడుతూ ఓఎన్డిసి వ్యాపార వేదికకు జీవీఎంసీ మెప్మా సహాయ సహకారాల అందిస్తుందని పూర్వం వ్యాపారానికి ఇప్పుడు వ్యాపారానికి చాలా వ్యత్యాసం ఉందని ఆ విధంగా ఓఎండిసి వ్యాపారస్తులకు చాలా ఉపయోగకరంగా, లాభదాయకంగా ఉంటుందని, ఇప్పటికే 25 కేటగిరీల వ్యాపారస్తులను నగరంలో గుర్తించడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యు సి డి ప్రాజెక్ట్ అధికారి డి లక్ష్మి, బి రమణమ్మ, డిపిఓ లు ఎంవిడి ఫణి రామ్, కే. కనకమహాలక్ష్మి, ఎస్ ఎస్ జి లు , వివిధ రకాల వ్యాపారస్తులు, వ్యాపార యూనియన్ల ప్రతినిధులు, బాంబర్ ఆఫె కామర్స్ ప్రతినిధులు, ఎపిడి లు, తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ చారిత్రకమైన విజయం కార్యకర్తలదే

### రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా

గాజువాక, నవంబర్, 06, ప్రభాతవార్త

వై.సి.పి. ప్రభుత్వం చేసిన అరాచకాలపై అలుపెరగని పోరాటాలు చేసి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర వహించిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు , జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు అభినందనీయులని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే శ్రీనివాసరావు అన్నారు. పార్టీ ప్రతిష్టకు లోకేష్ సారధ్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారని పార్టీకి కార్యకర్తలు, వారి యోగక్షేమాలు ముఖ్యమని, పార్టీ అధినేత భావించారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివా సరావు కార్యకర్తల ఆత్మీయ సమా వేశంలో అన్నారు. గాజువాక తెదేపా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ చట్టి గోపి, పోర్టు అధ్యక్షుడు శంకర్రావు ప్రత్యేక కార్యదర్శి శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకుడు బోద్దేటి రమణ, బండారు అప్పారావు,చట్టి వెంకటరమణ తదితరులు పాల్గోన్నారు .సుమారుగా 4000 సభ్యత్వాలు నమోదు చేయిం చాలని సమావేశంలో నాయకులు తీర్మానించారు.

## గతానికి నేటికీ మధ్య వారదులే వృద్ధులు

### వృద్ధులకు సమాజంలో గుర్తింపు, గౌరవం కల్పించాలి

### యువతరం ఈ బాధ్యతను స్వీకరించాలి - ఆత్మగౌరవంతో కూడిన వృద్ధాప్యం అవసరం

విశాఖపట్నం, నవంబర్, 06, ప్రభాతవార్త





సమాజంలో వృద్ధుల ఆవశ్యకతను ప్రాధాన్యతను గుర్తించడం ఎంతో అవసరమని హెరిటేజ్ ఫౌండేషన్ ఇండియా చైర్మన్ డాక్టర్ కె.ఆర్ గంగాధరన్ అన్నారు. హెరిటేజ్ ఫౌండేషన్ ఆర్.ఆర్.టి.సి, కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం-సాధికారత మంత్రిత్వ శాఖ, ఏయూ జాతీయ సేవా పథకం సంయుక్తంగా బుధవారం ఉదయం బీచ్ రోడ్ లో కాళీమాత ఆలయం నుంచి వైఎంసిఏ వరకు అవగాహన నడక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధరన్ మాట్లాడుతూ సమాజంలో వృద్ధులకు తగిన గౌరవాన్ని కల్పించడం వారికి భద్రతను ఇవ్వడం ఎంతో అవసరమని చెప్పారు. నేడు సమాజంలో వృద్ధులకు, యువతకు మధ్య కొంత దూరం ఏర్పడుతోందని ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. దేశవ్యాప్తంగా వృద్ధులు ఎదుర్కొంటున్న విభిన్న సమస్యలకు పరిష్కారాల చూపడం, వాటికి సమాధానం ఇవ్వడం మనందరి బాధ్యతగా నిలుస్తుంది అన్నారు. సమాజంలోని అన్ని తరగతుల, అన్ని వర్గాల్లో వృద్ధులకు సరైన పోషణ, వసతి, గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందని చట్టాలు సైతం స్పష్టం చేస్తున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. సమాజంలో వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను తెలియజేస్తూ వారి ఆవశ్యకతను సమాజానికి తెలియజెప్పే విధంగా ఈ అవగాహన నడకను విశాఖలో నిర్వహిస్తున్నామని అన్నారు. గతానికి ప్రస్తుతానికి మధ్య వారధులుగా వృద్ధులు నిలుస్తారని వారి అనుభవాన్ని, జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎంత అవసరమని చెప్పారు. ఏయు జాతీయ సేవా పథకం సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ మాట్లాడుతూ గతంలో భారత దేశంలో ఉమ్మడి కుటుంబాల సంఖ్య అధికంగా ఉండేదని, అప్పుడు వృద్ధులకు తగిన భద్రత, గౌరవం, హోదా సైతం లభించేవని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో యాంత్రిక జీవనంలో వృద్ధులకు సమాజంలో తగిన గుర్తింపు గౌరవం లభించడం లేదు అనేది వాస్తవం అన్నారు. ప్రధానంగా యువతకు వృద్ధుల పట్ల అవగాహన కల్పిస్తూ సన్నిహిత అనుబంధాన్ని పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఆత్మగౌరవంతో కూడిన వృద్ధాప్యం ఎంతో అవసరమని, సంతోషకర జీవనం, ఆరోగ్యకర వృద్ధాప్యం అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల జనాభా పెరుగుతుండడం పెద్ద సవాలుగా మారుతోందని చెప్పారు. జీవన ప్రమాణాలు పెరగడం కూడా దీనికి కారణం అన్నారు. అదే సమయంలో యువత జనాభా తగ్గిపోవడం జరుగుతోందని చెప్పారు. ఈ వ్యత్యాసాన్ని పూడ్చడం ఎంతో అవసరమని దీని ప్రాధాన్యతను ప్రజల గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధులు జాతీయ సేవా పథకం వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆయుష్ ద్వారా ఆరోగ్య సంరక్షణ

### ఆశాకార్యకర్తలకు శిక్షణ తరగతులు




మధురవాడ, నవంబర్, 06, ప్రభాతవార్త

ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధులకు చెక్ పెట్టవచ్చునని మధురవాడ ఆయుర్వేధ వైద్యురాలు డాక్టర్ సుమ అన్నారు. మంగళవారం మధురవాడ పిహెచ్‌సి పరిధి, ఆనందపురం, ఆర్ తాళ్ళవలస ఆశాకార్యకర్తలకు ఆయుష్‌మిషన్ పై ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుర్వేద మందులతో ఎటువంటి సైడ్ ఎఫెక్టట్స్ లేకుండా దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స చేయవచ్చునని తెలిపారు. అంతేకాకుండా గృహవైద్యము, మందు మొక్కలును గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.




ఘనంగా టాప్ ఇండియా ఏజెంట్స్ అవార్డ్స్

వివరాలు 8లో..



విజయసాయిరెడ్డికి ఘన స్వాగతం

వివరాలు 8లో..




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

# వార్త

గురువారం 7 నవంబర్ 2024






# 7 నుంచి ఇసికాన్ జాతీయస్థాయి సదస్సు

## ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

నగరంలో ఈ నెల 7 నుంచి 10 వరకు ఇసికాన్ జాతీయ స్థాయి సదస్సు జరుగుతుందని సదస్సు కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ కే ఏ వీ. సుబ్రహ్మణ్యం తెలిపారు. కేజీహెచ్ లో గల సూపర్ స్పెషాలిటీ బ్లాకులో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. . ఈ సదస్సు తొలి రోజు పీజీలకు జరిగే వర్క్ షాపులో మధుమేహం తదితర అంశాల మీద సేషన్ వుంటుందన్నారు. అమెరికా, దుబాయ్, ఇంగ్లాండ్ తదితర దేశాల నుంచి ఫ్యాకల్టీ వైద్యులు వస్తారని తెలిపారు

4 లో..

# మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణకు కన్నీటి వీడ్కోలు..

## అధికార లాంచనాలతో అంత్యక్రియలు
## నివాళులర్పించిన ప్రముఖులు, అధికారులు

అనకాపల్లి, నవంబర్, 06, ప్రభాతవార్త

మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణకు కన్నీటి వీడ్కోలు పలికారు. అంతిమ యాత్రలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, మాడుగుల ఇంచార్జ్ పివిజి కుమార్, మాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, తదితరులు అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించారు, ఈ సందర్భంగా శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు రెడ్డి సత్యనారాయణ సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన వ్యక్తియని, ఉపాధ్యాయ వృత్తిలో మూడు దశాబ్దాల పాటు పనిచేసి,1982 సంవత్సరంలో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన తర్వాత రాజకీయాల్లో ప్రవేశించారని అన్నారు. ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని

వివరాలు 8లో..



# హెచ్.పి.సి.ఎల్. విశాఖ రిఫైనరీ సామాజిక బాధ్యత స్ఫూర్తిదాయకం

## జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్

విశాఖపట్నం, నవంబర్, 06, ప్రభాతవార్త

హెచ్.పి.సి.ఎల్. విశాఖ రిఫైనరీ విశాఖ నగర కాలుష్య నియంత్రణకు సామాజిక బాధ్యత వహించి చాలా కృషి చేస్తుందని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన రెండవ జోన్ ముడసర్లోవ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వద్ద హెచ్.పి.సి.ఎల్. సహకారంతో నగర కాలుష్య నియంత్రణ కొరకు 88 లక్షల కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి నిధులతో 26,500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని హెచ్.పి.సి.ఎల్. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రంగనాథన్ రామకృష్ణన్ తో కలిసి శ్రీకారం చుట్టి ఆ ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ కాలుష్య నియంత్రణకు హెచ్.పి.సి.ఎల్. సామాజిక బాధ్యతతో అందిస్తున్న మొక్కలను నగర పరిధిలో కాలుష్య నియంత్రణ మరియు పర్యావరణాన్ని పరిరక్షణ కొరకు లబ్దిదారులను



మరియు ప్రజలను కూడా భాగస్వాములను చేస్తూ పలుచోట్ల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ముడసర్లోవ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వద్ద హెచ్.పి.సి.ఎల్. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రంగనాథన్ రామకృష్ణన్ తో కలిసి మొక్కలను నాటారు. ఈ ఆవరణలో మొక్కలు నాటి ఒక నందనవనంగా తయారు చేయాలని జీవీఎంసీ అదనపు కమీషనర్ ఆర్.సోమనారాయణ ను కమిషనర్ ఆదేశించారు. అలాగే హెచ్.పి.సి.ఎల్. ఒక సామాజిక బాధ్యతగా భావించి విశాఖ కాలుష్య నిర్మూలనకు విశేష కృషి చేస్తున్నందుకు గాను హెచ్.పి.సి.ఎల్. విశాఖ రిఫైనరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కు కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ముడసర్లోవ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ అభివృద్ధికి హెచ్.పి.సి.ఎల్. విశాఖ రిఫైనరీ సామాజిక భాధ్యతతో సహకారం అందిస్తున్నందుకు ఆ ప్రాంతాన్ని

- తరువాయి 8లో..

# తప్పు చేసే వ్యక్తులకు తక్షణమే శిక్ష పడాలి

## అప్పుడే తప్పు చేసేందుకు భయపడతారు...
## ఆ విధంగా చట్టాలు ఉండాలి: జనసేన రాష్ట్ర నేత "బోడపాటి"



నక్కపల్లి, నవంబర్, 06, ప్రభాతవార్త

సమాజం తలదించుకునే విధంగా చట్టాన్ని ఉల్లంఘించి వ్యవహరించే ఏ వ్యక్తికైనా తక్షణమే శిక్ష పడే విధంగా చట్టాలు ఉండాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు అన్నారు. బుధవారం సాయంత్రం నక్కపల్లి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలపై జరుగుచున్న అఘాయిత్యాలపై ప్రతి పౌరుడు బాధ్యత గా తీసుకోవాలని, అప్పుడే ఇటువంటి సంఘటన జరగకుండా ఉంటుందని అన్నారు. ఆడపిల్లలు పై జరుగుచున్న అఘాయిత్యాలపై పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని, ఆ విధంగా కఠినమైన చర్యలు ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడారని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే భవిష్యత్తులో ఎటువంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని చెప్పారని శివదత్ అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హెూం మంత్రి వంగలపూడి అనిత సారథ్యంలో పోలీసులు మరింతగా బాధ్యత తీసుకొని ఆడపిల్లల రక్షణ కోసం కృషి చేయాలని, అఘాయిత్యా లకు పాల్పడే వ్యక్తులకు కఠిన శిక్ష పడితే అటువంటి సంఘటన పాల్పడానికి భయపడతారని, ఆ విధంగా ముందడుగు వేయాలని మాట్లాడాలని అన్నారు. రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు ఎదురైనప్పుడు హెూం మంత్రి , డిజిపి సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ విషయమై మాట్లాడారే తప్ప దాన్ని వక్రీకరించడం మంచిది కాదని శివ దత్తు అన్నారు. నేరస్తులకు కులం, మతం అంటించకుండా ఎలాంటి పొరపాటు చేసినా తక్షణమే శిక్షించే విధంగా చట్టాలు ఉంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని తప్పు చేయాలనుకున్న వాడికి భయం ఉంటదని అన్నారు. ఆ విధంగా పోలీస్ శాఖ మరింతగా బాధ్యతగా వ్యవహరించాలని అన్నారే తప్ప హెూం మంత్రి అనితను గాని, మరి కులాన్ని గాని పవన్ కళ్యాణ్ కించపరిచి మాట్లాడలేదని, మాటల్లో ఎలాంటి దురుద్దేశం లేదని, ఇది పెద్దలు మందకృష్ణ మాదిగ గుర్తించి మాట్లాడాలని, అనుభవానికి తగ్గట్టుగా మాట్లాడి మరిన్ని సూచనలు ఇవ్వాలే తప్ప ఎవరిని కించపరిచే విధంగా వ్యవహరించకూడదని కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై మందకృష్ణ మాదిగకు ఉన్న అభిప్రాయాన్ని మార్చుకోవాలని సూచించారు. పిఠాపురం లో పవన్ కళ్యాణ్ పర్యటించినప్పుడు ఒక మహిళ చట్టాలపై మాట్లాడినప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులకు అనుగుణంగా మాట్లాడేరే తప్ప హెూంమంత్రి గాని ఇతర శాఖలకు సంబంధించిన అధికారులను గాని వేరే విధంగా మాట్లాడలేదని, దీన్ని భూతద్దంలో చూడవద్దని హితవు పలికారు. రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను అవమానించే విధంగా పవన్ కళ్యాణ్ మాట్లాడలేదని ఇంకా వైసీపీ ముసుగులో పోలీసు వ్యవస్థ ఉందని ఈ పద్ధతిని మార్చుకోమని ఘాటుగా హెచ్చరించారు. తప్ప వేరే దురుద్దేశంతో

- తరువాయి 8లో..

# తుస్సుమన్న వైసీపీ శాంతియుత ధర్నా

- తప్పుడు పనులు చేసే చరిత్ర నీది
- ఇసుకలో అవినీతి నిరూపించకపోతే తీవ్ర పరిణామాలు
- శాంతియుత ధర్నా మాటున కుట్ర
- నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పై జనసేన ఫైర్



అనకాపల్లి, నవంబర్, 06, ప్రభాతవార్త

ఉచిత ఇసుకను కూటమి నాయకులు దోచుకుంటున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టించే కార్యక్రమాలను మానుకో కుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేష్ పై జనసేన నాయకులు ఫైర్ అయ్యారు. నర్సీపట్నంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన నియోజకవర్గం ఇన్చార్జి సూర్య చంద్ర, పట్టణ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్,ఇతర నాయకులు మాట్లాడారు. ఇసుక ను దోచుకున్న చరిత్ర మాజీ ఎమ్మెల్యే గణేష్ దని అన్నారు. 2019 నుంచి 20వేల టన్నుల ఇసుక ను దోచుకున్న గణేష్ ఇపుడు కూటమి నాయకులపై ఆరోపణలు చేయడం దొంగే...దొంగ దొంగ అన్న చందంగా ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గబ్బాడ రీచ్ లో 48 వేల టన్నుల ఇసుక నిల్వలు ఉన్నాయని జిల్లా కలెక్టర్, మైన్స్ ఏడీ నిర్ధారించారని అన్నారు. ఉన్నతాధికారులు స్వయంగా లెక్క తేల్చాక ఇక అవినీతి జరగడానికి ఆస్కారం ఎక్కడుందని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో మాజీ ఎమ్మెల్యే గణేష్ ఏ మేరకు ఇసుక అక్రమాలకు పాల్పడ్డారో ప్రజలకు తెలిసిందేనని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఇసుకలో ఎంత దోచేసారో వారి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలిసిందేనని, అందుకే ధర్నా కు పిలుపు ఇచ్చినా వైసీపీ శ్రేణులు పట్టించుకోకపోవడంతో ధర్నా కార్యక్రమం తుస్సుమందని అన్నారు. శాంతియుత ధర్నా మాటున అలజడులు సృష్టించాలని మాజీ ఎమ్మెల్యే కుట్రను గ్రహించి పోలీసులు అనుమతులు ఇవ్వలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా ఇసుక పంపిణి

- తరువాయి 8లో..



# సైబర్ క్రైమ్‌తో మరింత జాగ్రత్త అవసరం

పోలీస్ కమిషనర్ శంఖబత్ర బాగ్చి

8 లో

# దక్షిణంలో రోడ్లుకు మహర్ధశ

41వార్డ్‌లో సీసీ రోడ్లుకు శంకుస్థాపన చేసిన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





# తెలుగుదేశం పార్టీ చారిత్రకమైన విజయం కార్యకర్తలదే

రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా

- మిగతా 6లో..



# కేఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ

ముఖ్య అతిథిగా హాజరైన కె.వి.ఆర్ ఎస్టేట్స్ అధినేత రెడ్డి

8 లో

## పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశానికి విస్తృత ఏర్పాట్లు

**- ఏర్పాట్లపై వర్చువల్ సదస్సులో పాల్గొన్న వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ జి.ఎం.రావు**
**- కార్యక్రమ నిర్వహణపై పలు సూచనలు అందించారు**
**- కార్యక్రమం ఏర్పాటును వివరించిన ఏ.యు విసి, ఆలుమ్ని అసోసియేషన్ చైర్మన్**



విశాఖపట్నం, నవంబర్, 06, ప్రభాతవార్త
ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల వార్షిక సమ్మేళనం 2024 నిర్వహణపై బుధవారం వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ జి.ఎం. రావు ఆన్లైన్లో పాల్గొన్నారు. డిసెంబర్ 7న బీచ్ రోడ్ లోని ఏయు కన్వెన్షన్ సెంటర్లో జరిగే వార్షిక సమ్మేళనం నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను ఏయూవిసి ఆచార్య జి. శశిభూషణరావు ఆలుమ్నీ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ ఇ. శంకర్రావు లు తెలియజేశారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించి పలు సూచనలు వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ జి.ఎం రావు చేశారు. ఆలుమ్నీ అసోసియేషన్ సభ్యులతో సమన్వయం చేస్తూ విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు వీసీ తెలిపారు. కార్యక్రమానికి జరుగుతున్న ఏర్పాట్ల వివరాలు డాక్టర్ శంకర్రావు వివరించారు. పూర్వ విద్యార్థులందరినీ ఆహ్వానించాలని దీనికి సంబంధించి విస్తృతంగా ప్రచారం జరపాలని డాక్టర్ జి.ఎం రావు సూచించారు. సమావేశంలో రెక్టర్ ఆచార్య ఎన్. కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనంజయరావు, అలుమ్ని అసోసియేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ కె. కుమార్ రాజా, జాయింట్ సెక్రెటరీ ఆకుల చంద్రశేఖర్, సభ్యులు డాక్టర్ ఎస్ కే ఈ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 7 నుంచి ఇసికాన్ జాతీయస్థాయి సదస్సు

**ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**

విశాఖపట్నం, నవంబర్, 06, ప్రభాతవార్త



నగరంలో ఈ నెల 7 నుంచి 10 వరకు ఇసికాన్ జాతీయ స్థాయి సదస్సు జరుగుతుందని సదస్సు కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కే ఏ వీ. సుబ్రహ్మణ్యం తెలిపారు. కేజీహెచ్ లో గల సూపర్ స్పెషాలిటీ బ్లాకులో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సదస్సు తొలి రోజు పీజీలకు జరిగే వర్క్ షాపులో మధుమేహం తదితర అంశాల మీద సేషన్ వుంటుందన్నారు. అమెరికా, దుబాయ్, ఇంగ్లాండ్ తదితర దేశాల నుంచి ఫ్యాకల్టీ వైద్యులు వస్తారని తెలిపారు. ఈ నెల 9 న ఉదయం 6 గంటలకు వాక్ థాన్ జరుగుతుందన్నారు. ఆర్ కే బీచ్ రోడ్డు కాళి మాత గుడి వద్ద జరుగుతుందన్నారు. ఈ నెల 8 న సాయంత్రం 6.30 గంటలకు జరిగే ప్రారంభోత్సవంలో మాజీ ఉప రాష్ట్ర పతి ఎం.వెంకయ్య నాయుడు పాల్గొంటారన్నారు.సదస్సు చైర్మన్ డాక్టర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ, తాను గతంలో జాతీయ సదస్సు అధ్యక్షుడుగా పని చేసినట్లు తెలిపారు.1971లో ఎండో క్రాన్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఈఎస్ఐ ) స్థాపన జరిగిందని గుర్తు చేశారు. ఇది 53 వ సదస్సు విశాఖలో తొలిసారిగా జరుగుతుందన్నారు. జూనియర్ వైద్యులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. షుగర్, థైరాయిడ్, మెడ వద్ద వ్యాపు, లింగ ధారణ వ్యాదులు, ఎముకల క్షీణత ఇటీవల వచ్చిన ఆధునిక చికిత్స గురించి కూడా చర్చిస్తారన్నారు. సదస్సులో 500 మంది వరకు జూనియర్ వైద్యులు, రెండు వేల మంది ప్రతినిధులు పాల్గొంటారు అని వివరించారు. సదస్సు సైంటిఫిక్ చైర్మన్ డాక్టర్ మైథిలి మాట్లాడుతూ, రాష్ట్రంలో తొలిసారిగా సదస్సు జరగడం విశేష మన్నారు. శరీరంలో గ్రంధులు ఎలా పని చేస్తాయి వంటి అంశాల మీద చర్చిస్తా మన్నారు. మూడు రోజుల పాటు జరిగే సదస్సులో పలు అంశాలు మీద 250 మంది వైద్యులు ఫ్యాకల్టీగను, 200 మంది ప్రతినిధులు పాల్గొంటారని వివరించారు.

## సోనో విజన్షో రూమ్లను ముట్టడిస్తాం

**రాధా రంగ సాయి సంఘం అధ్యక్షుడు బాలాజీ**

విశాఖపట్నం, నవంబర్, 06, ప్రభాతవార్త



కూల్ జోన్ షాపు ఓనర్ సాయి గణేష్ ఆత్మహత్యకు సంబంధించిన వివరాలు తెలియచేయుటకు సాయి గణేష్ కుటుంబ సభ్యులుతో రాధా రంగా రాయల్ అసోసియేషన్ అధ్యక్షులు గాదె బాలాజీ ఆధ్వర్యంలో బుధ వారం డైమండ్ పార్క్ వద్ద ఉన్న కూల్ జోన్ వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. విశాఖలో సోనో విజన్ వాళ్ళు చెప్పినట్లే మేము వినాలి అన్నట్లుగా ఉంటుంది. రెండేళ్ల లో సెటిల్ మెంట్ చెయ్యలి. పవన్ కల్యాణ్ పిల్లలకు జీవితాంతం బతుకు తెరువు భరోసా ఇచ్చేలా చూడాలి. గణేష్ భార్య కొప్పూరు విజయ కుమారి మాట్లాడుతూ, తమ కుటుంబం అన్యాయం అయిపోయింది అన్నారు. బాలాజీ మాట్లాడుతూ, కొప్పూరు గణేష్ ఏ సి టెక్నీషియన్ గా జీవనం ప్రారంభించి 14 స్టోర్లు ఏర్పాటు చేసే స్థాయికి ఎదిగారు అని గుర్తు చేశారు. డీలర్ ద్వారా ఇబ్బందులకు గురి చేశారు. సోనో విజన్ ప్రకటనలో తప్పులు వున్నాయి. సిఎం చంద్ర బాబు నాయుడు, పవన్ కళ్యాణ్ న్యాయం చేయాలి అని కోరారు. సోనో విజన్ ఎం.డి.భాస్కర్ మూర్తి దూషించారు అన్నారు. కాపు సంఘాల సత్తా చూపుతాం అని, రాష్ట్ర వ్యాప్తంగా సోనో విజన్ షో రూంలను కాపు సంఘాలు ముట్టడిస్తాయని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సోనో విజన్ పోరాటం లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇద్దరు కుమార్తెలు భవిష్యత్ దృష్ట్యా గణేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. భాస్కర్ మూర్తి కమ్మకుల పోయారు, పోలీసులు ఎంతకూ అమ్ముడు పోయారు అని ప్రశ్నించారు. భాస్కర్ మూర్తి వేధింపుల కారణంగా గణేష్ లు చనిపోయారు అన్నది బయట పడాలి అన్నారు. చనిపోయే ముందు గణేష్ తీసుకున్న వీడియో పోలీసులు ఎందుకు పరిగణనలోకి తీసుకోవడం లేదు అని ప్రశ్నించారు. కూల్ పాయింట్ సిబ్బంది మాట్లాడుతూ, తమ యజమాని గణేష్ తమను కూడా కుటుంబ సభ్యులు గానే చూసుకునేవారు అన్నారు. సోనో విజన్ ఎం డి భాస్కర్ మూర్తి వేధింపుల వల్లనే గణేష్ చనిపోయారు అని విచారం వ్యక్తం చేశారు. పెద్ద కుమార్తె సరిత మాట్లాడుతూ, ఐదేళ్లుగా తాను పడుతున్న ఇబ్బందులు చెప్పుకొచ్చారు. ఇలా అన్యాయంగా అని ఊహించలేదు. నాన్న పవన్ కల్యాణ్ వీరాభిమాని అన్నారు. మీరే న్యాయం చేయాల ని కోరారు. అనంతరం కుటుంబ సభ్యులు సహా కొంత మంది సిబ్బంది రోడ్డు మీద బై టాయించారు. దీంతో పోలీసులు, గణేష్ కుటుంబ సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. కొంత సేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. ద్వారకా పోలీసులు ఆందోళన కారులను అదుపులోకి తీసుకున్నారు. కూల్ పాయింట్ సిబ్బంది మాట్లాడుతూ, తమ యజమాని గణేష్ తమను కూడా స్వంత కుటుంబ సభ్యులు మాదిరిగా చూసుకునేవారు అన్నారు. నాలుగవ పట్టణ సీ ఐ ఎస్.విజయ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## డిజైర్ ప్రీ బుక్కింగ్స్ ప్రారంభం

విశాఖపట్నం, నవంబర్, 06, ప్రభాతవార్త
ప్రముఖ ప్యాసింజర్ వాహన తయారీదారు మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ (ఎంఎస్ఐఎల్) తమ అత్యధికంగా అంచనా వేయబడిన 4వ తరానికి చెందిన డిజైర్ కు ముందస్తు బుకింగ్లను ప్రారంభించింది. భారతదేశపు అత్యధికంగా విక్రయించబడే పొందిక సెడాన్, సరికొత్త డిజైర్ తమ పునర్నిర్మించే డిజైన్, విభాగంలో మొదటి ఫీచర్లు మరియు సాటిలేని విలువ ప్రతిపాదనతో విభాగంలో సంచలనం కలిగించడానికి సిద్ధంగా ఉందని మారుతి సుజుకి ప్రతినిధి పార్థో బెనర్జీ వెల్లడించారు. డిజైర్ బ్రాండ్ యొక్క గుర్తించదగిన వారసత్వం ఆధారంగా, ఈ కొత్త తరం మోడల్ భారతదేశపు మార్కెట్ కు సాటిలేని వాహనాలను అందించడానికి మారుతి సుజుకి నిబద్ధతలో గణనీయమైన ముందడుగును సూచిస్తోందన్నారు.

## హెచ్.పి.సి.ఎల్. విశాఖ రిఫైనరీ సామాజిక బాధ్యత స్ఫూర్తిదాయకం

హెచ్.పి.సి.ఎల్. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జివిఎంసి కమిషనర్ ఈ సందర్భంగా పరిశీలించారు.అనంతరం హెచ్.పి.సి.ఎల్. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాట్లాడుతూ విశాఖ నగరాభివృద్ధికి, కాలుష్యం నిర్మూలనకు హెచ్.పి.సి.ఎల్. ఎప్పుడు తన వంతు సామాజిక బాధ్యతగా వహించి సహాయ సహకారాలు అందించుటకు సిద్ధంగా ఉన్నదని కమిషనర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీరు పి.శివ ప్రసాద రాజు, పర్యవేక్షక ఇంజనీరు గోవిందరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్, ఎ.ఎం.ఓ.హెచ్. డాక్టర్ ఎస్.కిషోర్ కుమార్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు, హెచ్.పి.సి.ఎల్. సీనియర్ మేనేజర్ -హెచ్ అండ్ సిఎస్ఆర్ కాశీ నరసింహం, తదితరులు పాల్గొని మొక్కలను నాటారు.

## తప్పు చేసే వ్యక్తులకు తక్షణమే శిక్ష పడాలి

మాట్లాడేటేని ఐది అనుభవం కలిగిన మందకృష్ణ గుర్తించాలన్నారు. దళితులకు సంబంధించిన అనేకమైన చట్టాల పట్ల వారి సమస్యల పైన పోరాడిన మందకృష్ణ మాదిగను పవన్ కళ్యాణ్ అభినందించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని, అది ఆయన మనస్తత్వం అని, ఇది తెలియకుండా మాట్లాడటం భావ్యం కాదని శివ దత్త అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై మందకృష్ణ మాదిగ మాట్లాడిన మాటలు ఉపసంహరించుకోవాలని కోరారు. ఒక ఎస్ టి బాలికపై జరిగిన సంఘటన బాధ కలిగించింది కనుక మాట్లాడేదే తప్పు దీని కులంగా మాట్లాడటం మంచిది కాదని ,ఆవేదన వినే వ్యక్తిని, ఇది తెలుసుకొని మాట్లాడాలని శివ దత్తు సూచించారు. ఇటువంటి మాటలు పూర్తిస్థాయిలో తెలుసుకొని మాట్లాడితే మంచిదని దాన్ని వక్రీకరించి మాట్లాడడం భావ్యం కాదని అన్నారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పోలీసు విభాగానికి చట్టం విషయంలో పలు సూచనలు చేసిందని, దీన్ని కించపరచడం కాదని, ఇది మందకృష్ణ మాదిగ తెలుసుకొని మాట్లాడితే మంచిదని, వేరే దురుద్దేశంతో మాట్లాడడం మంచిది కాదని శివ దత్త అన్నారు. మందకృష్ణ మాదిగ అంటే అందరికీ ఎంతో గౌరవం అని ఆ గౌరవం నేటికి అందరికి ఉందని పూర్తిస్థాయిలో ఆలోచన చేసి ముందడుగు వేస్తే ఈ రాష్ట్రంలో అంతా మంచే జరుగుతుందని శివ దత్త అన్నారు. ఈ సమావేశంలో ఉపమాక పంచాయితీ జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాము గణేష్, జనసేన నాయకులు బొమ్మిడి మురళి, సుంకర శ్రీను, బంగార్రాజు, ఎలమంచిలి చంద్రరావు, ఎలిసెట్టి చిన్న, మేరుగు మహేష్, పిక్కి గోవిందు, సత్య, శ్రీను, సూర్య, అబ్దుల్ ఖాదర్ జిలాని, బోడపాటి శ్రీను, లోవరాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తుస్సుమన్న వైసీపీ శాంతియుత ధర్నా

చేయడం మాజీ ఎమ్మెల్యే కు కంటగింపుగా ఉందని, ఏదో విధంగా రాజకీయం చేసి ప్రజలను నమ్మించడానికి గిమ్మిక్కులు చేస్తున్నారని అన్నారు. వైసీపీ హయాంలో ఇసుక లభ్యం కాక ఇళ్ల నిర్మాణదారులు, భవన నిర్మాణ కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని అమలుచేసామని, అడ్డంకులు సృష్టించడానికి తన మనుషులతో హైకోర్టులో కేసులు వేయించి ఇటు ప్రభుత్వాన్ని, అటు ప్రజలను ఇబ్బందులు కలుగ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే క్షుద్ర రాజకీయాలకు స్వస్తి పలుకకుంటే మరోసారి ప్రజలే గట్టిగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# సైబర్ క్రైమ్తో మరింత జాగ్రత్త అవసరం



విశాఖపట్నం, నవంబర్, 06, ప్రభాతవార్త
ప్రతి ఒక్కరు సైబర్ క్రైమ్ నేరగాళ్లతో మరింత జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కమిషనర్ శంఖబత్ర బాగ్చి అన్నారు. బుధవారం దువ్వాడ విజ్ఞాన్ కళాశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింయులోసిస్ సీఈవో ఓ నరేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ రోజురోజుకీ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ తో పాటు క్రైమ్ రేట్ కూడా పెరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా టెక్నాలజీని వాడుకొని సైబర్ క్రైమ్ నేరగాళ్లు మరింత ముందుకు సాగుతున్నారని ఆయన తెలిపారు వీరితో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. సంబంధం లేని యాప్స్, పరిచయం లేని వాళ్ళు ఫోన్ కాల్స్ కు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.



# దక్షిణంలో రోడ్లకు మహర్ధశ

**41వార్డ్లో సీసీ రోడ్లుకు శంకుస్థాపన చేసిన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**



విశాఖపట్నం, నవంబర్, 06, ప్రభాతవార్త
గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పాత నగరంలో అభివృద్ధి కుంటు పడిందని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. 41 వ వార్డులోని సెబాస్టియన్ కాలనీ నుంచి బాబుకాలనీ వరకు రహదారి ని 20లక్షల తో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు . ఈ మేరకు 41 వ వార్డులో రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం లక్ష్యం అన్నారు. తాను అందరికి అందుబాటు లో ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీ బి.రాము, కార్పొరేటర్ పూర్ణిమ, టీడీపీ అధ్యక్షుడు ఐతి మధుబాబు, జనసేన అధ్యక్షుడు ఆంథోని శేఖర్ , భాజపా అధ్యక్షుడు వంక సంజీవరావు , కూటమి నాయకులు భానోజీరావు, ఐతి రవిబాబు, గవర రవణ, సన్నియాదవ్, సానబాని ఫ్రాన్సిస్, పిల్లి గోవిందరాజు, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

**కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో**

# అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ

**ముఖ్య అతిథిగా హాజరైన కె.వి.ఆర్ ఎస్టేట్స్ అధినేత రెడ్డి**

విశాఖపట్నం, నవంబర్, 06, ప్రభాతవార్త



కార్తీకమాసం పురస్కరించుకొని మాలధారం చేసిన స్వాములకు కే ఎన్ ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కర్రీ మురళి కృష్ణారెడ్డి అన్న సంతాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కె.వి.ఆర్ స్టేట్ అధినేత కాయల వెంకటరెడ్డి హాజరయ్యారు. ఆయనకు ఆలయ అర్చకులు వేదమ మంత్రాలతో స్వాగతం పలికి అయ్యప్ప స్వామికి జ్యోతి ప్రజ్వలన చేసి హరిహర సుతుడు అయ్యప్ప స్వామి శరణు ఘోషతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ చల్లని తల్లి కోరిన కోరికలు తీర్చే కలపవల్లి శ్రీ శాంతి స్వరూపిణి అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా ట్రస్టుకు ఉండి ఆర్థిక చేయూతనిస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని అలాగే ట్రస్ట్ సభ్యులకు ఆయురారోగ్యాలు సిరి సంపదలు కలగాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. కర్రీ మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు 20050 మంది స్వాములకు అన్న ప్రసాదం వితరణ చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం ప్రారంభమైన ఈ అన్న సమారాధన డిసెంబర్ 17వ తారీకు వరకు నిరంతరాయంగా ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు గంటల వరకు జీవీఎంసీ 24 వ వార్డు పాత రాసవాని పాలెం లో శ్రీ శాంతి స్వరూపిణి దుర్గాదేవి ఆలయం వద్ద అర్చక గురునాథ్ శర్మ స్వాములకు టోకెన్లు జారీ చేశారని తెలిపారు. అన్ని దానాల్లోనూ అన్నదానం మిన్న అని భావించి తమ తండ్రి కర్రీ సత్యనారాయణ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ట్రస్ట్ ద్వారా ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా మనిషి జీవిత కాలంలో చేతనంత సాయం చేయాలని దృక్పథంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాయల సూరారెడ్డి, బోస్ పెద్దారెడ్డి శ్రీదేవి యంగ్ బాయ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణకు కన్నీటి వీడ్కోలు..

(మొదటి పేజీ నుంచి)

అన్నారు. అటు ఉపాధ్యాయులకు, ఇటు వైద్య వృత్తి చేసినవారు, ఇంజనీరింగ్ చేసినవారికి తెలుగుదేశం పార్టీలో ప్రాధాన్యత ఇవ్వడంతో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులురెడ్డి సత్యనారాయణ శాసనసభకు ఐదుసార్లు ఎన్నిక కావడం, మంత్రిగా ప్రాతినిధ్యం వహించారని అన్నారు. అతి సామాన్య వ్యక్తిగా గ్రామాలకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే వారిని, రాజకీయాలకు అతీతంగా గ్రామీణ ప్రాంతంలో అతి చిన్న ఫంక్షన్లకు కూడా హాజరయ్యేవారని తద్వారా ప్రజల హృదయాలు గెలుచుకున్నారని, తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్ గా స్వామివారికి సేవలు అందించారని అన్నారు. కాగా రెడ్డి సత్యనారాయణ స్వస్థలం పెద్దగోగాడ గ్రామంలో జరిగిన అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు కూడా పాల్గొని ఘనమైన నివాళులర్పించారు.

## శంకర్ ఫౌండేషన్లో స్కూల్ విద్యార్థులకు కంటి ఆరోగ్యంపై వినూత్న పోటీలు ప్రారంభం



మధురవాడ, నవంబర్, 06, ప్రభాతవార్త
ఉత్తరాంధ్ర జిల్లాల్లో నాణ్య మైన కంటి వైద్య సేవల్లో పేరుగాంచిన శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్, నాయుడుతోట విశాఖపట్నం విన్నూతనంగా కంటి వైద్యం మరియు కంటి ఆరోగ్యము పై పాఠశాల విద్యార్థులకు అనేక పోటీలను ఈ రోజు నుండి నవంబర్ పదమూడవ తేదీ వరకు బాలల దినోత్సవం మరియు ప్రపంచ దృష్టి దినోస్త్సవా ల్లో భాగముగా నిర్వహిస్తున్నారు. ప్రస్తుత విద్యార్థులు సెల్ ఫోన్, కంప్యూటర్ , డిజిటల్ గాడ్జెట్ల తెర మీద ఎక్కువ సమయము గడుపుతున్న సందర్భము గా విద్యార్థుల్లో కంటి ఆరోగ్యం పై అవగహన పెంచడానికి శంకర్ ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది . ఈ రోజు జరిగిన కార్యక్రమము లో విశాఖపట్నం నగరము లోని 22 పాఠశాలల నుండి 113 విద్యార్థులు ఎంతో ఉత్సాహముగా కంటి వైద్యం మరియు కంటి ఆరోగ్యముపై చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్నారు . డాక్టర్ కె కె ఆర్ గౌతమ్ హై స్కూల్ , ఎన్ ఆర్ ఐ స్ప్రింగ్స్ స్కూల్ , విజ్ఞాన స్టీల్ సిటీ స్కూల్ కు మొదటి బహుమతి లభించినది. మిగిలిన స్కూల్స్ కు ద్వితీయ , తృతీయ , కన్సోలేషన్ బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రములో శంకర్ ఫౌండేషన్ జనరల్ మేనేజర్ కే రాధాకృష్ణన్, డి జి ఎం వి రమేష్ కుమార్, న్యాయ నిర్ణేతలు గా విచ్చేసిన శ్రీమతి రజని , పి లలిత పాల్గొని గెలుపొందిన విద్యార్థుల పేర్లు ప్రకటించారు. నవంబర్ పదమూడవ తేదీ వరకు విద్యార్థులకు చిత్రలేఖనం , కంటిఅద్దాలపై పెయింటింగ్ , బృంద గాన దేశ భక్తి గీతాలు, డి బేట్, రోల్ ప్లే, స్టోరీ టెల్లింగ్ పోటీలు ఆంగ్లము తెలుగు భాషల్లో నిర్వహిస్తున్నామని హాస్పిటల్ డి జి ఎం (%ూ=%) కే బంగార్రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన పాఠశాల యాజమాన్యం కె.వినోద్ కుమార్ ఫోన్ నెంబర్ 9121005933 కు సంప్రదించవలెను. ఈ కార్యక్రమాన్ని భువన కళ్యాణి , అలేఖ్య , జయ , దేవి మంజుల నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు 13 నవంబర్ 2 గంటల నుండి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి నాయుడుతోటలో బహుమతులు ప్రదానము చేస్తారు.

## ఘనంగా టాప్ ఇండియా ఏజెంట్స్ అవార్డ్స్

విశాఖపట్నం, నవంబర్, 06, ప్రభాతవార్త
టాప్ ఇండియా ఏజెంట్స్ అవార్డును నగరానికి చెందిన కే విజయ మోహన్ అందుకున్నారు. బుధవారం బ్యాంకాక్ లో జరిగిన స్కూట్ ఎయిర్ లైన్స్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ కాల్విన్ చాన్ ఈ హాలిడే వరల్డ్ అవార్డును ఆయనకు అందజేశారు. ఆయనతోపాటు మరి కొంతమంది ఏజెంట్లు కూడా అందుకున్నారు. వీరిలో మేక్ మై ట్రిప్, అక్బర్ ట్రావెల్స్, యాత్ర, రియా ట్రావెల్స్, టి బి ఓ, ట్రిప్ జాక్, స్కూట్ సీనియర్ మేనేజర్ జియా ఎన్ పూన్ వీరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో భరత్ మహదేవన్, అజయ్ మలహోత్ర, సౌత్ ఇండియన్ సేల్స్ సీనియర్ మేనేజర్ నితిన్ ప్రభాకర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డికి ఘన స్వాగతం

విశాఖపట్నం, నవంబర్, 06, ప్రభాతవార్త
బుధవారం విశాఖ నగరానికి విచ్చేసిన రాజ్యసభ సభ్యులు, వైయస్ఆర్సిపి ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, వి.విజయసాయి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. స్థానిక విమానాశ్రయంలో ఎంసిఎ, ఎంహెచ్ఆర్ఎ వైఎస్ఆర్సిపి మహిళా జోనల్ ఇంచార్జ్ బెందాళం పద్మావతి సాదర స్వాగతం పలికారు.

## ఎస్హెచ్జి ప్రొఫైల్ యాప్ వినియోగంపై ఆర్పిలకు శిక్షణ

**జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్**





విశాఖపట్నం, నవంబర్, 06, ప్రభాతవార్త



(విశాఖపట్నం - ప్రభాతవార్త): ఆర్.పి లు ఒక శక్తిగా ఉండాలని స్లమ్ అనే పదం కు మార్పుపలికేలా విధులు నిర్వహించాలని, ప్రజలకు సేవలందించడం లో, పథకాల అమలులో అవగాహన చేపట్టడం పై ఆర్.పి లు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు బుధవారం ఆయన గురజాడ కళాక్షేత్రంలో ఎస్ హెచ్ జి ప్రొఫైల్ యాప్ వినియోగం, విధి విధానాలపై జీవీఎంసీ స్థాయిలో ఆర్.పి లకు వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఆర్పీలు ఒక శక్తిగా ఉండాలని స్లమ్ అనే పదానికి మార్పుకు నాంది పలుకుతూ విధులు నిర్వహించాలని, పేదరిక నిర్మూలన పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలని ఆ దిశగా ఈ ఎస్.హెచ్.జి ప్రొఫైల్ యాప్ ను నవంబర్ 31 లోగా పూర్తి వివరాలతో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కమీషనర్ ఆర్పి లకు సూచించారు. ప్రధానంగా ఆర్పీలు వారి వారి ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు ప్రతి ఇంట రోజు ఉత్పత్తి అయ్యే వ్యర్థాల విభజన, సేకరణ, తరలింపు, రోడ్ల పరిశుభ్రత, కాలువల లో వ్యర్థాలు పేరుకు పోకుండా గమనించి వాటిని నిర్ణీత సమయంలో పరిశుభ్రత దిశగా మార్పుకు సహకరించాలని, అపరిశుభ్రత నిర్మూలనకు ఆర్పీలు నడుం బిగించాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రగతిలో ఆర్పీలు చాలామంది వెనుకబడి ఉన్నారని ఆర్పీలు ప్రగతి మార్పుకు నాంది పలకాలని, ముఖ్యంగా కోవిడ్ తర్వాత చాలా కుటుంబాలు పేదరికంలోకి వెళ్లాయని, అటువంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు, విధివిధానాలను రూపొందించిందన్నారు. ముఖ్యంగా పిల్లల చదువులకు, అక్కరలేని ఆడంబరాలకు ప్రజలు విపరీతమైన ఖర్చులు చేసి పేదరికంలోనికి వెళ్ళిపోతున్నారని అటువంటివారిని గమనించి వారికి పేదరికానికి గురికాకుండా సలహాలు అందించి వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ ఎస్ హెచ్ జి యాప్ లో వాస్తవాలు నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హులను సులభంగా గుర్తించగలమన్నారు. ముఖ్యంగా ప్రతి కుటుంబ ప్రొఫైల్ ను గమనించి పారదర్శక విధానానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందేలా విధులు నిర్వహించాలన్నారు. జీవన ప్రమాణాలు మెరుగు పర్చడానికి కావలసిన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఎస్హెచ్జి ప్రొఫైలింగ్ యాప్ లో వివిధ స్వయం సహాయక సంఘముల (%ూ౧+%) యొక్క వాస్తవ వివరాలు పొందు పరచ వలసినదిగా మరియు పారిశుద్య మెరుగు దలకు ఆర్ పిలు అందరు సహకరించవలసినదిగా సంఘ సభ్యులకు కమీషనరు ఆదేశించారు.అనంతరం అదనపు కమీషనరు డి.వి.రమణ మూర్తి, పిడి-యుసిడి పి.ఎమ్.సత్యవేణి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా స్వయం సహాయక సంఘాల యొక్క స్థితి గతులు మరియు సంఘ సభ్యుల యొక్క జీవన విధానము విషయ సేకరణలో తేడాలు గాని లోటు పాట్లు ఉంటే సవరణ చేయుటకు నిర్దేశించిన సంఘాల యొక్క డేటా ప్యూరిఫికేషన్ చేసుకొనుటకు అందుకు సంబందించిన కొత్తగా ప్రవేశపెట్టిన ఎస్ హెచ్ టి ప్రొఫైలింగ్ యాప్ ను ప్రవేశ పెట్టడమైనదన్నారు. ఎన్యుఎల్ఎం 2.0 ద్వారా వివిధ రంగాలలో దుర్బలమైన జీవన ప్రమాణాలు అనుభవిస్తున్న ప్రజలను గుర్తించి అనగా నిర్మాణరంగ కార్మికులు, రవాణారంగ కార్మిక, రిక్షా పుల్లర్స్, కార్ట్ పుల్లర్స్ మొదలగువారు), గిగ్ వర్కర్స్, డొమెస్టిక్ వర్కర్స్, వేస్ట్ వర్కర్స్, కేర్ వర్కర్స్ లకు సంభందించి జీవన ప్రమాణాలపై స్లమ్ సమాఖ్య రిసోర్స్ పర్సన్స్ కు, కమ్యూనిటీ ఆర్గనైజర్లకు, పట్టణ సమాఖ్య రిసోర్స్ పర్సన్స్ కు, %ూూాణ% లకు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం మెప్మా రాష్ట్ర ప్రధాన కార్యాలయం నుండి వర్చువల్ గా నిర్వహించబడినదన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మెప్మా మరియు యు.సి.డి కి సంభందించిన సుమారు 1242 మంది హాజరు కావడం సంతోష దాయకమన్నారు. ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ అధికారులు, డిప్యూటీ ప్రాజెక్ట్ అధికారులు, మెప్మ యుసిడి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నరు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఆనందపురం, నవంబర్, 06, ప్రభాతవార్త
ఆనందపురం మండలంలోని గొట్టిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడని స్థానిక పోలీసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. పొలిపల్లి కాశీ విశ్వనాథ్ అనే వ్యక్తి మంగళ వారం సాయంత్రం గొట్టిపల్లి లోని ఎస్సీ కాలనీ లోని తన ఇంటి వద్ద నుంచి బయలుదేరి జెరాక్స్ షాపుకు వెళ్ళాడు. అక్కడ నుంచి నడుసు కుంటూ తిరిగి ఇంటికి వస్తున్నాడు. ఈ లోగా ఆనందపురం వైపు నుంచి గొట్టిపల్లి వస్తున్న మోటార్ బైక్ బలంగా ఢీ కొట్టింది. ఈ సంఘటనలో కాశీ విశ్వనాథ్ తలకు బలమైన గాయం కావడంతో మధురవాడ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో బుధవారం కేజీహెచ్ లో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు భార్య వెంకట లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆసుపత్రిలో దొంగతనానికి పాల్పడిన నేరస్తుడు అరెస్ట్

విశాఖ క్రైం, నవంబర్, 06, ప్రభాతవార్త
నగరంలోని రైల్వే ఓమ్ని ఆర్కే ఆసుపత్రిలో దొంగతనానికి పాల్పడిన నేరస్తుడిని పోలీసులు అరెస్ట్ చేసారు. ఈ నెల 5వ తేదీన కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఓమ్ని ఆసుపత్రి హౌస్ కీపింగ్ రూమ్ తాళం విరకొట్టి కొన్ని వస్తువులను దొంగతనం చేసారు. దీంతో సెక్యూరిటీ రవ్వ ప్రసాద రావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నేరస్తుడు రామ్ నగర్ కు చెందిన నంద రుబిన్ (20)గా గుర్తించారు .. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి అతని నుండి 15 సీలింగ్ లైట్లు ,70 సీలింగ్ ఛానెల్స్ ,11 బెడ్ అడ్జెస్ట్మెంట్ హ్యాండ్స్ స్వాధీనం చేసుకొన్నారు..

## వేర్వేరు సంఘటనలో అదృశ్యమైన యువతులను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

విశాఖ క్రైం, నవంబర్, 06, ప్రభాతవార్త



వేర్వేరు సంఘటనల కుటుంబ మనస్పర్థల కారణంగా ఇళ్ల నుండి అదృశ్యమైన యువతులను పోలీసులు గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. అరిలోవ పోలీసు స్టేషన్ నందు రెండు మిస్సింగ్ కేసులు నమోదు చేసి, తక్షణం వారి ఆచూకీ కోసం విచారణ జరిపి అతి తక్కువ సమయంలో ఒక యువతిని మచిలీ పట్నం వద్ద, మరో యువతిని నగర శివార్లలో గుర్తించారు. దీంతో యువతుల తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు

మధురవాడ, నవంబర్, 06, ప్రభాతవార్త



విశాఖపట్నం - జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కమ్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), విశాఖపట్నం వారి అరదర్యంలో జిల్లా ప్రభుత్వం విజువల్లీ ఛాలెంజ్డ్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ నందు డాక్టర్స్ ద్వారా గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 36 మంది విద్యార్దులకు పరీక్షలు చేశారు. ఓంకార్ & లయన్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ది డెఫ్ లాసన్స్బే కాలనీ, విశాఖపట్నం వారి దగ్గర మొత్తం 46 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకట శేషమ్మ సెక్రెటరీ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కమ్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), విశాఖపట్నం, డా . భారత్ , డా . కళ్యాణి , డా. భీమరావు , డా. ఝాన్సీ రాణి , డా. పద్మావతి ,డా. దీపక్ పాల్గొన్నారు .

## పిహెచ్‌సిలలో మెరుగైన వైద్య సేవలు అందించాలి : ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం

రంపచోడవరం, నవంబర్ 6, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం రంపచోడవరం మండలంలోని వాడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, నిమ్మలపాలెం చెరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, బోలగొండ గ్రామ సచివాలయ కార్యాలయమును ప్రాజెక్టు అధికారి ఆకస్మికంగా పర్యటించి పరిశీలించడం జరిగింది. ముందుగా వాడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది ప్రతిరోజు సుమారు అవుట్ పేషెంట్లు ఎంతమంది వచ్చుచున్నది, ఈ పీహెచ్సీ పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆసుపత్రికి వచ్చిన రోగులకు వైద్య సేవలు అందించే విధంగా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలకు ఎప్పటికప్పుడు రక్తహీనత లేకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని అదేవిధంగా వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వివిధ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు నిబంధన ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన తెలిపారు. అనంతరం నిమ్మలపాలెం చెరువు ప్రాథమిక ప్రాజెక్ట్ అధికారి పరిశీలించి ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నది, ఎంతమంది విద్యార్థులు ఉన్నది ఆయన ఆరా తీశారు. ప్రభుత్వం నిబంధన ప్రకారం మధ్యాహ్న భోజన పథకం పక్కాగా అమలు చేయాలని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని ఆయన అన్నారు. అదేవిధంగా బోలగొండ గ్రామ సచివాలయాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ సచివాలయంలో ఎంతమంది సిబ్బంది ఉన్నది అదేవిధంగా ఈ సచివాలయం ద్వారా ప్రజలకు ఏఏ సేవలు అందించుచున్నది ముందుగా ఆరా తీశారు. సచివాలయానికి ఉదయం సకాలంలో హాజరుకావాలని అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆయన అన్నారు.

## తహశీల్దార్ కార్యాయంలోనే దీపం పథకం.. గ్యాస్ ఇ.కె.వై.సి రిజిస్ట్రేషన్

వి.ఆర్.పురం,నవంబర్ 6, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం దీపం పథకం క్రింద మహిళలకు ఉచితంగా అందిస్తున్న, ఉచిత గ్యాస్కు సంబంధించి, ఇండియన్ గ్యాస్ వినియోగ దారులకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆర్.ఐ మడకం.రామకృష్ణ పర్యవేక్షణలో ఇ.కె.వై.సి రిజిస్ట్రేషన్ ప్రారంభించారు. ఉచిత గ్యాస్కు సంబంధించి, హెచ్.పి గ్యాస్ వినియోగదారులకు వి.ఆర్.పురంలోనే స్థానిక డీలర్ ఇ.కె.వై.సి రిజిస్ట్రేషన్ చేస్తుండగా, ఇండియన్ గ్యాస్ వినియోగదారులు చింతూరు వెళ్ళాల్సి వస్తుంది. లబ్దిదారుల సమస్యను గుర్తించిన చింతూరు ఐటిడిఎ పి.ఓ, ఇ.కె.వై.సి రిజిస్ట్రేషన్ ప్రక్రియను స్థానిక తహశీల్దార్ కార్యాలయంలోనే చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. దీంతో నిన్న మొన్నటి వరకు ఇదే పని నిమిత్తం, 35. కీమి దూరంలోని చింతూరు కు తిరగాల్సి వచ్చిన లబ్దిదారులకు ఆ సమస్య నుండి విముక్తి లభించినట్లైంది.

## చీడిగుమ్మలలో పోలీసుల ముమ్మర తనిఖీలు

గొలుగొండ నవంబర్ 6, ప్రభాతవార్త



గొలుగొండ పోలీసుల ఆధ్వర్యంలో చీడిగుమ్మల వద్ద బుధవారం ఉదయం వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేశారు. ఎస్ఐ పిరామారావు ఆధ్వర్యంలో సిబ్బందిని మోహరించి వాహనాలను ఆపి రికార్డులు పరిశీలించి, ఎక్కడికి వెళుతున్నది వివరాలను నమోదు చేశారు. అయితే ఉదయం నుంచి ప్రారంభమైన వాహన తనిఖీలు మధ్యాహ్నం దాటే వరకు కొనసాగాయి. వైసిపి తలపెట్టిన నిరసన కార్యక్రమానికి మండలం నుండి తరలి వెళ్లకుండా ఈ చర్యలు చేపట్టినట్లుగా తెలుస్తుంది. అయితే పోలీసులు మాత్రం వాహన తనిఖీలు గానే చెబుతున్నారు. మండలంలో వైసీపీ ప్రజాప్రతినిధులను కోటఉరట్ల పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## జీకేవీధిలో జల ఉత్సవ కార్యక్రమం

### నీటి వినియోగంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ

గూడెంకొత్తవీధి నవంబర్ 6, ప్రభాతవార్త



నీటి వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అప్పుడే నీటి ఎద్దడిని అరికట్టవచ్చుని జీకేవీధి ఇన్చార్జి ఎంపీడీవో ఇమ్మానుయేలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి జల ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి నీటి వినియోగం, దుర్వినియోగంపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ నీటి వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే ఎద్దడిని అరికట్టే అవకాశం ఉందన్నారు. అవసరమైన మోతాదులోనే నీటిని వినియోగించాలని నీటి శుద్ధి నీటి నిలువ విలువల గురించి సూచించారు.అనంతరం జలశక్తి ప్రతిజ్ఞ చేశారు. ఈవోపిఆర్డీ పాపారావు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ కళ్యాణ్, ఏపీవో అప్పలరాజు, ప్లాంటేషన్ అధికారి రాంప్రసాద్, పంచాయితీ కార్యదర్శి బాలకృష్ణ, సచివాలయ సిబ్బంది, ఏకలవ్య పాఠశాల సిబ్బంది, విద్యార్థుల పాల్గొన్నారు.

## పీఎం జన్‌మన్ ఇల్లుకి రూ.5 లక్షలు పెంచాలి

### సిపిఎం పార్టీ జిల్లా ప్రథమ మహా సభ జయప్రదం చేయండి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స ప్రభుత్వానికి డిమాండ్

ముంచంగిపుట్టు, నవంబర్ 6, ప్రభాతవార్త




పివిటిజి తెగ అభివృద్ధి పథకం (పీఎం జన్మన్) ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని సిపి ఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ముంచంగిపుట్టు సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అత్యంత వెనుక బడిన పివిటిజిల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం జన్ మన్ పథకాన్ని ప్రారంభించారు. దాని ద్వారాగా 11 శాఖల వారిగా దేశ వ్యాప్తంగా అభివృద్ధికి 24 వేల కోట్లు కేటాయించారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో సుమారు 25 వేల పివిటిజి కుటుంబాలకు ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించిన నిర్మాణ సామగ్రి ధరలు పెరిగినందున,నిర్మాణ ఖర్చులు పెరిగినవి, మారుమూల గ్రామాల్లో ఉన్న పివిటిజిలకు నిర్మాణానికి 2.లక్షలు 39 వేలు సరిపోదని, ప్రతి పివిటిజి ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షలు చొప్పున మంజూరు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. పివిటిజి 52 శాతం కన్నా ఎక్కువగా ముంచంగిపుట్టు మండలంలో ఉన్నారని పీఎం జన్ మన్ పథకంలో పేదల సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలుపై నేటికీ ప్రారంభం చేయలేదని అన్నారు, రోడ్లు,సామాజిక భవనాలు,త్రాగు నీరు, విద్య అభివృద్ధి కార్యక్రమాలు అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు,గంజాయి రవాణకు ప్రభుత్వ చర్యలను ఆహ్వానిస్తున్నాము, అదే సమయంలో ఉపాధి అవకాశాలు లేక వలసలు పెరిగిందని, ఈ మండలంలో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలి, గంజాయి ప్రభావిత ప్రాంతాలను కరువు మండల లుగా ప్రభుత్వం ప్రకటించి రైతులను ఆదుకోవాలని, గంజాయి పేరుతో అమాయక ఆదివాసులను చిత్ర హింసలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఆదివాసి రిజర్వేషన్ చట్ట బద్ధత కలిగిన ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, మెగా డీఎస్సీ ద్వారా ఆదివాసీలకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు,ఆదివాసీ రిజర్వేషన్ జిల్లా సమగ్ర అభివృద్ధికై పార్టీ జిల్లా మహా సభ 3 నవంబర్ 4,5న పాడేరులో జరుగుతుందని, దానికి జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇందులో సిపి ఎం మండల కార్యదర్శి పి.భీమరాజు, కె.త్రినాథ్, ఎంఎం శ్రీను, నారాయణ, శంకర్, లైకన్ పాల్గొన్నారు.

## ముగ్గురు గంజాయి నిందితులకు ఏడాది కఠిన కారాగార శిక్ష

### 10వేల చొప్పున జరిమానా విధింపు

ముంచంగిపుట్టు, నవంబర్ 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో 2013 వ సంవత్సరంలో గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ముగ్గురు నిందితులకు ఏడాది కఠిన కారాగార శిక్షతో పాటు 10 వేల రూపాయల చొప్పున జరిమానాను 9వ అదనపు జిల్లా జడ్జి కోర్టు తీర్పు ఇచ్చిందని ముంచంగిపుట్టు ఎస్సై జె. రామకృష్ణ బుధవారం స్థానిక విలేకరులకు తెలియజేశారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2013 లో ముంచంగిపుట్టు మండలంలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన జోలపుట్టు, బరడ, ఒడిశా రాష్ట్రం చిత్రకొండ ప్రాంతానికి చెందిన వంతాల సురేష్, వంతల. సుక్కుసీసా. సొమ్ము సువ్వ పట్టుబడగా అప్పటి ఎస్సై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. నేరం రుజువు కావడంతో వీరికి కోర్టు శిక్షతోపాటు జరిమానా కూడా విధించిందని ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా గంజాయి సాగుచేసినా, అక్రమ రవాణా చేసినా, కలిగి ఉన్న అటువంటి వారికి తప్పకుండా శిక్ష పడుతుందని చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని కనుక గంజాయి కి దూరంగా ఉండా మంచి జీవితాన్ని సాగించాలని ముఖ్యంగా యువత సంఘవిద్రోహశక్తులతో పాటు మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు దూరంగా ఉండాలని అటువంటి వాటికి పాల్పడి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని యువత సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని ముంచంగిపుట్టు నూతన ఎస్సై జె రామకృష్ణ కోరారు.

## నీటి పొదుపు -నీటి భద్రతే జల ఉత్సవ లక్ష్యం



రాజవొమ్మంగి, నవంబర్ 6, ప్రభాతవార్త

ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుతూ వాటి భద్రతను ప్రజలకు తెలియజేసే కార్యక్రమమే జల ఉత్సవ మని రూరల్ వాటర్ సప్లైస్ ఏఈ సీతారాం నాయక్, ఉపాధిహామీ ఏపీఓ సురేష్ కుమార్ అన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జల ఉత్సవ కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు, అధికారులతో సమావేశం జరిగింది. ఏపీవోసురేష్ కుమార్ మాట్లాడుతూ 15 రోజులు పాటు జల ఉత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వర్షపు నీరు, వృధా నీరు పోవడానికి ఇంకుడు గుంటల ఏర్పాటు, నీటి పరీక్షలు, వాటర్ లీకేజీలు గుర్తించడం, మహిళా సంఘాలకు నీటిపై శిక్షణ, నీటి సంరక్షణ, నీటి కట్టడాల పరిశుభ్రత, విద్యార్థులకు నీటి ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలు, బహుమతులు ప్రధానోత్సవంతో కార్యక్రమం ముగుస్తుందన్నారు. అనంతరం నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ, ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జడ్పిటిసి వడుగుల జ్యోతి, ఏపీవో సురేష్ కుమార్, ఏఈ సీతారాం నాయక్, మండల పరిషత్ ఏవో బండి దైవ కృపా రత్నరాజు, వెలుగు ఏపిఎం రామాంజనేయులు, వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి సప్పా సత్య చంద్రరాణి, ఎంపిటిసిలు కనిగిరి గంగదుర్గ, సుంద్రు లోవలక్ష్మి, నిర్మలాదేవి, కానెం అచ్చియమ్మ, సర్పంచులు కె.జగన్నాథం, బూసరి.సత్యనారాయణ,మిరియాల గణిలక్ష్మి, మిరియాల సత్యవతి, కొంగర మురళికృష్ణ, కోండ్ల సూరిబాబు, సవిరాల చంద్రుడు, తొంటా ఆదిరాజు, ఆదివాసీ నేత వంతు బాలకృష్ణ, పంచాయితీ కార్యదర్శులు, దాట్ల వెంకటేష్ రాజు, జుర్రా జాన్‌బాబు, కనిగిరి వీరబాబు పాల్గొన్నారు.

## జంగం సరిగాలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

### పాల్గొన్న సర్పంచ్ సిరగం నరసింహారావు



ముంచంగిపుట్టు, నవంబర్ 6, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి గ్రామపంచాయతీలో గల జంగం సరియ గ్రామంలో(ఎంజీఎంఆర్ఈజీఎస్) నిధులు ఐదు లక్షల రూపాయలతో సిసి రోడ్డు స్థానిక సర్పంచ్ సిరగం. నరసింగ రావు చేతులమీదుగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుజన కోట సెగ్మెంట్ (ఎంపీటీసీ) మజ్జి సుబ్బలక్ష్మ, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు వార్డు మెంబర్ హరిబాబు, గుత్తేదారుడు గోపాల స్వామి వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన క్రీడా పాలసీతో క్రీడాకారులకు ఎంతో ప్రయోజనం

పాడేరు,నవంబర్6, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చే క్రీడా పాలసీ క్రీడాకారులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారని అల్లూరి జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఏ.జగన్మోహనరావు బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాలసీ వలన మంచి క్రీడాకారులకు ప్రోత్సహించేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 2 శాతం ఉన్న క్రీడా కోటాను 3 శాతం కి పెంచుతూ నిర్ణయం తీసుకుందన్నారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు ప్రోత్సహకాలు పెంచుతారని దాంతో భవిష్యత్తులో విద్యార్థి దశ నుంచే క్రీడాకారులకు ఆసక్తి కలిగి పెంపొందించేందుకు ఇది దోహదం చేస్తుందన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే నేషనల్ గేమ్స్, ఆఫ్రో ఆసియన్ గేమ్స్ , వరల్డ్ మిలిటరీ గేమ్స్, వంటి క్రీడలు నిర్వహించడం జరిగిందన్నారు. త్వరలో రాష్ట్ర%శీ%లో నేషనల్ గేమ్స్ నిర్వహణకు చర్యలు చేపట్టడం సంతోషదాయకం ఈ యొక్క క్రీడా కోట శాతం పెంచడం వలన క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా పొందే అవకాశం ఉంటుందన్నారు. పథకాలు సాధించిన క్రీడాకారులకు నగదు బహుమతి ప్రధానం చేస్తారని అయన తెలిపారు.నగదు బహుమతి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.ఒలింపిక్స్ క్రీడలు.. ప్రధమ బహుమతి 75 లక్షల నుంచి ఏడు కోట్లు, ద్వితీయ బహుమతి 50 లక్షల నుంచి 5 కోట్లు,తృతీయ బహుమతి 30 లక్షల నుంచి మూడు కోట్లు వరకూ విజేతలకు అందజేయనున్నారని అయన తెలిపారు.ఆసియన్ క్రీడల విజేతలకు ప్రధమ బహుమతి 30 లక్షల నుంచి నాలుగు కోట్లు,ద్వితీయ బహుమతి 20 లక్షల నుంచి రెండు కోట్లు,తృతీయ బహుమతి 10 లక్షల నుంచి ఒక కోటి రూపాయలు, వరల్డ్ కప్ క్రీడల్లో ప్రధమ బహుమతి 20 లక్షల నుంచి 50 లక్షలు,ద్వితీయ బహుమతి 14లక్షల నుంచి 35 లక్షలు,తృతీయ బహుమతి 8 లక్షల నుంచి 25 లక్షల రూపాయలు, నేషనల్ క్రీడలకు ప్రధమ బహుమతి 5లక్షల నుంచి 10 లక్షలు,ద్వితీయ బహుమతి 4 లక్షల నుంచి 5 లక్షలు,తృతీయ బహుమతి మూడు లక్షలు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇవ్వ నుందని అయన తెలిపారు. కేలో ఇండియా నేషనల్ స్కూల్ గేమ్స్ లకు ప్రధమ బహుమతి 2.50 లక్షలు,ద్వితీయ బహుమతి 2 లక్షలు,తృతీయ బహుమతి ఒక లక్ష రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం కొత్త క్రీడా పాలసీ అమలు చేసినందుకు జిల్లా కలెక్టర్ ,జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు మరియు ఇతర అధికారులు అభినందనలు తెలియజేసారు.

## అగ్ని ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి



రాజవొమ్మంగి, నవంబర్ 6, ప్రభాతవార్త

దీపావళికి దీపాలు వెలిగిస్తుండగా చీరకు నిప్పంటుకొని ఆ ప్రక్కనే పెట్రోల్‌తో మంటలు చెలరేగి వాతంగి గ్రామానికి చెందిన గుర్రపల్లి సరస్వతి తీవ్ర గాయాలతో కాకినాడ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న విషయం తెలిసిందే. ఐదో తేదీన అర్ధరాత్రి వైద్య సేవలు పొందుతూ మరణించినట్లు జడ్డంగి ఎస్ఐ చిన్నబాబు తెలిపారు. బుధవారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబీకులు సమక్షంలో శవ పంచనామ చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించమన్నారు, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతరాలికి భర్త ఈశ్వర్ రావు, ఇద్దరు సంతానం రాజశేఖర్, అనిత ఉన్నారు. సరస్వతి మృతి పట్ల సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి, ఉపసర్పంచ్ రాళ్లగడ్డ అర్జున్, మాజీ ఎంపిపి రెడ్డి రమణ, మాజీ సర్పంచ్ జుర్రా జాన్ బాబు, కంచెం శామ్యూల్, మఠం నాగభూషణం సంతాపం తెలిపారు. వాతంగి గ్రామంలో సరస్వతి అంత్యక్రియలు జరిగాయి.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశమై వాయిదా



రాజవొమ్మంగి, నవంబరు 6, ప్రభాతవార్త

బుధవారం రాజవొమ్మంగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేయడ`మైనదని మండల పరిషత్ ఏ.ఓ.బండి దైవ కృపారత్నరాజు వెల్లడించారు. తదుపరి సమావేశాన్ని తెలుపుతామన్నారు.

## తగరంపూడిలో బెల్ట్ షాపుపై దాడి.. 21 మద్యం క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం

అనకాపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త



అనకాపల్లి మండలం తగరంపూడి గ్రామంలో అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న బెల్ట్ షాపుపై అనకాపల్లి రూరల్ పోలీసులు బుధవారం దాడి చేశారు. ఈ దాడుల్లో గ్రామానికి చెందిన గల్లా వరహాల బాబు నుంచి 121 మద్యం క్వార్టర్ బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నామని అనకాపల్లి రూరల్ ఎస్సై సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు వరహాల బాబును అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించామని ఆయన చెప్పారు. ఈ దాడిలో ఏఎస్ఐ భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ గుర్తింపు సాధించిన కంటినెంటల్ హాస్పటల్స్

ఆరిలోవ, నవంబర్ 6, ప్రభాతవార్త

నాలుగుసార్లు జేసీఐ గుర్తింపు పొందిన కాంటినెంటల్ హాస్పటల్స్ అత్యాధునిక, అంతర్జాతీయ ప్రమాణాలు పాటిస్తూ.. నాణ్యమైన, ఉన్నతమైన వైద్యసేవలందిస్తోన్న హాస్పటల్ కు మరోసారి ఇంటర్నేషనల్ గుర్తింపు రావడం సంతోషంగా ఉందని హాస్పటల్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గురు ఎన్ రెడ్డి పేర్కొన్నారు. రోగుల పట్ల కాంటినెంటల్ హాస్పటల్స్ చూపే శ్రద్ధ, నిబద్ధత ఎంతో ఉన్నస్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చుని జేసీఐ అక్రిడేషన్ సర్టిఫికెట్ సాధించడం వల్ల మా బాధ్యత మరింత పెరిగిందన్నారు. ముందు ముందు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలందించడమే మా లక్ష్యమని తెలిపారు.

## వినియోగదారులకు అనుగుణంగా నూతన ఎస్యువి

ఆరిలోవ, నవంబర్ 6, ప్రభాతవార్త

జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా రెండు కొత్త 7-సీటర్ వేరియెంట్స్ హెక్టర్ ప్లస్ 7-సీటర్ సెలక్ట్ ప్రో, స్మార్ట్ ప్రోను చేర్చి భారతదేశపు మొదటి ఇంటర్నెట్ ఎస్ యువి ఎంజి హెక్టర్ శ్రేణి విస్తరణను ప్రకటించిందని సంస్థ మీడియా ప్రతినిధి తెలిపారు. ప్రీమియం ఎస్ యువి అనుభవాన్ని కోరుకునే కస్టమర్ల కోసం విశాలమైన, విలక్షణమైన ఆప్షన్ ను ఇది అందిస్తోందని సివిటి ట్రాన్స్ మిషన్‌తో జత కలిసిన 1.5 టి ప్రెటోల్ ఇంజన్ ద్వారా ద సెలక్ట్ ప్రో మద్దతు చేయబడిందన్నారు. 2.0 లీ డీజిల్ ఇంజన్‌లో లభిస్తోందన్నారు. ద స్మార్ట్ ప్రో వేరియెంట్ 6 స్పీడ్ మేన్యువల్ ట్రాన్స్ మిషన్‌తో ఇంధన సామర్థ్యాన్ని , టార్క్‌ను అందిస్తోందని, హెక్టార్ ప్లస్ 7-సీటర్ సెలక్ట్ ప్రో, స్మార్ట్ ప్రోలు ఎస్ యువి ఔత్సాహికుల అంచనాలకు అనుగుణంగా ఉంటాయని సతీందర్ సింగ్ బజ్వా తెలిపారు.

## విజయసాయిరెడ్డిని కలిసిన కార్పొరేటర్ రోహిణిరామన్

ఆరిలోవ, నవంబర్ 6, ప్రభాతవార్త



వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర జిల్లా రీజనల్ కో - ఆర్డినేటర్ విజయసాయిరెడ్డిబుధవారం విశాఖ విచ్చేసిన తరుణంలో విమానాశ్రయంలో వద్ద స్థానిక 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో స్కారించారు.

## వెలుగు కార్యాలయంలో సేవలు నిల్



### ఎపిఎంల బదిలీల జాతర వల్లే ఈ దుస్థితి -గత రెండు నెలల నుంచి ఇదే పరిస్థితి -పొదుపు సంఘాలకు నిలిచిపోయిన సేవలు

కూనవరం, నవంబర్ 6, ప్రభాతవార్త

కూనవరం వెలుగు కార్యాలయంలో గత రెండు నెలలుగా ఎపిఎంల బదిలీల జాతర కొనసాగింది. ఈ కారణంగా వెలుగు కార్యాలయంలో ఎపిఎంలు లేకపోవడం వల్ల సేవలు నిలిచిపోతున్నాయి. పొదుపు సంఘాలకు ఈ సేవలు నిలిచిపోయాయి. గత రెండు నెలల క్రితం ఎపిఎంల బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేసిన భాస్కర్‌ను వేరే మండలానికి బదిలీపై వెళ్లడం జరిగింది. అప్పటి నుంచి నేటి వరకు ఇక్కడకు ఎపిఎంగా ఎవరిని నియమించకపోవడంతో పాలన అస్థవ్యస్థంగా మారింది. ముఖ్యంగా పొదుపు సంఘాలకు బ్యాంక్ లింకేజ్ అప్పులు బ్యాంకు మంజూరు చేసినా, సంఘం నుండి సభ్యుల ఖాతాకు జమ చేయడంలో ఎపిఎం సంతకం తప్పనిసరి. ఈ క్రమంలో ఎపిఎం లేకపోవడం వలన బ్యాంక్ రుణాలు మంజూరు అయినా అవి సభ్యుల ఖాతాకు జమకాని పరిస్థితి. అలాగే అనేక ఆర్థిక లావాదేవీలు ఆగిపోవడం జరుగుతుంది.ఎంతో వెనుకబడిన ఈ ప్రాంతంలో పొదుపు సంఘ సభ్యులందరూ వ్యవసాయ పనులు, చిన్న చిన్న వ్యాపారాలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఎపిఎం లేకపోవడం తో పొదుపు సంఘాలకు ఆర్థిక సేవలు నిలిచిపోవడం పట్ల సంఘ సభ్యులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఎపిఎంను నియమించాలని పొదుపు సంఘాల సభ్యులు కోరుతున్నారు.

## ఆదివాసీల ఆవేదన దీక్షకు పలువురు సంఘీభావం

### ప్రభుత్వం తక్షణమే స్పందించి జీవో నెం.3 పునరుద్ధరించాలని డిమాండ్



గూడెంకొత్తవీధి నవంబర్ 6 ప్రభాతవార్త

మండలంలో రింతాడ కేంద్రం వద్ద ఆదివాసి నిరుద్యోగులు రెండవ రోజు నిర్వహించిన ఆది వాసీల ఆవేదన దీక్షకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతి నిధులు ఉద్యోగులు ఉపాధ్యాయ సంఘాలు సంఘీభావం ప్రకటించాయి. గిరిజన ప్రాం తంలో ఉపాధ్యాయ ఉద్యోగాల సాధన కోసం ఆదివాసి నిరుద్యోగులు, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు గిరిజన నిరుద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయటం ద్వారా లోకల్ క్యాడర్( ఉపాధ్యాయ) పోస్టులని స్థానిక ఆదివాసి అభ్యర్థులతో భర్తీ చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయ నియామకాల్లో ఆదివాసీల ఉద్యోగాలు ఆదివాసుల కేటాయించాలని, జీవో నెంబర్ 3ని పునరుద్ధరించాలని ఆదివాసుల ఆవేదన దీక్షలో నిరుద్యోగులు డిమాండ్ చేశారు.దేవరపల్లి సర్పంచ్ సిరిబల బుజ్జిబాబుఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరంజీవి, అన్ని పార్టీల నాయకులు పాల్గొని నిరుద్యోగులు నిర్వహిస్తున్న ఆవేదన దీక్షకు సంఘీభావం ప్రకటించారు. అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిరుద్యోగులు నిర్వహించిన దీక్షకు సంఘీభావం ప్రకటించి, సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు ముర్ల వెంకటరమణ, ఐటిఐ ఉద్యోగులు కోడా ఆనంద్, మన్యపుత్ర యువజన సంఘం అధ్యక్షులు రింతాడ ఉపసర్పంచ్ సోమేశ్ కుమార్, వంతల సిమోను, ఏ గాబ్రియల్, వంతల రాజు బాబు, కే.గోపాలరావు, అరడ రవి వర్మ, అరడ చిన్నబ్బాయి, సాగిన ధారబాబు, మర్రి అప్పారావు,వంతల వెంకటేశ్వర్లు, వంతల జోగేశ్వరరావు, వంతల రాజబాబు, పూజారి సత్తిబాబు, ముర్ల భూపతి, బౌడ అప్పారావు, గుంట కృష్ణ, అరడ విజయరాజు, విష్ణుమూర్తి, పూజారి నారాయణమూర్తి,ముర్ల బాలకృష్ణ, తమర్భ ఏసన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, BADI SUJATHA W/O BADI SURIBABU, previously called VANALA SUJATHA R/O 1-45, MAIN VEEDHI, DL PURAM, KOTTAREVU, SRIKAKULAM, now changed my name from VANALA SUJATHA to BADI SUJATHA Henceforth I will be called as BADI SUJATHA for all purposes.
(Ro.No.29873)

★ I,SAROJA MASILAMANI W/O RANGASWAMI MASIMALAI, previously called SAROJA MASIMALAI,R/O 33-11-15/3, FNO.4B, SUBEDAR RESIDENCY, ALLIPURAM, VIZAG, now changed my name from SAROJA MASIMALAI to SAROJA MASILAMANI Henceforth I will be called as SAROJA MASILAMANI for all purposes.
(Ro.No.29889)

★ I, RUKAIYA TAHERIBHAI CHHAPIWALA W/O CHHAPIWALA TAHERI previously called PACHMERIWALA RUKAIYA ALIASGAR R/O FNO.301, ANJANA BEACH RESORT APTS.,YENDADA, VIZAG, now changed my name from PACHMERIWALA RUKAIYA ALIASGAR to RUKAIYA TAHERIBHAI CHHAPIWALA Henceforth I will be called as RUKAIYA TAHERIBHAI CHHAPIWALA for all purposes.
(Ro.No.29907)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవల సిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



ఇండియన్ బ్యాంక్ (इंडियन बैंक)

శరభన్నపాలెం బ్రాంచ్, మెయిన్ రోడ్డు, కృష్ణదేవి పేట, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 531084.

బంగారు నగల వేలము నోటీసు

ఈ దిగువ ఉదహరించిన వ్యక్తులు బంగారు నగల హామీపై మా బ్యాంకు తాలూక దిగువ దాఖలా నందు అప్పు తీసుకుని బ్యాంకు నిబంధనల ప్రకారం అప్పు తీర్చనందున, వారి బకాయి చెల్లించి వారి యొక్క నగలు విడిపించుకోవలసిందిగా కోరుచూ నోటీసు ద్వారా తెలియజేసినప్పటికీనీ వారు ప్రతిస్పందించనందున, సదరు బంగారు నగలు ది.13-11-2024, బుధవారం సాయంత్రం గం॥ 4-00 లకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు ది.13-11-2024 మధ్యాహ్నం 3 గం॥లలోపు రూ.10,000/-లు ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| క్రమ సంఖ్య | ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | నికర బరువు మొత్తం గ్రాములలో |
|---|---|---|---|
| 1. | 7653129589 | రుత్తల గోవింద రావు, తండ్రి : వెంకి నాయుడు, 7-71(2), హై స్కూల్ రోడ్డు వీధి, ఎఎల్ పురం, కెడి పేట, గోలుగొండ మండలం, అనకాపల్లి జిల్లా - 531084. | 17.30 గ్రాములు |

ప్రదేశం : అనకాపల్లి, తేది : 06-11-2024 సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, శరభన్నపాలెం శాఖ



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఫార్మాసిటీ బ్రాంచ్ - 21123, లంకెలపాలెం, అనకాపల్లి జిల్లా - 531019. ఇ-మెయిల్ : sbi.21123@sbi.co.in

సంక్షిప్త డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీతల పేరు మరియు చిరునామా: శ్రీమతి బర్ల దైవగీత, భర్త : బర్ల దీన కుమార్, డి.నెం.27-1-82/1, ఫ్లాట్ నెం.310, ఎల్‌జి హోమ్స్ అపార్ట్‌మెంట్, విద్యా నగర్, శ్రీనగర్, గాజువాక, విశాఖపట్నం జిల్లా - 530026. శ్రీ బర్ల దీన కుమార్, తండ్రి : బర్ల సాంబ శివరావు, డి.నెం.27-1-82/1, ఫ్లాట్ నెం.310, ఎల్‌జి హోమ్స్ అపార్ట్‌మెంట్, విద్యా నగర్, శ్రీనగర్, గాజువాక, విశాఖపట్నం జిల్లా - 530026.యూనిట్: మెస్సర్స్ నయని బొటిక్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : బర్ల దైవగీత, భర్త : బర్ల దీన కుమార్, డి.నెం. 9-7-255, గాంధీ నగర్, కన్య థియేటర్ దగ్గర, గాజువాక, విశాఖపట్నం జిల్లా - 530026.

II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: MSME- CC-SBF-MUDRA : 41720842535, MSME-TL-SBF-MUDRA : 41720791600, HL CLSS: 39407832407, SBI SURAKSHA : 39517957136, INSTA HOME LOAN TOPUP: 41376108423.

III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.01-10-2024 నాటికి రూ.31,81,941/-(అక్షరాల ముప్పై ఒక్క లక్షల ఎనభై ఒక్క వేల తొమ్మిది వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలైనవి.

IV) డిమాండ్ నోటీసు తేది : 03-10-2024, ఎన్‌పిఏ తేది: 26-09-2024

V) ఆస్తి వివరములు: షెడ్యూలు-ఎ : అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, లంకెలపాలెం సబ్ డిస్ట్రిక్ట్, పరవాడ మండలం, గ్రేటర్ విశాఖ పరిధిలో, లంకెలపాలెం గ్రామం, సర్వే నెం.116 పార్ట్ లోని 4743.2 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "వైభవ గ్రాండ్" క్రింది అంతస్తు నందు 910 చ॥అ॥ల విస్తీర్ణంలో, స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల అసంపూర్ణ ఫ్లాట్ నెం.జి-17 యావత్తు ఆస్తి తేది.12.06.2020 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1353/2020 ప్రకారం శ్రీమతి బర్ల దైవగీత మరియు బర్ల దీన కుమార్ గార్ల పేరున కలదు. మొత్తం విస్తీర్ణం ఎ.0.98 సెంట్లు లేదా 4743.2 చ॥గ॥ల స్థలమునకు హద్దులు : తూర్పు: ఆర్.కె. మరియు రౌతు సన్యాసిరావు గార్లకు చెందిన భూమి, దక్షిణం : రోడ్డు, పడమర : ఆర్.కె.కు చెందిన భూమి, ఉత్తరం : సర్వసిద్ధి రామజోగారావు గారికి చెందిన భూమి. షెడ్యూలు-బి : అపార్ట్‌మెంట్ పేరు : వైభవ గ్రాండ్, ఫ్లోర్ నెం.: క్రింది అంతస్తు, ఫ్లాట్ నెం. : జి-17, ఫ్లాట్ ఏరియా : 910 చ॥అ॥లు (కామన్ ఏరియా & బాల్కానీలతో సహా), స్థలం యొక్క అవిభాజ్యపు వాటా : 40 చ॥గ॥లు.. ఫ్లాట్ నెం.జి-17నకు హద్దులు: తూర్పు : సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్, దక్షిణం : సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్, పడమర : వరండా, సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్, ఉత్తరం : సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్.

పైన చెప్పబడిన ఋణగ్రహీత'లు/హామీదారు'లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం మున్సిపల్ కాంప్లెక్స్ బ్రాంచ్ (20721), విశాఖపట్నం జిల్లా మరియు ఫార్మాసిటీ బ్రాంచ్ (21123), అనకాపల్లి జిల్లా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనల ననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు తిరిగి వచ్చినందున / ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున పత్రికా ముఖముగా మీకు మరల ఈ నోటీసు జారీ చేయుచుమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 06-11-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## సభ్యత్వ నమోదుపై దృష్టి సారించండి..



అనకాపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త

పార్టీ శ్రేణులు సభ్యత్వ నమోదుపై దృష్టి సారించాలని ఎలమంచిలి నియోజక వర్గం ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. మునగపాకలో బుధవారం ఆయన ముఖ్య నాయకులతో సమావేశమై మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగపాక గ్రామంలో సభ్యత్వ నమోదు ఎక్కువగా చేయాలని, తెలుగుదేశం పార్టీకి మునగపాక గ్రామం కంచుకోట అని, ఈ గ్రామం నుండి ఎక్కువ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును చేయించాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి దాడి ముసలి నాయుడు, కస్టర్ ఇంచార్జ్ మొల్లేటి సత్యనారాయణ, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి దొక్కా నాగభూషణం, గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ, యూనిట్ ఇంచార్జ్ విల్లూరి నర్సింగరావు, దాడి అప్పలనాయుడు, పెంటకోట శ్రీరామమూర్తి, వెలగా మురళి, బిలా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ద్వారా అభివృద్ధికి దోహదం చేయండి

### ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు



కశింకోట, నవంబర్ 6, ప్రభాతవార్త

పంచాయతీ ద్వారా గ్రామ అభివృద్ధి సాధ్యం అవుతుందని కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు అన్నారు. స్థానిక మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం బుధవారం జరిగింది. ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం అనకాపల్లి జిల్లా యాదవిధగా ఉంచాలి అని, మీడియా ద్వారా ప్రచారం వస్తుంది. ఎటు వంటి మార్పు చేయకూడదని అన్నారు, శాసన సభ్యులు కొణతాల రామ కృష్ణ సుజల స్రవంతిపై కృషి చేయండి అన్నారు. ప్రతి సమస్య పరిష్కారము అధికారులు కృషి చేయాలి అన్నారు, తహశీల్దార్ అడబాల శ్రీనువాసరావు దీపం పథకం విధి,విధణాలు పై అవగాహన కల్పించారు, ఆధార్ కార్డు మార్పులపై తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి దంతులూరి శ్రీధరరాజు, మండల ఉపాధ్యాక్షులు పెంట కోట జ్యోతి శ్రీను వాసరావు, నమ్మి మీనా గణేష్, ఎంపీడీఓ వి.వి. రవి కుమార్, సీడీపీఓ ప్రభావతి, ఏ.ఓ స్వప్న సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

## జీడి రైతులకు పంటల బీమాపై అవగాహన



గొలుగొండ నవంబర్ 6, ప్రభాతవార్త

రైతులు సాగు చేస్తున్న జీడి తోటలకు ప్రభుత్వం స్వచ్ఛంద బీమా పథకాన్ని అమలకు చర్యలు చేపట్టిందని మండల ఉద్యాన అధికారి ఎస్ శిరీష తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి బీమా పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రబీ సీజన్‌లో అధిక వర్షాలు, తుఫాను ప్రభావంతో అధిక తేమ ఉష్ణోగ్రతల కారణంగా దెబ్బతిన్న తోటలకు భీమ వర్తిస్తుందని తెలియజేశారు. ఎకరం విస్తీర్ణంలో దెబ్బతిన్న జీడి తోటలకు రూ.30,800 బీమా వర్తించేలా పథకాన్ని రూపొందించారని ఆమె అన్నారు. రైతులు ఎకరా జీడి తోటకు రూ.1,540 చెల్లించాలన్నారు. ఈ ప్రీమియం అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ (ఏఐసి) కి ఈనెల 15లోగా చెల్లించాలని తెలిపారు. జీడి పంటలపై బ్యాంకులో రుణం పొందిన రైతులు స్వచ్ఛంద డిక్లరేషన్ సమర్పిస్తే సరిపోతుందన్నారు. బ్యాంక్ రుణాలు పొందని రైతులు పిఎసిఎస్, బ్యాంకు అధికారులు, ఏఐసీ కంపెనీ ఇంచార్జ్ వి.దుర్గా మోహన్ (8886929474), ఫీల్డ్ కోఆర్డినేటర్ ను పూర్తి వివరాలకు సంప్రదించవచ్చు అన్నారు. గ్రామ సచివాలయం, నేషనల్ కార్పొరేషన్ ఇన్సూరెన్స్ పోర్టల్, (ఎన్.సి.ఐ.పి) ద్వారా కూడా రైతులు నేరుగా తమ ప్రీమియంను చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఈ పథకాన్ని పొందేందుకు భూ యజమాని ఆధార్ కార్డు, భూమి పత్రాలు, పంట సాగు ధ్రువీకరణ పత్రాలు, బ్యాంక్ పాస్ బుక్, ఫోన్ నెంబర్లతో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

## ఆధునిక వ్యవసాయంతో వరి పంటలో తెగుళ్లు నివారణ : ఏవో కే.సుధారాణి



గొలుగొండ అక్టోబర్ 6, ప్రభాతవార్త

రైతులు ఆధునిక వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని తద్వారా సాగులో తక్కువ ఖర్చుతో దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారిని కె.సుధారాణి అన్నారు. నాగన్నదొరపాలెం, జమ్మాదేవిపేట రెవెన్యూలో నిర్వహించిన పొలంపిస్తుంది కార్యక్రమంలో వరి పైరుపై ఆశించిన సుడిదోమ నివారణకు ప్రకృతి వ్యవసాయం పై వివరించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వరి పంటకు చుడిదోమవచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నందున చెస్ అనే మందు ఒక లీటరునీటిలోక 0.6మందును కలిపి పిచికారి చేయాలన్నారు. తద్వారా చుడు దోమ వ్యాప్తిని నివారించి పంటను కాపాడుకోవచ్చు ఉన్నారు. పంటల ఈ క్రాప్‌ను ప్రతి ఒక్కరు నమోదు చేయించుకోవాలని,ఈక్రాఫ్ ద్వారానే పండిన పంటను కొనుగోలు చేసే అవకాశం ఉందని రైతులకు తెలిపారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్నరేష్, రైతులు పాల్గొన్నారు.

## ఆయూష్ మిషన్‌పై ఒక్కరోజు శిక్షణ

### సాధారణ వ్యాధులు.. పొగాకు వినియోగంపై అవగాహన



గొలుగొండ నవంబర్ 6, ప్రభాతవార్త

జాతీయ ఆయుష్ మిషన్‌పై కృష్ణాదేవి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం డాక్టర్ కళావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాధారణ వ్యాధులు, పొగాకు వినియోగం ద్వారా సంక్రమించే వ్యాధులపై వివరించారు. ప్రధానంగా ప్రతి పౌరుడు తన జీవన విధానంలో ఖచ్చితమైన ఆహారపు అల వాట్లు ఉండాలని సూచించారు. కొన్ని రకాల రోగాలు సహకరించే వాటికి దూరంగా ఉండాలని, పొగాకు, గుట్కా, ఖైని వినియోగం ద్వారా క్యాన్సర్ వ్యాపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలియ జేశారు. వీటిపై గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది,ఆశా వర్కర్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆహారపు అలవాటులో తలెత్తిన వ్యాధిలో షుగర్ వ్యాధి ఒకటని ఆహార నియమాలు పాటించి శరీరాలు అలసట ప్రతినిత్యం ఉండాలన్నారు. తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమంలో వివరించారు. స్థానిక వైద్యాధికారి హరి ప్రవీణ్, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్‌పిఎస్, హెల్త్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు నమోదు



నక్కపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం బుధవారంతో చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున పిఆర్టియు, ఏపీటీఎఫ్ నాయకులు మం డలం లోని చేర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటర్ నమోదులో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు కళాశాల లెక్చరర్లను కలిసి నమోదు చేయించారు. చేర్పించిన నమోదు పత్రాలను నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయంలో పిఆర్టియు మండలశాఖ అధ్యక్షులు తోడు వెంకటరమణ,ప్రధాన కార్యదర్శి ప్రగడ శివాజీ, ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ అప్పలరాజులు అందజేశారు.

## మత్స్య గడ్డలో చేపల వేటకు వెళ్లి గిరిజనుడు గల్లంతు



ముంచంగిపుట్టు, నవంబర్ 6, ప్రభాతవార్త

మండలంలో గల సుజన కోట పంచాయతీ గొడుగుల పుట్టు గ్రామ సమీపంలో మత్స్య గడ్డలో బుధవారం చేపల వేటకు వెళ్లిన ఓ గిరిజనుడు ప్రమాదవశాత్తు గడ్డలో పడి గల్లంతయ్యాడు. అతని ఆచూకీ కోసం ఆయా గ్రామాల ప్రజలు నాటు పడవల సహాయంతో మత్స్య గడ్డలో గాలింపు చేపడుతున్నారు. అందుకు సంబంధించిన వివరాలు ఈ విధం గా ఉన్నాయి. గొడుగుల పుట్టు గ్రామానికి చెందిన పసనసురేష్. సొంబ్రన్న(49) బుధవారం గ్రామ సమీపంలో గల మత్స్య గడ్డలో నాటు పడవ సహాయంతో చేపల వేట చేస్తుండగా చేపల వలయ క్రమంలో ప్రమాదవశాత్తు కాలజారి గడ్డలో పడిపోవడంతో ఈ సంఘటనను గమనించిన స్థానికులు హుటా హుటిన మత్స్య గడ్డ వైపు పరుగులు తీసి అక్కడికి చేరే లోపు సొంబ్రన్న అప్పటికే గడ్డలో మునిగిపోయాడని స్థానికులు తెలిపారు. నాటు పడవ గడ్డలో తేలుతూ కనబడడంతో ఆ పడవను గ్రామస్తులు ఒడ్డుకు తీసుకువచ్చారు. అనంతరం గొడుగుల పుట్టు గ్రామస్తులు మూడు నాటు పడవల సహాయంతో మచ్చ గడ్డ చుట్టుపక్కల ప్రాంతాలు అంతటిని జల్లెడ పట్టారు. అయినప్పటికీ ఆ గిరిజనుడి ఆచూకీలభ్యం కాలేదు. విషయం తెలుసుకున్న సుజన కోట సర్పంచ్ వెంగళ రమేష్, తోపాటు పలువురు వైసీపీ నేతలు మండల తాసిల్దార్ కార్యాలయానికి చెందిన ఆర్ఐ రవికుమార్, రెవెన్యూ సిబ్బంది, మహిళా పోలీసులు, సంఘటన స్థలానికి చేరుకుని సంఘటన వివరాలను స్థానికులను అడిగి తెలుసుకుని గాలింపు చర్యల్లో పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటల వరకు గిరిజనుడి ఆచూకీ కోసం మచ్చ గడ్డలో నాటు పడవల సహాయంతో ఎంత గాలించినప్పటికీ ఆచూకీ లభ్యం కాకపోవడంతో చీకటి పడటంతో గాలింపు చర్యలను ఆపివేశారు. గల్లంతైన గిరిజనుడు సొంబ్రన్నకు భార్య కుమారుడు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయామని తమను ప్రభుత్వం ఆదుకుని న్యాయం చేయాలని గళం తైన గిరిజనుడి భార్య రంభ, కుమారుడు వినోద్ కుమార్, కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

## ఘనంగా మూడో విడత హెచ్‌పివి వ్యాక్సిన్

నక్కపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద మానవసేవ ట్రస్ట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది సంయుక్తంగా పాఠశాల ఆవరణలో బుధవారం హెచ్‌పివి వ్యాక్సినేషన్ మూడో విడత కార్యక్రమాన్ని ఘనంగా పూర్తి చేశారు. దీనిలో భాగంగా 364 మంది విద్యార్థులకు వ్యాక్సిన్ ద్వారా రక్షణ కల్పించామని నిర్వాహకులు తెలిపారు. దీని ద్వారా గర్భస్థ సర్వైకల్ క్యాన్సర్ నివారణ సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో హోమీబాబా క్యాన్సర్ ఆసుపత్రి పూర్వ డైరెక్టర్ డాక్టర్ దిగుమర్తి రఘునాథ్ రావు, డాక్టర్ లీల, డాక్టర్ల బృందం పాల్గొన్నారు.



పాఠశాల చైర్మన్ కమిడి బాబురావు, గ్రామ ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు అయినంపూడి మణి రాజులు మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన మానవసేవ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. పాఠశాలప్రధానోపాధ్యాయుడు ములుపూరి మూర్తి రాజు మాట్లాడుతూ పాఠశాల పూర్వ ప్రధాన ఉపాధ్యాయులు కోడి శ్రీనివాసరావు చొరవ తీసుకొని విద్యార్థులకు భవిష్యత్తులో ఎటువంటి వ్యాధులు సంభవించకుండా మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని వారికి విద్యార్థులు రుణపడి ఉంటారని అన్నారు. పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు (మణి రాజు) మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమం ఎంతో మంది జీవితాలకు ఉపయోగపడుతుందని అందుకు బాట వేసిన పూర్వ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావును అభినందిస్తున్నామని అన్నారు.

## రామారాయుడుపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



ఎలమంచిలి, నవంబర్ 6, ప్రభాతవార్త

మండలం రామరాయుడు పాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ వారు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పి.మోహన్ రావు మాట్లాడుతూ వరి పంటలో ముఖ్యంగా ఈ సంవత్సరం ఎక్కువగా ఎలుకుల నష్టం ఎక్కువగా ఉంది కావున రైతులు పొలం గట్లును ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకొని గడ్డి లేకుండా చేసుకోవాలని, గట్లు మీద కన్నాలను గుర్తించి కన్నాలలో రైతులు సమూహికంగా చెయ్యాలని ఎక్కువగా ఉన్నట్లు అయితే అల్యూమినియం టాబ్లెట్స్ ,బ్రమోడియోలిని టాబ్లెట్స్ ఒక ఎకరానికి 50- నుంచి 60 వేయాలని సూచించారు. వేసిన పొట్ట దశకు చేరుకుంటుంది కావున పొటాష్ ఎరువు వేయాలని నేరుగా పొటాష్ వేయవచ్చు అని లేదా అతి తక్కువ మోతాదు యూరియా లో కలిపి వరి పొలములో వేయాలని, పొలంలో కాళి బాటలు తీసిన వెంబడి దోమలు లేదా ఏమైనా పురుగులు లేదా తెగుళ్ళు బెడద ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకోవాలని దానికి సరిపడ అధికారులు సిఫారసు చేసిన పురుగు మందులు పిచికారీ చేసుకుంటే పంటలను చీడ పీడలు నుంచి తప్పించి కోవచ్చు అని రైతులకు తెలియజేశారు. మండలములో పొటాష్ ఎరువు ఎలమంచిలి పులపర్తి రైతు సేవ కేంద్రములో అందు బాటులో ఉంది కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న రబీ పంటల దృష్ట్యా మినుములు, పెసలు విత్తనములతో పాటుగా చోడి (రాగి,) విత్తనములు మండల కేంద్రంలో అందుబాటులో ఉంటాయని రైతులకి తెలియజేశారు. గొర్లె బాబూరావు, సిద్దిల్ల అప్పారావు, గొర్లే మురళీ మోహన్ రావు, వ్యవసాయ సహాయకులు అరుణ, దండి నూకు నాయుడు, అంకిరెడ్డి నాగేశ్వర్ రావు తదితర రైతులు పాల్గొన్నారు

## ప్రమాదపుటంచుల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



నక్కపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని నెల్లిపూడి వినాయకుడి గుడి సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ గుడిని ఆనుకుని ఉండడం వల్ల ఏ క్షణం ఏం జరుగుతుంది అనే భయాందోళనలో గ్రామస్తులు ఉన్నారు. ఈ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అక్కడ ఆనుకొని ఉండటం వలన కొద్ది రోజుల క్రితం రెండు మూగజీవులు మృత్యువాత పడిన విషయం తెలిసినదే.!ఎక్కువగా ఈ ప్రాంతంలో జనసంచారం ఉంటుంది అటువంటి ప్రదేశంలో ఈ ట్రాన్స్ఫార్మర్ ఉండడం వలన ఏ క్షణం ఏం జరుగుతుందని భయంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వేరే చోటుకు తొలగించాలని సర్పంచ్ కొలుకులూరు సురేష్ వర్మ, ఎంపీటీసీ తంగెళ్ల కృష్ణ, గ్రామస్తులు కలిసి రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో ఎలక్ట్రికల్ ఏఈ కృష్ణకు బుధవారం వినతిపత్రం అందజేశారు. స్పందించినవి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మార్పుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ ట్రాన్స్ఫార్మర్ వేరే చోటకు మార్పు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జాతీయ స్థాయి టైక్వాండో పోటీలకు ఎలమంచిలి క్రీడాకారులు ఎంపిక : కోచ్ నాగిరెడ్డి సత్యనారాయణ



ఎలమంచిలి, నవంబర్ 6, ప్రభాతవార్త

జాతీయ స్థాయి టైక్వాండో పోటీలకు ఎలమంచిలి క్రీడాకారులు నలుగురు ఎంపికయ్యారని టైక్వాండో కోచ్ నగిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. సత్య స్పోర్ట్స్ అకాడమీకి చెందిన యు.జయశ్రీ, టి.శ్వేత, పి.సుస్మిత, ఎన్.మోహిత్‌లు ఇటీవల జరిగిన పలు రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించడంతో వీరు జాయితీ స్థాయిలో పాల్గొంటున్నట్టు తెలిపారు. జయశ్రీ- జెఎన్టియు, శ్వేత -ఆంధ్ర యూనివర్సిటీ తరపున నెల 12 నుంచి 15 తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలోనే అమృత్సర్‌లో గురునానక్ దేవ్ యూనివర్సిటీలో జరిగే జాతీయ యూనివర్సిటీ టైక్వాండో పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. పోలవరపు సుస్మిత, నగిరెడ్డి మోహిత్‌లు అండర్ 17 స్కూల్ గేమ్స్ ఆంధ్రప్రదేశ్ జట్టు నుంచి ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు మధ్యప్రదేశ్‌లోని విధాషిలో జరిగే జాతీయ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టైక్వాండో పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. కాగా క్రీడాకారులను యూనివర్సిటీ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సభ్యులు, పిఈటిలు అభినందించారు.

## ప్రశాంతంగా ముగిసిన రీసర్వే గ్రామసభలు

### పరిష్కారానికి కృషి చేస్తా: తహశీల్దార్ నరసింహమూర్తి



నక్కపల్లి,నవంబర్ 6, ప్రభాతవార్త

అక్టోబర్ 17 నుంచి నవంబర్ 5 వరకు పలు రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన రీసర్వే గ్రామ సభలు ప్రశాంతంగా ముగిసేయని తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తి బుధవారం తెలిపారు. ఈ రీ సర్వే గ్రామాల్లో పలు రైతుల నుంచి భూములకు సంబంధించిన చిన్న చిన్న సవరణలు కూడిన 342 వినతి పత్రాలు అందాయని చెప్పారు. రిసర్వేకి సంబంధించిన పిటిషన్లుతోపాటు భూములకు సంబంధించిన పలు సమస్యలపై 48 పత్రాలు వచ్చాయని తెలిపారు. వచ్చిన వాటిని రెవిన్యూ కార్యదర్శిల సమక్షంలో పూర్తిస్థాయిలో రికార్డుల ఆధారంగా విచారణ జరిపి నవంబర్ నెలాఖరులోగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఆయనతోపాటు ఉపతహశీల్దార్ అన్నాజీ రావు, మండల సర్వేర్ సత్తిబాబు, ఇన్చార్జ్ ఆర్ఐ కన్నబాబు, పలువురు విఆర్వోలు ఉన్నారు.

## జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారిగా గిడ్డి



అనకాపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారిగా గిడ్డి అప్పారావు నాయుడు బుధవారం డీఈవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పెనుమత్స కృష్ణంరాజు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మపాల వెంకట రమణ, నక్కా శ్రీనుబాబు, జిల్లా గౌరవ అధ్యక్షులు కోట్ని రాంబాబు, ఉపాధ్యక్షులు నూకేశ్వరరావు తదితరులు కలిసి అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు.

## అగ్ని బాధితులను పరామర్శించిన బోడపాటి



నక్కపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త

ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన మండలంలోని చిన్న తీనార్లకు చెందిన ఆ కుటుంబాన్ని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు బుధవారం పరామర్శించారు. నిత్యావసర సరుకులు అందజేశారు. సర్వం కోల్పోయిన కుటుంబాన్ని ఓదార్చి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఇల్లు మంజూరు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు పరామర్శించిన వారిలోఉపమాక పంచాయతీ జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాము గణేష్, జనసేన పార్టీ నాయకులు ఒమ్మి మురళి, బంగార్రాజు, ఎలమంచిలి చంద్రరావు, సుంకర సాయి చిన్న ఎరుపల్లి సత్య శ్రీను పిక్క గోవిందు మెరుగు మహేష్ సూర్య అబ్దుల్ ఖాదర్ జిలాని బోడపాటి శీను జన సైనికులు ఉన్నారు.




## కసింకోట పోలీస్ స్టేషన్లో మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

### 41 నోటీస్ ఇచ్చి విడుదల చేసిన పోలీసులు -పెట్లను పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి వైసీపీ ఇన్‌చార్జి మలసాల భరత్ కుమార్



కసింకోట, నవంబర్ 6, ప్రభాతవార్త

నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇంచార్జ్ పెట్ల ఉమా శంకర్ గణేష్‌ను నర్సీపట్నం టౌన్ సిఐ గోవిందరావు, రూరల్ సీఐ రేవతమ్మ, నక్కపల్లి సిఐ ఎల్ రామకృష్ణ ఆధ్వర్యంలో కసింకోట పోలీస్ స్టేషన్కు తరలించారు. ఇటీవల నర్సీపట్నం నియోజవర్గంలో గబ్బాడ ఇసుక రీచ్ నుండి కంటైనర్ లారీలతో అక్రమంగా ఇసుకను తరలించినందుకు వైసీపీ నాయకులు ప్రశ్నించడంతో అక్రమంగా వారిని అరెస్టు చేయడంతో అక్రమ ఇసుకను రవాణాను అరికట్టాలని, వైసీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు నిలుపుదల చేయాలని పెట్ల ఉమాశంకర్ గణేష్ నర్సీపట్నం పోలీస్ స్టేషన్ వద్ద శాంతియుత నిరసన కార్యక్రమాన్ని చేపట్టడంతో శాంతి భద్రతలు భంగం కలగకుండా ముందస్తుగా పోలీసులు సుమారు 150 మంది వైసీపీ నాయకులను కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి వారిని జిల్లాలోని పలు పోలీస్ స్టేషనులకు తరలించారు. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్‌ను, కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లి దొరను, వైసీపీ పట్టణ అధ్యక్షుడు యాక శివప్రసాద్ ను, వైసీపీ యువ నాయకులు చింతకాయల వరుణ్ను అరెస్టు చేసి కసింకోట పోలీస్ స్టేషన్కు తరలించారు. వీరిని కసింకోట పోలీస్ స్టేషన్లో డిఎస్పీ అప్పారావు, సీఐ అల్లు స్వామి నాయుడుకు అప్పగించారు. పెట్ల ఉమా శంకర్ అరెస్టు విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి వైసీపీ ఇన్చార్జ్ మంచాల భరత్ కుమార్, కసింకోట అనకాపల్లి మండల పరిషత్ అధ్యక్షులు కలగా లక్ష్మీ గున్నయ్యనాయుడు, గొర్లి సూరిబాబు, కసింకోట జడ్పిటిసి దంతులూరి శ్రీధర్రాజు, కసింకోట వైస్ ఎంపీపీలు నమ్మి మీనాగణేష్, పెంటకోట జ్యోతి, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు మలసాల కిషోర్, కే ఎం నాయుడు, కసింకోట మండలంలో గల సర్పంచులు, వైసీపీ కార్యకర్తలు నాయకులు పెట్ల ఉమాశంకర్ గణేష్ ను పరామర్శించారు. సాయంత్రం ఐదు గంటలకు మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్కు 41 నోటీసు ఇచ్చి పోలీసులు విడుదల చేశారు.

## బాధ్యతగా సోషల్ ఆడిట్ నిర్వహించాలి : ఎండిఓ దెందుకూరి



నక్కపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో 17వ విడత గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన సామాజిక తనిఖీల కార్యక్రమంలో భాగంగా నిర్వహించే బాధ్యులు బాధ్యతగా నిర్వహించాలని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం సోషల్ ఆడిట్ విషయమై రాష్ట్ర సామాజిక తనిఖీలు విభాగం బాధ్యులు ఎం.నాగరాజు, డిఆర్పీలు కలసిమండలం లోని గ్రామాల్లో సామాజిక తనిఖీ ఏ విధంగా ప్రారంభించాలి అనే విషయంపై పూర్తిస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా ఎండిఓ దెందుకూరి సీతారామరాజు మాట్లాడుతూ మండలంలో ఎటువంటి చెడ్డ పేరు రాకుండా తనిఖీలు విభాగం కష్టించి పనిచేసి సరైన నివేదిక తయారు చేయాలని కోరారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మాట్లాడుతూ మండలంలో సామాజిక తనిఖీలు విభాగానికి వచ్చిన బాధ్యులు ప్రతి ఒక్కరు గౌరవప్రదంగా గ్రామాల్లో రికార్డులు పరిశీలించాలని సూచించారు. సామాజిక తనిఖీల కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని అందుకు వీఆర్పీలులు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీల రికార్డులను వారికి అందజేయాలని ఎస్ఆర్పిలు కోరారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ జగన్, గ్రామీణ ఉపాధి పథకం ఏపీవోలు భాగ్యలక్ష్మి, ఈశ్వరరావు ఉన్నారు.

## బిఎల్వోలతో సమావేశం..

### ఓటర్ మార్పులు చేర్పులపై ప్రత్యేక క్యాంపులు : ఈ ఆర్వో మనోరమ



ఎలమంచిలి, నవంబర్ 6, ప్రభాతవార్త

పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలతో సమావేశమైన ఈఆర్వో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మనోరమ. ఈ సందర్భంగా మనోరమ మాట్లాడుతూ ఎలమంచిలి మున్సిపాలిటీ మండలంలో బదిలీలపై కొత్తగా వచ్చిన బిఎల్వోలు పూర్తి సమాచారాన్ని సేకరించుకోవాలని గతంలో ఉన్న సమాచారంతోపాటు పూర్తి సమాచారంతో ఉండాలని సూచించారు. ఈ నెల 9,10,24 ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు ముఖ్యంగా ఆరు ఏడు ఎనిమిది ఫార్మ్ల మీద ఈ క్యాంపు నిర్వహణ జరుగుతుందని తెలియజేశారు 6 నమోదు 7 తొలగింపు 8 చేర్పులు మార్పులపై శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా ఒకటి ఒకటి 2025 నాటికి 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేయించుకోవాలని దీనిపై బిఎల్వోలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరహాలు డిప్యూటీ తహశీల్దార్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## 104 సిబ్బందికి వేతనాలు చెల్లించాలని వినతి



ఎటపాక, నవంబర్ 6, ప్రభాతవార్త

రంపచోడవరం చింతూరు డివిజన్ 104 ఉద్యో గులు అరబిందో యాజమాన్యం నుండి రావలసిన బకాయిలను కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకొని 104(సిబ్బంది) ఉద్యోగులకు న్యాయం చేయాలని, చింతూరు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పులయ్యకి ఆరోగ్యశ్రీ డిసి డాక్టర్ దేవిడ్‌కి, 104 సిబ్బంది బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, కుటుంబాలను పోషించటం కోసం చాల కష్టాలను ఎదుర్కోవలసి వస్తుందనివారు వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజా దనము వృధాకాకుండా చూడాలి అని 2020 తదుపరి విధుల్లో చేరిన డ్రైవర్, డి.ఈ.ఓకు జి.ఓ 7 చేర్చాలి అలాగే వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి.యఫ్ తిరిగి చెల్లించాలని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 104 డిఇఓలు పోశయ్య, కె రమేష్, మనోహర్, డ్రైవర్లు కోట్ల పవన్ కుమార్ ,శ్రీనివాస్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా చోరీ సొత్తు స్వాధీనం : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త



పలు ప్రాంతాల్లో దోపిడీలకు పాల్పడిన దొంగలను అదుపులోకి తీసుకుని వారి నుంచి భారీగా చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాయకరావుపేట, పరవాడ ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడిన వారిని తమ సిబ్బంది పకడ్బందీగా పట్టుకున్నారని అన్నారు. పాయకరావుపేట 4 కేసుల్లో 8 గ్రాముల బంగారం, 2.120 కేజీల వెండి, 2 కేజీల ఇత్తడి, 15 జతల బట్టలు, ఒక హోమ్ థియేటర్, 2 టీవీలు, 1,240 కేజీల బరువు తూచే ఇనప గుళ్ళు స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను పాయకరావుపేట పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. అలాగే పరవాడ పోలీస్ స్టేషన్ చోరీ కేసులో బంగారు పుస్తెల తాడు 2 తులాలు, ఒక బంగారం చేతివేలి ఉంగరం చిన్నది, ఒక జత వెండి పట్టీలు 10 తులాలు, ఒక మొబైల్ ఫోను ను పరవాడ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 5 కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రూ.2,31,024 విలువగల చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పాయకరావుపేట చెందిన నాలుగు చోరీ కేసుల్లో బుధవారం ఉదయం పాయకరావుపేట, ఆర్టీసీ కాంప్లెక్స్, వాటర్ ట్యాంక్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. పై కేసుల్లో నిందితులను అరెస్ట్ చేసి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్న సందర్భంగా పాయకరావుపేట ఇన్స్పెక్టర్ అప్పన్న, సిసిఎస్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, పరవాడ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావు, సిసిఎస్ సిబ్బందిని, క్లూస్ టీం, ఐటీ కోర్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ మీడియా సమావేశంలో అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహన్ రావు, పరవాడ సబ్ డివిజన్ డి.ఎస్.పి కె.వి.సత్యనారాయణ, పరవాడ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, పాయకరావుపేట ఇన్స్పెక్టర్ అప్పన్న, పాయకరావుపేట ఎస్సై పురుషోత్తం, పరవాడ ఎస్సై కృష్ణారావు ఇతర అధికారులు సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇసుకను తొలగించారు..

డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని సోవ్వా రహదారి బలియా గూడ సమీపంలో మార్గమధ్యలో గుర్తుతెలియని వ్యక్తులు ఇసుక రహదారి మధ్యలో కోయడంతో ఆ రహదారిలో రాకపోకుండా సాగిస్తున్న ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు చూడు ఇబ్బందులు పడుతున్నారు. కొంత మంది అదుపుతప్పి ప్రమాదానికి గురవుతున్నారు. వారం రోజులు గడుస్తున్న వాటిని తొలగించడం లేదని, అధికారులు స్పందించి రోడ్డుపైన వేసిన ఇసుకను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. ఇటువంటి వ్యక్తులను చర్యలు తీసుకోవాలని ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారులకు ఘన సన్మానం

డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని పోతంగి గ్రామ సచివాలయ పరిధిలో పనిచేస్తున్న వీఆర్వో ఝాన్సీ లక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, లైన్మెన్ నిరంజన్ బదిలీ సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బంది బుధవారం బదిలీపై వెళ్తున్న అధికారులను సర్పంచ్ వెంకటరావు, సిబ్బందితో కలిసి సాల్వతో సత్కరించారు. విఆర్వో ఝాన్సీ లక్ష్మి అరకులోయ మండలం కొత్తపల్లి గూడ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ తూటంగి సచివాలయం, లైన్మెన్ నిరంజన్ గసభ పంచాయతీ బదిలీ అయినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది లక్ష్మణ్, నాగేంద్ర, ప్రసాద్, కరణ్,మాధురి, కిరణ్మయి పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి : ర్యాలీ చేసిన వివోఏలు

డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 6, ప్రభాతవార్త




వెలుగు డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న వివో ఏళ్లకు మూడు సంవత్సరాలకాల పరిమితి సర్క్యులర్ ను రద్దు చేయాలని ఆరు నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ డుంబ్రిగుడ మండల కేంద్రంలో అరకు –పాడేరు జాతీయ రహదారిలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెలుగు ఏపీఎం శ్రీరాములుకు వినతిపత్రం అందజేస్తారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పోతు రాజు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఇదే వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న విఓఏ ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని పిఓఏలకు మూడు సంవత్సరాల కార పరిమితి సర్కులర్ రద్దు చేయాలని, ఆరు నెలల బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని, రాజకీయ వేధింపులు తొలగింపులు ఆపాలని, లాంగ్ పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఓఏలు భాస్కర్ రావు, శ్రీనివాసరావు, దేవి, జమున, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిఓ నెం.3పై వైసీపీకి మాట్లాడే నైతిక హక్కు లేదు..

### టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,నవంబర్6, ప్రభాతవార్త



జిఓ నెం3పై వైసీపీ నాయకులు టీడీపీ ప్రభుత్వంపై విమర్శించే నైతిక హక్కు లేదని,గత ఐదేళ్లలో గిరిజన ప్రాంతానికి వైసిపి ప్రభుత్వం చేసింది శూన్యం అని మాజీ మంత్రి, టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం అయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జిఓ నెం3 పై వైసీపీ నాయకులు టీడీపీ ప్రభుత్వంపై విమర్శించే నైతిక హక్కు లేదని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ వైసీపీ పార్టీపై ఘాటు విమర్శలు చేశారు. వైసిపి నాయకులు జీవో నెం. 3 వెంటనే అమలు చేయాలని టీడీపీ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేయడంతో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఐదేళ్ల నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వంలో జీవో నెం 3పై కనీసం రివ్యూ పిటిషన్ వేయలేదని కనీసం ట్రైబల్ అడ్వైజర్ కమిటీలో జీవో నెం.3 పై ఒక చర్చ కూడా జరగలేదని కనీసం జీవో నెం 3 పునరుద్ధరణ చేయాలని జగన్ ప్రభుత్వంలో టీ.ఏ.సి లో ఒక తీర్మానం కూడా చేయలేని దౌర్భాగ్య పరిస్థితి నాడు జగన్ ప్రభుత్వంలో ఏర్పడిందని కనీసం నాడు రాష్ట్ర అసెంబ్లీలో జీవో నెం 3పై చర్చ జరుపలేని మీకు టీడీపీని విమర్శించే నైతిక హక్కు లేదని తెలుగుదేశం పార్టీ హయాంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 275 జీవో తెచ్చి ఆదివాసీ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చే విధంగా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో జీవో నెం. 3 తెచ్చి ఆదివాసీ ప్రాంతంలో ఆదివాసులకే ఉద్యోగాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని నాడు గత వైసీపీ ప్రభుత్వంలో కనీసం ఒక్క డీస్సి కూడా తీయలేని దౌర్భాగ్యమైన పార్టీ వైసీపీ పార్టీ అని నిరుద్యోగులకు మోసం చేసిందన్నారు.జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి శున్యం కాబట్టి రాష్ట్ర ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని గిరిజన ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కోట్ల రూపాయలు అభివృద్ధి నిధులు విడుదల చేస్తునందని వైసీపీ ప్రభుత్వంలో కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు నిరుద్యోగులకు,భవన,కార్మికులకు ఉద్యోగులకు పూర్తిగా అన్యాయం చేశారు. కాబట్టే వైసీపీకి ప్రజలు గుణ పాఠం చెప్పారని ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిగా నెరవేర్చామని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ స్పష్టం చేసారు.ఈ సమావేశంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ,శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు,లక్ష్మీపేట మాజీ సర్పంచ్ సరంజి ప్రసాద్,అరకు అసెంబ్లీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్క అచ్చిబాబు,క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్,టీడీపీ నాయకులు జంపరంగి తిరుపతి,అశోక్,బుక్కు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ ప్రవర్తనా నియమావళి నవంబర్ 4 నుంచి అమలు

### జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు,నవంబర్6, ప్రభాతవార్త



తూర్పు–పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి ఉప ఎన్నికల సందర్భంగా మోడల్ ప్రవర్తనా నియమావళి రంపచోడవరం మరియు చింతూరు డివి జన్లకు నవంబర్ నాలుగు నుంచి అమలులో వుంది అని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. మండల స్థాయి బృందాలను ఎంసిసి, బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ సమావేశ వీడియో కవరేజ్ కోసం, సందర్శనలను రికార్డ్ చేయడానికి ప్రత్యేక వీడియో బృందాలను పర్యవేక్షించడానికి నియమించబడ్డారని తెలిపారు. మంత్రులు, ఇతర ముఖ్యమైన రాజకీయ కార్యకర్తలు, అదే రోజు సాయంత్రం వీడియో రికార్డింగ్ చూసి, ఏదైనా ఉల్లంఘన జరిగితే ఉన్నత అర్ఓ, ఏఆర్ఓ, ఇతర సంబంధిత అధికారులకు నివేదించాలని తెలిపారు.

## పాత బాలారంలో అగ్నిప్రమాదం

### రెండు పూరిళ్లు దగ్ధం.. బాధిత కుటుంబాలకు సర్పంచ్ ఆర్థిక సాయం

పాడేరు,నవంబర్6, ప్రభాతవార్త



కొయ్యూరు మండలంలోని పాత బాలా రంలో ఈ మంగళవారం రాత్రి జరిగిన ఓ అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన నాగులపల్లి అర్జున్, నాగులపల్లి కొండబాబు కుటుంబాలకు చెందిన రెండు పూరిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీనితో ఇంట్లో సమస్త సామాగ్రి కాలి బూడిద వడంతో రెండు బాధిత కుటుంబీకులు కట్టుబట్టలతో మిగిలారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తోనే ఈ ప్రమాదం సంభవించినట్టు ప్రాథమికంగా నిర్ధారణ అయింది.

### బాధితులకు సర్పంచ్ అప్పన అప్పలనరస ఆర్థిక సాయం..

ఇదిలా ఉండగా బాధిత కుటుంబాలను బుధవారం పరామర్శించిన స్థానిక సర్పంచ్ అప్పన అప్పలనరస తక్షణసాయంగా తనవంతుగా రూ.10వేలు అందించారు. అంతేగాక ప్రభుత్వం నుండి తగు నష్టపరిహారం త్వరితగతిన మంజూరయ్యేలా తహశీల్దార్ ఎంపీడీవోతో మాట్లాడతానని ఆమె బాధితులకు హామీ ఇచ్చారు. అంతేగాక దాతల సాయంతో రెండు బాధిత కుటుంబాలకు రేకుల షెడ్ల నిర్మించడానికి తన వంతు కృషి చేస్తానని బాధిత కుటుంబీకులకు భరోసా ఇచ్చారు.

## 8న విద్యుత్ సరఫరాకు అంతరాయం: విద్యుత్ శాఖ పాడేరు ఈఈఏఎవిఎన్ ఏం.అప్పారావు

పాడేరు, నవంబర్ 6, ప్రభాతవార్త

ఈ నెల 8వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు సబ్ స్టేషన్ పరిధిలోని ఫీడర్ మరమ్మతులు నిమిత్తం పలు మండలాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవిఎన్ ఏం.అప్పారావు బుధవారం పేర్కొన్నారు. ముంచంగిపుట్టు సబ్ స్టేషన్‌లోని 11కెవి మాకవరం ఫీడర్ పరిధిలోని గ్రామాలైన సూకవరం బరద వనగుమ్మ, కించయిపుట్టు గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండును. హుకుంపేట సబ్స్టేషన్‌లోని 11కెవి బాకూరు ఫీడర్ పరిధి గ్రామాలైన అయిన అడ్డుమండ, సన్యాసమ్మపాలెం, అండిభ, జంబులపుట్టు, బూరాజుపల్లి పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించ వలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు కోరారు.

## ప్రజా ఫిర్యాదుల నిర్వహణ ప్రక్రియపై అవగాహన

### జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ

పాడేరు, నవంబర్6, ప్రభాతవార్త



ప్రజా ఫిర్యాదుల నిర్వహణ ప్రక్రియపై అధికారులకు పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో జిల్లా అధికారులకు మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ నిర్వహణపై బుధవారం ఒక రోజు వర్కుషాపు నిర్వహించారు. అర్జీలను ఆన్లైన్ నమోదు, ఎండార్సుమెంటు వేయడం వంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.జి.ఆర్.ఎస్. వెబ్సైట్లో నమోదు చేసిన ఫిర్యాదులను మూడు దశలలో ఆడిట్ చేయడం జరుగుతుందన్నారు. వెబ్సైట్ను ప్రతీ రోజు ఉదయం సాయంత్రం అధికారులు పరిశీలించి ఫిర్యాదు తమ శాఖకు చెందినదా లేదా అని పరిశీలించి తగిన పరిష్కారం చేయాలని చెప్పారు. అర్జీలపై సక్రమంగా ఎండార్సుమెంటు వేయాలని స్పష్టం చేసారు. ఫిర్యాదు అందిన తరువాత నిర్దేశించిన అధికారి అర్జీదారుని ఇంటికి వెళ్లి ఆయనతో ఫోటో తీసుకుని వెబ్సైట్లో నమోదు చేయాలన్నారు. నిర్దిష్టమైన కాల పరిమితిలో ఫిర్యాదులు పరిష్కారం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ నిర్దిష్టమైన గుడువు లోగా ఫిర్యాదులు పరిష్కారం చేయాలని చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెడుతోందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. జాప్యం చేయకుండా తగిన విధంగా ఎండార్సుమెంటు వేసి ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. ఆర్థిక పరమైన, ఆర్థికేతర సమస్యలు పరిష్కారం జరిగేవిధంగా ఎండార్సుమెంటు వేయాలన్నారు. అర్జీని సమగ్రంగా పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని చెప్పారు. పరిష్కారం కాకపోతే ఎందుకు పరిష్కారం కాలేదో అర్జీదారునికి తెలియ జేయాలన్నారు. పరిష్కారంలో అధికారులు చేయవలసి కల్పించారు. ఫిర్యాదుల అంశాలకు అవగాహన ఈ వర్కుషాపులో పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి.ఆర్.ఓ పద్మలత, ఎస్ డిసి భవాని, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి వి.ఎస్. ప్రభాకర రావు, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందరబాబు, జిల్లా పంచాయతీ అధికారి బి.లవరాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎన్. కుమార్, సిపిఓ ఎస్.ఎస్.ఆర్.కె.పట్నాయక్, గిరిజన సంక్షే శాఖ ఇంచార్జి డి. డి. ఎల్. రజని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డా. విశ్వామిత్ర, సెరీ కల్చర్ ఎ.డి . అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నీటి పొదుపుతోనే భవిష్యత్తు

డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 6, ప్రభాతవార్త



నీటిబొట్టు పొదుపుతోనే భవిష్యత్తు తరాలను ఉపయోగకరంగా ఉంటుందని ఎంపీపీ ఈశ్వరి, జెడ్పిటిసి సభ్యురాలు జానకమ్మ అన్నారు. మండల కేంద్రంలోనే కేజీబీవీలో జలసంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞను చేపట్టారు. పచ్చదనంతోపాటు నీటి సంరక్షణకు తోడ్పాటునివ్వాలన్నారు. నీటి వనరుల సంరక్షణకు కలిసి కట్టుగా బాధ్యతగా తీసుకోవాలన్నారు. వృథా నీటి అడ్డుకట్టతో సురక్షిత తాగునీటితోపాటు వ్యవసాయ అభివృద్ధికి దోహదపడుతుందని వారన్నారు. ఎంపీడీవో ప్రేమ్సాగర్, సర్పంచి వెంకటరావు, మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య గుండం అభివృద్ధికి చర్యలు: ఐటిడిఎ పీ.ఓ.అభిషేక్ హామీ

పాడేరు, నవంబర్6, ప్రభాతవార్త



మత్స్య గుండం సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని పంచాయతీ సర్పంచ్ శాంత కుమారి, బీజేవైఎం నాయకులు పాంగి మత్స్య కొండ బాబు, మినుముల గోపాల పాత్రుడు పాడేరు ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా మత్స్య గుండం అభివృద్ధికి నోచుకోలేదని, ప్రస్తుతం ఎన్డిఏ ప్రభుత్వం పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నందున ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి మత్స్య గుండంలో ఉద్యానవనం, పిల్లల పార్క్ నిర్మించాలని కోరగా, పాడేరు ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి వీ.అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ సానుకూలంగా స్పందించారని సర్పంచ్ దాంత కుమారి తెలిపారు. త్వరలో మఠం జంక్షన్ నుంచి మత్స్య గుండం వరకు రోడ్డు విస్తరణ పనులు చేపడతామనీ, పర్యటక అభివృద్ధికి సైతం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పీఓ అభిషేక్ హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు.

## ఎన్నికల కోడ్ అమలుకు సహకరించాలి : ఎంపీడీఓ విశ్వనాధ్

రంపచోడవరం/మారేడుమిల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త



శాసనమండలి ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియామవాళి అమలులో ఉన్నదని, నిక్షపక్ష పాతంగా ఎన్నికలు జరపాలంటే అందరు ఎన్నికల కోడ్ నియామవాళిని పాటించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు మేరకు మండలంలో మోడల్ కోడ్ అఫ్ కాండక్ట్ కఠినంగా అమలుచేయడం జరుగుతుందని, ఇప్పటికే అధికారులకు ఆదిశగా ఆదేశాలు జారీ చేసామన్నారు. గ్రామ పంచాయతీలలో, సచివాలయం పరిధిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల నియామవాళిని అతిక్రమించిన సిబ్బందిపై చర్యలుంటాయని అన్నారు. రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుభంద సంఘాల వ్యక్తులు ఎన్నికల ప్రవర్తన నియామవాళిని గౌరవించి మండలంలో ఎలక్షన్ కోడ్ అమలుకు సహకరించాలని ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాధ్ కోరారు. సున్నంపాడు సచివాలయం సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేసారు.

## మండల కేంద్రంలో యుటిఎఫ్ మండల మహాసభ

ముంచంగిపుట్టు, నవంబర్ 6, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండల యుటిఎఫ్ అధ్యక్షులు సమరెడ్డి రాజు అధ్యక్షతన మండల మహాసభ కార్యక్రమాన్ని బుధవారం స్థానిక శారదా నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మండల యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అల్లూరి సీతారామ రాజు జిల్లా యుటిఎఫ్ జనరల్ సెక్రెటరీ వి.మహేశ్వర రావు మాట్లాడుతూ యుటిఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 17న అరకులోయలో జరిగే స్వర్ణోత్సవ జిల్లా కౌన్సిల్‌కు ఏఎస్ఆర్ జిల్లాలోని 22 మండలాల యుటిఎఫ్ కార్యవర్గం, సభ్యులు, అభిమానులు భారీగా హాజరై స్వర్ణోత్సవ జిల్లా కౌన్సిల్‌ను విజయవంతం చేయాలని, విద్యారంగ సమస్యల పరిష్కారానికి జరిగే ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రానున్న టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ కోరెడ్ల విజయ గౌరీ గెలుపునకు ఉపాధ్యాయులంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రాజు, ఎస్.గోపి, సీనియర్ సభ్యులు ఎస్.నీలాంబరం, ఏ.మోహన్, బి.త్రినాథ్, కే.తిరుపతిరావు, పి గోవింద్, ఎం.గణేష్ కుమార్, ఏం. బాబురావు, ఎస్.మహేష్, కన్నయ్య, యుటిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక

ముంచంగిపుట్టు, నవంబర్ 6, ప్రభాతవార్త




ముంచంగిపుట్టు యుటిఎఫ్ మండల కౌన్సిల్ అనంతరం బుధవారం నూతన కార్యవర్గం ఎన్నిక స్థానిక శారదానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో జరిగింది. ఎన్నికల అధికారిగా ఏఎస్ఆర్ జిల్లా జనరల్ సెక్రెటరీ వి.మహేశ్వర రావు, పరిశీలకులుగా జిల్లా కార్యదర్శులు ఎం.ధర్మారావు, కే.రఘునాథ్‌లు వ్యవహరించి ముంచింగ్ పుట్ మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం వివరాలు గౌరవ అధ్యక్షులు ఎం.అప్పలనాయుడు, అధ్యక్షులు– సమరెడ్డి. రాజు,ప్రధాన కార్యదర్శి– సీసా గోపి, సహాధ్యక్షులు సిహెచ్ త్రినాధం, పి.ఈశ్వరమ్మ, కోశాధికారి –కూడా శ్రీనివాసమూర్తి, కార్యదర్శులుగా– కే.కృష్ణ, కే.దాసయ్య, ఎల్.అవినాష్, ఏ.దీప్తి, ఎస్.సురేష్ కుమార్, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఏ.ధనుపతి, జి.సుబ్బారావు, కుటుంబ సంక్షేమ పథకం కార్యదర్శిగా –ఒలుగు చిన్నయ్య, మహిళా కమిటీ కన్వీనర్‌గా కే.లక్ష్మి, సభ్యులుగా ఎస్.వెంకటలక్ష్మి, ఎల్.నవీన జిల్లా కౌన్సిలర్స్ గా కే.రఘునాథ్, ఎం.ధర్మారావు, ఆర్.పుండరీ కె.సూర్యనారాయణ, సిహెచ్. రఘుమణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రాజు, ఎస్.గోపి, సీనియర్ సభ్యులు ఎస్. నీలాంబరం, ఏ.మోహన్, బి.త్రినాథ్, కే.తిరుపతిరావు, పి.గోవింద్, ఎం.గణేష్ కుమార్, ఏం. బాబురావు, ఎస్.మహేష్, కన్నయ్య, యుటిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు. నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. రాజు,ఎస్ గోపి మాట్లాడుతూ: ముంచింగిపుట్ మండలంలో యుటిఎఫ్ బలోపేతానికి కృషి చేస్తామని, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పట్ల అంకితభవంతో పరిష్కరించేలా సహాయపడతామని తెలియజేశారు.




## చీకుమద్దులకు బస్సు సౌకర్యం కల్పించాలి: పాడేరు ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సర్పంచులు వినతి

పాడేరు,నవంబర్6, ప్రభాతవార్త



హుకుంపేట మండల కేంద్రం నుండి చీకు మద్దుల వరకు బస్సు సౌకర్యం కల్పించాలని టీడీపీ సర్పంచులు ఆర్టీసీ డిఎంకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు మాట్లాడుతూ మారుమూల పంచాయతీ అయినా చీకుమద్దుల వరకు బస్సు సౌకర్యం కల్పించాలని చీకుమద్దులతో పాటు సుమారు గా ఆరు పంచాయతీ ప్రజలు బస్సు సౌకర్యం లేక మండల కేంద్రానికి రావడానికి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే ప్రవేట్ వాహనాలకు ప్రయాణిస్తూ ప్రయాణికులు పలుమార్లు రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తక్షణమే బాకూరు మీదుగా చీకుమద్దుల వరకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డిఎంను సర్పంచులు కోరడం జరిగింది. బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు, చీకుమద్దుల సర్పంచ్ బొంజన్న దొర, గన్నేరుపుట్టు సర్పంచ్ కృష్ణారావు పాల్గొన్నారు.

## కాఫీ కార్మికులను నిలువునా వంచించిన ఏ.పీ.ఎఫ్.డి.సి:

### విశాఖ కాఫీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సత్యంజనేయ

పాడేరు,నవంబర్8, ప్రభాతవార్త



కాఫీ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగేటటువంటి ఒప్పందాలను ఏ.పీ.ఎఫ్.డి.సి చేసిందని ఏఐటీయూసీ నాయకులు సత్యంజనేయ అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాఫీ కార్మికులను నిలువునా వంచించిన యాజమాన్యమని కనీస వేతనం కంటే ఒప్పంద వేతనం తక్కువ చెస్తే చట్ట విరుద్ధమని తక్షణమే ఆ ఒప్పందం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాఫీ కార్మికుల వేతనాలు పెంపు కోసం సి.ఐ.టి.యు.తో కాఫీ బోర్డు అధికారులు చేసుకున్న ఒప్పందం రద్దు చేయాలని, ప్రభుత్వస్త్ర నిర్ణయించిన కనీస వేతనం కంటే తక్కువ జీతానికి ఒప్పందం చేయడం చట్టరీత్య నేరమని ఏ.పి.ఎఫ్.డి.సి. కాఫీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షుడు కె.సత్యాంజనేయ పేర్కొన్నారు. ఈ ఒప్పంద విషయాలపై లేబర్ కమిషనర్ కు పిర్యాదు చెసి ఏపి ఎఫ్ డీ సి అధికారులకు నోటీసు పంపడం జరిగిందని అన్నారు. నవంబర్ 4న ఏ.పి.ఎఫ్.డీ.సి అధికారిని జ్యోతీ సమక్షంలో కార్మికులతో జరిగిన ఒప్పందం మోసపురితమైనది, కార్మికులకు నిలువునా అన్యాయం జరిగిందని అన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతన జీ.ఓ. ప్రకారం నేడు కాఫీ కార్మికులకు చెల్లించాల్సి రోజువారీ వేతనం 342 రూపాయిల 42 పైసలు కాగా బోర్డు అధికారులు కనీస వేతనం కంటే 22 రూపాయిలకు తక్కువగా 321 రూపాయలకే ఒప్పందం చేయడం కనీస వేతన చట్టం 1948కి 2007లో ఇచ్చిన మినిమం వేజ్ జీ.ఓ. ప్రకారం చెల్లుబాటు కాదన్నారు. ఈ ఒప్పందం రద్దు చేసి కనీసం ప్రభుత్వం నిర్ణయించిన వేతనం రూ.342.46 పై. అయినా చెల్లించేలా కాఫీ బోర్డు అధికారులను ఆదేశించాలని లేబర్ కమిషనర్‌కు ఉత్తరం రాశామని తెలిపారు.పీసు రేటు కూడా రూ.8 ప్రభుత్వ రేటు ఉండగా రూ.2 తగ్గించి రూ.6కే చేయడంలో సి.ఐ.టి.యు.కార్మిక ద్రోహానికి ఒడిగట్టి యాజమాన్యానికి దాసోహం అయిందని విమర్శించారు. ముందు జీ.ఓ.అమలుకు వత్తిడి తెచ్చి అనంతరం ఉమ్మడి కార్యాచరణతో వేతన పెంపుకు ఏ.ఐ.టి.యు.సి.కట్టుబడి ఉందని తెలిపారు. తక్షణమే చీకటి ఒప్పందం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ఒప్పందంలో లోపాల పై స్థానిక ఏఐటియుసి నాయకులు అమర్, జల్లి రాజబాబు, బిమలమ్మ తదితరులు కార్మికులతో చర్చిస్తామన్నారు.

## గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం

రంపచోడవరం, నవంబర్ 6, ప్రభాతవార్త



ఏజెన్సీలోను వివిధ సమస్యలకు సంబం ధించిన సమస్యల దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన సమస్యల దరఖాస్తులను నిబంధన ప్రకారం పరిష్కరించేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం వివిధ శాఖలకు సంబంధించిన అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం. రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, ఐటీడీఏ ఏపీవో జనరల్ డివిఎస్ రమణ నిర్వహించారు. ఈసందర్భంగా రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన సమస్యల దరఖాస్తులు ఆన్లైన్లో అప్లోడ్ చేసిన వాటిని 24 గంటల్లో సంబంధిత అధికారు లు ఆన్లైన్లో వచ్చిన వాటిని ఓపెన్ చేసి పరిశీలించాలని ఆయన అన్నారు. ప్రతి సమస్యలకు సంబంధిం చిన దరఖాస్తులను ఆన్లైన్లో అప్లోడ్ చేయుటకు ఆధార్‌కార్డ్, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని ఆయన అన్నారు. సమస్యల దరఖాస్తులు వచ్చిన వాటిని నిబంధన ప్రకారం పరిష్కరించాలని అదేవిధం గా పరిష్కారం కానివి ఎందుకు పరిష్కరించ పడలేదు సంబంధిత దరఖాస్తుదారునికి ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆయన అన్నారు. ఒక్కసారి వచ్చిన సమస్యల దరఖాస్తులు రెండోసారి రాకుండా నిబంధనల ప్రకారం సమస్యలు పరిష్కరించాలని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను ఆయన తెలియజేయడం జరిగింది. ఏజెన్సీలోని సమస్యల పరిష్కరించే విధంగా తహశీల్దార్లతో, ఎంపీడీవోలతో ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రాజెక్ట్ మోనిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇకనుండి ఏజెన్సీలోని గిరిజన గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంప చోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ మాట్లాడుతూ గ్రీవెన్స్ లో వచ్చిన సమస్యలని ప్రభుత్వ నిబంధన ప్రకారం పూర్తిస్థాయిలో పరిశీలించి సమస్యల పరిష్కరించే బాధ్యత అందరిపై ఉందని ఆమె అన్నారు. మన స్థాయిలో ఉన్న సమస్యలని మనమే పరిష్కరించాలని ఆమె అన్నారు. ఇక్కడ పరిష్కారం కాని సమస్యలు జిల్లా కలెక్టర్ వారి స్థాయిలో పరిష్కారం కొరకు సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్క రించిన సమస్యల దరఖాస్తులు, పరిష్కారం కాని దరఖాస్తులు ఏ విధంగా అప్లోడ్ చేయాలో ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది పూర్తిస్థాయిలో అవగా హనతో ఉండాలని ఆమె అన్నారు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించిన శాసన మండలి సభ్యుల ఎన్నికలకు మోడల్ కండక్ట్ కోడ్ ఈనెల 5వ తారీఖు నుండి అమలులోనికి రావడం జరిగిందని ఆమె తెలిపారు. వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన విగ్రహాలకు ఆయా పార్టీలకు సంబంధించిన ప్రతినిధులతో విగ్రహాలు కనబడకుండా మూసివేయాలని అన్ని మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలను సబ్ కలెక్టర్ ఆదేశించారు.

## పద్మాపురంలో నూతన రచ్చబండ .. ప్రారంభించిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

అరకులోయ, నవంబర్ 6, ప్రభాతవార్త



అరకులోయ మండలం, పద్మాపురం మేజర్ పంచాయతీ కేంద్రంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం నూతన రచ్చబండను ప్రారంభించారు. పంచాయితీ సర్పంచ్ ఆధ్వర్యంలో 3 లక్షలు రూపాయల 15వ ఫైనాన్స్ నిధులతో నూతనంగా నిర్మించిన రచ్చబండను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ రచ్చ బండ గ్రామాల్లో సభలు, సమావేశాలు నిర్వహించుటకు ప్రజలకు ఉపయోగ పడుతుందని అన్నారు. రచ్చబండ నిర్మించుటకు కృషి చేసిన పద్మపురం గ్రామ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత ను ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పద్మాపురం సెగ్మెంట్ ఎంపీటీసీ కుమారి, అరకు పార్లమెంట్ వైసీపీ నాయకులు కమిడి అశోక్ మండల వైసీపీ ఉపాధ్యక్షుడు జన్ని అర్జున్, మండల వైసీపీ సీనియర్ నాయకులు పెట్టేలి శుక్ర (పాస్టర్) శ్వాభి రామ్ మూర్తి, పంచాయితీ వార్డు సభ్యులు, అధికారులు, పంచాయితీ ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదులో దూకుడు పెంచిన : నిమ్మాది

సాలూరు, నవంబరు 6 ప్రభాతవార్త



సీఎం చంద్రబాబు అలాగే మంత్రి సంధ్యారాణి ఆదేశాల ప్రకారం తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు చేయడంలో పట్టణ అద్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు (చిట్టి) దూకుడు పెంచారు. అందులో భాగంగా బుధవారం సాలూరు పట్టణ 25వ వార్డు బంగారంపేట ఎస్.సి కాలనీలో టీడీపీ సభ్యత్వ నమోదు చేపట్టారు. టీడీపీ సభ్యత్వ నమోదు పొందాలంటే వంద చెల్లించాలని అలాగే చేసిన వారికి ఐదు లక్షల బీమా పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు. అంతేకాకుండా టీడీపీ కార్యకర్తగా తల ఎత్తుకునే విధంగా పేదలకు జీవిత కాలంలో ఆసరగా ఉంటుందని టౌన్ ప్రెసిడెంట్ చిట్టి టీడీపీ సభ్యత్వ నమోదు ఏసి వారికి భరోసా కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నల్లా అర్జున్, కొట్యాడ నర్సింగరావు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేయాలి

గరుగుబిల్లి, నవంబరు 6 ప్రభాతవార్త :



స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కాగా అమలు చేయాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి వెల్లడించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఇంటి పన్ను బకాయిలు వసూళ్ళు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో పైడితల్లి మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఇందులో భాగంగా ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో చిత్రపటాలను తీసివేయాలని ఈ సందర్భంగా ఎంపిడివో పైడితల్లి తెలిపారు. ఇవోపిఆర్‌డి మాట్లాడుతూ ఎల్.గోపాలరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఇంటి పన్ను బకాయిలు వసూళ్ళపై గ్రామ పంచాయతీ క్యాదర్శులు తగు చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు చింతల వెంకట కురిమినాయుడు, తిరుపతి బ్యారరావు, నూరు శ్రీనివాసరావు, బంటు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ ఎమ్మెల్సీగా రఘురాజు కొనసాగింపు

శృంగవరపుకోట, నవంబరు 6 ప్రభాతవార్త :



మళ్ళీ ఎమ్మెల్సీగా ఇందుకూరి రఘురాజు కొనసాగించాలని హైకోర్టు తీర్పు ఇచ్చిందని విజయనగరం స్థానిక సంస్థల కోటాలో 2021లో వైసిపి పార్టీ నుంచి రఘురాజు ఎమ్మెల్సీగా గెలుపొందారు. అయితే ఆయన ఈ ఏడాది జరిగిన ఎన్నికల ముందు పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలతో వైసిపి పార్టీ ఫిర్యాదు మేరకు శాసనమండలి చైర్మన్ మోషన్ రాజు ఈ ఏడాది జూన్‌లో రఘురాజుకు ఎమ్మెల్సీ పదవి నుంచి సస్పెండ్ చేసింది. దీంతో రఘురాజు నేను పార్టీకు వ్యతిరేకంగా ఎటువంటి తప్పులు చేయలేదని నన్ను ఎమ్మెల్సీగా కొనసాగించాలని ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో వాసలు విన్న హైకోర్టు బుధవారం తీర్పును వెలవడించింది రఘురాజు ఎమ్మెల్సీ పదవి కాలం 2027వరకు అంతవరకు ఆయనను ఎమ్మెల్సీగా కొనసాగించాలని హైకోర్టు తీర్పునిచ్చింది. హైకోర్టు ఇచ్చిన తీర్పుతో రఘురాజు వర్గీయులు అభిమానులు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకొన్నారు. రఘురాజు నిజాయితీ గల వ్యక్తిని అందువల్ల ఆయనకు న్యాయస్థానంలో న్యాయం జరిగిందని ఆయన వర్గీయులు స్పష్టం చేశారు.

## విత్తనశుద్ధి వల్ల చీడపీడలు నివారించవచ్చు : ఏవో

దత్తిరాజేరు, నవంబరు 6 ప్రభాతవార్త :



వరిపంటలో మినుములు జల్లే ముందు విత్తనశుద్ధి చేసి చల్లితే పంట దిగుబడి అధికంగా పెరుగుతుందని వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. బుధవారం వింద్యావాసి గ్రామంలో పొలం పిలుస్తుందని అనే కార్యక్రమంలో రైతులకు మినుములపై అవగాహన కల్పించి ప్రయోగాత్మకంగా చేసే చూపించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ ఒక్క కేజి మినుములు విత్తనాలకే మూడు గ్రాములు మ్యాంగో జప్తో విత్తన శుద్ధి చేసిన తరువాత భూముల్లో చల్లితే పంట తొలి దశలో వచ్చే చీడ పీడలు నిర్మూలన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంభ చంద్రశేఖర్ రైతులు పాల్గొన్నారు.

## గొల్లలపేటలో పొలంపిలుస్తోంది

రామభద్రపురం, నవంబరు 6 ప్రభాతవార్త :



మండలంలోని రొంపల్లి పంచాయతీ వంగవండు వల్ల గ్రామంలో వ్యవసాయశాఖాధికారి వి.వెంకటయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో వ్యవసాయ పొలాలను సందర్శించి రైతులకు తగిన సూచనలు చేశారు. జీరో టేల్లేజ్ మొక్కజొన్న సాగు గురించి వివరించారు. ఈ సాగు వల్ల రైతులకు పెట్టుబడి చాలా వరకు తగ్గుతుందన్నారు. వరి మాగానుల్లో అపరాలు సాగు వివరిస్తూ సరైన యాజమాన్య పద్ధతులు అనుసరిస్తూ పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు పి.లావణ్య, రైతులు పాల్గొన్నారు.

## ఆశాజనకంగా వరి పంటతో రైతన్న మోములో వెల్లివెత్తుతున్న దరహాసం

గరివిడి, నవంబరు 6 ప్రభాతవార్త :



ఈ ఏడాది వరి పంట దిగుబడి ఆశాజనకంగా ఉండటంతో రైతన్న మోములో దరహాసం వెల్లివిరిస్తోంది. ఇంటిల్లపాది కష్టపడి పండించిన పంటకు ప్రకృతి సాయం చేయడంతో పంట దిగుబడి పుష్కలంగా వచ్చింది. మరి కొద్ది రోజుల్లో కోతకు వచ్చిన పంట పొలాల్లో వరికంకులుతో పుష్కలంగా కనిపిస్తోంది. దీంతో ఏడాది కాలంగా అప్పులు చేసి, ఆరుగాలం శ్రమించిన రైతన్నల మోముల్లో ఆనందం తొంగి చూస్తోంది. మండలంలో సాదారణ వరి విస్తీర్ణం 7800 హెక్టార్లు కాగా ఈ ఏడాది 7800 హెక్టార్లలో వరి సాగుకి రైతులు ఉపక్రమించారు. గత ఏడాది వరి పంట సాగు ఏడు వేలు హెక్టార్ల మాత్రమే ఈ ఏడాది గత ఏడాది కంటే అధికంగా సాగు జరగడం ముదవహం. ఖరీఫ్ సాగుకి ప్రకృతి కరణించడంతో పంట దిగుబడి ఆశాజనకంగా ఉందని చెప్పవచ్చు. అక్టోబర్‌లో కురిసిన వర్షాలు కూడా వరి పంట అధిక దిగుబడికి తోడ్పాటు అందించిందని చెప్పకతప్పదు. పొలాల్లో ఉనన వరి పంట చేతికందే వరకు వరుణుడు కరుణిస్తే వరి సాగు రైతు తాను కష్టపడ్డ శ్రమను మరిచి పండిన పంటతో ఆనందం పొందే అవకాశం ఉంటుంది.

## గ్రామాల్లో పారిశుధ్యపరిస్థితులను మెరుగుపరచాలి

గజపతినగరం, నవంబరు 6 ప్రభాతవార్త

గ్రామాల్లో పారిశుద్య పరిస్థితులు పట్ల పంచాయితీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ బి.కల్యాణి ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. శానిటేషన్, క్లోరినేషన్‌లను పగడ్బందీగా చేయాలని అన్నారు. వాంతులు, విరేచనాలు , విషజ్వరాలు వంటివి రాకుండా ముందస్తు కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కళ్యాణితో పాటు ఇఓపిఆర్‌డి సిహెచ్.సుగుణాకరరావు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలకై రోడ్డెక్కిన విద్యార్థులు

పార్వతీపురం, నవంబరు 6 ప్రభాతవార్త



విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం పార్వతీపురం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి కలెక్టరేట్ వరకు పెద్ద ఎత్తున విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో ఈ ర్యాలీ దర్నాకు అనుమతులు లేవని పోలీసులు కలెక్టరేట్ వద్ద విద్యార్థులను అడ్డుకున్నారు. కొన్ని రోజులు పాటు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేపట్టామని, ఎన్నికల కోడ్ రాకముందు పోలీసులు అనుమతి ఇచ్చారని, తీర కోడ్ వచ్చిన తరువాత అనుమతులు లేవని చెప్పడం అన్యాయమని, కార్యక్రమం చేపట్టి తీరుతామని ఎస్ఎఫ్ఐ నాయకులు తేల్చి చెప్పడంతో ఉద్రిక్తత నెలకొంది. కొంత సేపటి వరకు పోలీసులతో విద్యార్థులకు వాగ్వివాదం జరిగింది. పోలీసులకు విద్యార్థులకు జరిగిన తోపులాటల్లో కొంతమంది విద్యార్థులకు స్వల్ప గాయాలతో పాటు మరికొంతమంది అస్వస్థతకు గురయ్యారు. ఐదురుగు మాత్రమే వినతి పత్రం ఇవ్వటానికి లోపలికి అనుమతించేదని పోలీసులు నాయకులకు చెప్పగా ఆ విధంగా కుదరదని ఖచ్చితంగా అధికారులు బయటకి వచ్చి తీరాలని విద్యార్థులు నాయకులు పట్టుబట్టారు. ఈ పరిస్థితిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ రోడ్డుపై బైఠాయించిన విద్యార్థుల వద్దకు వచ్చి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రెండు వారాలలో స్థానిక సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నాయకులు విద్యార్థులతో మాట్లాడి కార్యక్రమాన్ని విరమించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు కె.రాజు, డి.పండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థుల పట్ల చాలా కర్కశంగా వ్యవహరిస్తుందని గత ప్రభుత్వం కంటే మెరుతై పాలనను అందిస్తామన్న టీడీపీ కూటమి ప్రభుత్వం కల్తీ లడ్డు, మద్యం, ఇసుక మాఫియా చుట్టూ రాజకీయం చేపడుతుందని, విద్యార్థులు సమస్యలను పూర్తిగా పక్కదారి మళ్లించేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కె.డేవిడ్, టి.అఖిల్, సి.హెచ్.ఖ.సింహాచలం, సురేరష్, సింహాద్రి, శివ, సంజీవ్, గౌతమ్, షణ్ముఖి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

కొత్తవలస, నవంబరు 6 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో సిపిఐఎం పార్టీ 10వ పార్టీ జిల్లా మహాసభలకు సంబందించి వాల్‌పోస్టర్లు బుధవారం విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గాడి అప్పారావు మాట్లాడుతూ ఈ దేశంలోనూ రాష్ట్రంలోనూవ పాలకులు ఎవరున్నా ప్రభుత్వాలు ప్రజలపై బారాలు వేసిన అందరినీ కూడగట్టి అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుంది. సిపిఐఎం పార్టీ దేశంలో నిరుద్యోగం అసమానతలు, ఉపాధి లేని కారణంగా కొనుగోలు శక్తి పడిపోయింది. దీనికి మూల కారణాలు పరిశ్రమలు మూత, బ్యాంకులో ఎల్ఐసి స్టీల్ ప్లాంట్ రైల్వే బొగ్గు గనులు టెలికం పోస్టల్ రవాణా విమానయానం పోర్టులు మొదలైనవన్నీ కార్పొరేటర్లకు కట్టబెట్టడం వల్ల లాభాలు తప్ప ప్రజల కోసం ఆలోచించగా పోవడం వల్ల ఉన్న ఉపాధి తగ్గి యువత నిర్వీర్యం అవుతున్న పరిస్థితులు దీనికి తోడుగా రోజు రోజు మార్కెట్లో ధరలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో ఆసుపత్రిలో ఉద్యోగులకు కార్మికులు స్కీం వర్కర్లకు ఉపాధి కూలీలకు వేతనాలు, జీతాఉల పెరిగే పరిస్థితి లేదు ఇలా అనేక అంశాలపై నిరంతరం ప్రజల పక్షాన కార్మికుల పక్షాన రైతాంగం పక్షాన నిరుద్యోగ యువతీ, యువకులు పక్షాన పోరాడుతున్న సీపీఎం పార్టీ జిల్లా పదవ మహాసభలను కార్మిక వర్గం రైతాంగం జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మద్దిల రమణ, పాల రైతుల సంఘం జిల్లా కార్యదర్శి గుంపా కృష్ణమూర్తి, మురాకళా శీల యూనియన్ సభ్యుడు సూరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జరజాపుపేటలో ఘనంగా ముగిసిన గౌరమ్మ, నందెమ్మ అనుపోత్సవం

నెల్లిమర్ల, నవంబరు 6 ప్రభాతవార్త :



నగరపంచాయితీ పరిధిలోని జరజాపుపేట గ్రామంలో నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గౌరమ్మ, నందెమ్మ సంబరాలను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని తాడుతూరి వీధిలో ప్రతిష్టించిన గైరమ్మ, నందెమ్మల ఊరేగింపు ఉత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. గ్రామంలోని అన్ని వీధుల్లోనూ గౌరమ్మ, నందెమ్మ ప్రతిమలను ఊరేగింపు చేయడంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేయడంతో గ్రామస్తులు, భక్తులు ఊరేగింపు చేసి అనంతరం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గైరమ్మ, నందెమ్మ ప్రతిమలను భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తాడుతూరి వీధి, సముద్రపు వీధి తదితర ప్రాంతాలకు చెందిన మహిళలు చేపట్టిన కోలాట ప్రదర్శన అందర్ని అలరించింది. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావుతో పాటు గ్రామ పెద్దలు ఎం.ఎం.నాయుడు,మద్దిల వాసు,నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి,అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, అవనాపు మురళీకృష్ణ, డొంక కృష్ణ, సుంకర ముత్యాల నాయుడు, ఉత్సవ నిర్వహణ కమిటి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం చెక్‌ను అందజేసిన ఎమ్మెల్యే

చీపురుపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త :



మండలంలోని కరకం గ్రామ పంచాయతీ గచ్చవలస గ్రామానికి చెందిన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న టీడీపీ కార్యకర్త సిమ్మల యరకయ్యకి మెరుగైన వైద్య సహాయార్థం ప్రభుత్వం నుంచి మంజూరైన రెండు లక్షల ఎల్వోసి చెక్‌ని కుటుంబ సభ్యులకు చీపురుపల్లి ఎమ్మెల్యే కళావెంకట్రరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిమ్మ ఎరకయ్య కుటుంబ సభుయలు తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నైపుణ్య గణనపై శిక్షణా కార్యక్రమం

గరుగుబిల్లి, నవంబరు 6 ప్రభాతవార్త



యువత అభివృద్ధికి నైపుణ్య గణాభివృద్ధి ద్వారా బాటలు వేద్దామని ఎంపిడివో జి.పైడితల్లి అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం నైపుణ్య గణణ 2024కు సంబందించి గ్రా సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడివో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్య గణన 2024 సంబందించి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి గోపాలరావు, ఏవో నాలి అర్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

## 104 సిబ్బందిని పిహెచ్‌సిల అధీనంలోనికి తీసుకురావాలి

విజయనగరం, నవంబరు 6 ప్రభాతవార్త :



104 వాహనాల సిబ్బందిని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల అధీనంలోనికి తీసుకురావాలని 104 వాహనాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అద్దేపల్లి రామరాజు, ప్రధాన కార్యదర్శి డి.జగన్మోహన్ డిమాండ్ చేశారు. 14 రోజుల ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం వారు డిప్యూటీ డిఎంహెచ్ఓ, ఎఫ్‌డిపి జిల్లా నోడల్ అధికారి ఎస్.సూర్యనారాయణను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడారు. తమకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో తాము, తమ కుటుంబీకులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు. 104 వాహనాల వ్యవస్థను నేరుగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వహించడం వల్ల ప్రభుత్వానికి మేలు జరుగుతుందని వారు అన్నారు 2020 తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్ , డేటా ఎంట్రీ ఆపరేటర్ (డిఇఓ)లకు జిఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ సొమ్మును తిరిగి చెల్లించాలని అన్నారు. 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలుచేయాలని జగన్మోహన్, శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. డిఎస్‌సి ద్వారా ఎంపికయిన సీనియర్ డ్రైవర్లకు కాంట్రాక్ట్ విధానాన్ని వర్తింపజేయాలని అన్నారు. 104 ఉద్యోగులందరికీ భీమా వర్తింపజేయాలని అన్నారు తమ సవ స్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## పట్టణ పారిశుద్యం చెత్తంగా ఉంది

సాలూరు, నవంబరు 6 ప్రభాతవార్త :



సాలూరు పట్టణ 29వ వార్డులలో పారిశుద్ధ్యం చెత్తగా ఉందని వార్డు ప్రజలు విమర్శిస్తున్నారు. దీంతో విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ హుటాహుటీన 43 మైక్రో పాకెట్స్‌లో పారిశుద్య పనులపై చర్యలు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇంకా మేస్త్రీలకు ఆదేశించారు. అందులో భాగంగా బుధవారం కమిషనర్ చాంబర్‌లో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రతి వార్డులో ఇంటింటి చెత్త సేకరణ జరగాలని అలాగే తడి, పొడి చెత్త డబ్బాలలో విడివిడిగా సేకరించాలని తెలిపారు. అంతేకాకుండా రోడ్లపై కాలువలలో విచ్చలవిడిగా చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేష్ ఇంకా సిబ్బంది పాల్గొన్నారు.

## జీడి పంటల రైతులు బీమా చేయించాలి

రామభద్రపురం, నవంబరు 6 ప్రభాతవార్త :



జీడిమామిడి తోటల రైతులు తప్పనిసరిగా పంటల బీమా నమోదు చేయించుకోవాలని మండల ఉద్యావన శాఖాధికారి మోహన కృష్ణ అన్నారు. బుదవారం ఉదయం మండల పరిధిలో ఏనుబోరువు గ్రామంలో జీడిమామిడి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడి మామిడి రైతులకు ప్రతికూల వాతావరణం, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలకు నష్టం వాటిల్లితే నష్ట పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం పంటల బీమా ప్రవేశ పెట్టిందని తెలిపారు. ఈ సమావేశంలో ఏప కె.రామారావు, రైతులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్లను ఎస్పీ తనిఖీ

దత్తిరాజేరు, నవంబరు 6 ప్రభాతవార్త



మండలంలోని పెదమానాపురం పోలీస్టేషన్ జిల్లా ఎస్పీ వకుల్‌జిందల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్టేషన్ పరిసరాలు ప్రాపర్టీ రూమ్ లాకప్ సెల్స్ సీజు వాహనాలను పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణంలో ఒక మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్టేషన్ సీజ్ ఉన్న ద్విచక్ర, ఇతర వాహనాలను పరిశీలించి ఏ నేరంలో ఏ తరహా వాళ్లని సీజ్ చేసింది అధికారులు అడిగి తెలుసుకున్నారు. వివిధ కేసుల్లో సీ చేసిన వాహనాలను సాధ్యమైనంత మేరకు డిస్పోజ్ చేసే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారికి దత్తతగా అప్పగించి గ్రామాలను వారంలో ఒకసారి విధిగా సందర్శించాలని గ్రామంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు భూతగాదాలు, గొడవలు వివిధ రాజకీయ పార్టీ తగువులు పాత నేరస్తులు హిస్టరీలు సీట్లు కలిగిన వ్యక్తులు గంజాయి రవాణా విక్రయాలు వినియోగంపై సమాచారం సేకరించి ఉన్నతాదికారులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, గజపతినగరం సిఐ జిఎవి రమణ, ఎసిపి సిఐ లేరా ఎస్.ఐలు జయంతి, మహేష్, రాజేష్ పోలీసులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు బొప్పడాం విద్యార్థులు

నెల్లిమర్ల, నవంబరు 6 ప్రభాతవార్త



మండలంలోని బొప్పడాం ఉన్నత పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి హాకీ అండర్ 14, అండర్ 17 పోటీల్లో పాల్గొన్నారని ఆ పాఠశాల హెచ్ఎం ఎ.నగేష్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు యర్రా సూర్యారావు తెలిపారు. అండర్ 14 హాకీ రాష్ట్ర స్థాయి పోటీలకు కలిశెట్టి జోస్మి, పతివాడ లావణ్య, బలగా మహాలక్ష్మి, దురగాసి యామిని, రెడ్డి ప్రత్యూష, పున్నాన అజయ్, అమర తేజ స్వరూప్, అండర్ 17 విభాగంలో దన్నాన జగదీష్, మీసాల జగదీష్, కలిశెట్టి భానుప్రసాద్, బమ్మిడి తరుణ్, అంబళ్ల హాసిని పాల్గొన్నారని వారు వివరించారు. అండర్ 14 పోటీలు అనకాపల్లి లోనూ, అండర్ 17 విభాగం పోటీలు నెల్లూరు రూరల్ మండలం సౌత్ మోపూరులో జరిగాయని నగేష్‌కుమార్, సూర్యారావు తెలిపారు.

## సచివాలయాలను తనిఖీచేసిన కమీషనర్ అప్పలరాజు

నెల్లిమర్ల, నవంబరు 6 ప్రభాతవార్త :



నగరపంచాయితీ పరిధిలోని 6,7 సచివాలయాలను కమీషనర్ కె.అప్పలరాజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడారు. రెవెన్యూ కలెక్షన్,క్లోరినేషన్,అర్బన్ రి సర్వే తదితర అంశాలపై ప్రగతిని సమీక్షించారు.

## 64వ సారి రక్తదానం చేసిన దుర్గాప్రసాద్

నెల్లిమర్ల, నవంబరు 6 ప్రభాతవార్త :



నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట గ్రామానికి చెందిన సాధన యువజన సంఘం అధ్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాద్ బుధవారం 64వ సారి రక్తదానం చేశారు. చీపురుపల్లి కి చెందిన సామాజిక కార్యకర్త రెడ్డి రమణ ఇటీవల మృతి చెందిన సందర్భంగా బుధవారం చీపురుపల్లిలో ఆయన సంతాప కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు యువజనసంఘాల ఆద్వర్యంలో చీపురుపల్లిలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో దుర్గాప్రసాద్ పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్‌ను పలువురు అభినందించారు. రక్తదానంతో స్వర్గీయ రమణకు నివాళులు అర్పించినట్లు తెలిపారు.

## డిఇఓను కలిసిన బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు

గజపతినగరం, నవంబరు 6 ప్రభాతవార్త

జిల్లా నూతన డిఇఓ మాణిక్యాలనాయుడును స్థానిక బాలికోన్నత పాఠశాల హెచ్ఎం చిప్పాడ రమేష్‌కుమార్‌తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుతో పాటు డిసి బోర్డు కార్యదర్శి సన్యాసిరాజు తదితరులు పాల్గొన్నారు.



emtpy file:Layout 1 1/1/02 8:35 AM Page 1



## విఓఏ బకాయి వేతనాలు చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలి



కొత్తూరు, నవంబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం వెలుగు సంస్థలో పని చేసే విఓఏ (గ్రామ సంఘ సహాకులు)లకు ఏడు నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు కొత్తూరు మండల మహిళా సమైఖ్య కార్యాలయం ఎదుట గ్రామ సంఘ సహాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విఓఏ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సతివాడ బాలామణి, గొర్లె శ్రీనివాసరావులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యానిమేటర్ల(విఓఏ) 3 సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని కోరారు. అలాగే కొత్త విఓఏ (యానిమేటర్ల)కు వేతనాలు చెల్లించాలన్నారు. అందరికీ పది లక్షల గ్రూప్ ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. విఓల మెర్జ్ వలన ఉపాధి కోల్పోయిన విఓఏలకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా మార్టులలో సరుకుల కొనుగోలుకైబలవంతపు టార్గెట్లు ఇచ్చేపద్ధతి రద్దు చేయాలని కోరారు. యాప్‌ల కోసం 5 జి మొబైల్ ప్రభుత్వమే ఇవ్వాలని సూచించారు. స్థానిక మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఎస్.సావిత్రి, ఎల్.తులసీ వరప్రసాదరావుతో పాటు కొత్తూరు వెలుగు ఏపిఎం ఎ.లలితకు సమస్యలతో కూడిన వినతిపత్రాలు అందజేశారు. వెలుగు విఓఏల ధర్నా కార్యక్రమానికి ఏపి వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ తన మద్దతు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో యానిమేటర్ల యూనియన్ నాయకులు బిల్లింగి బెనర్జీ, పి.చిన్నమ్ముడు, జి.ధనలక్ష్మి, డి.జయంతి, డి.మణికుమారి, చందు, సుమ, శ్రావణి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి

వీరఘట్టం, నవంబర్ 6 ప్రభాతవార్త



మండలంలోని ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా అందేటట్లు చూడాలని ఎంపీడీఓ బి.వెంకటరమణ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విద్య మరియు సంక్షేమ సహాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల, ప్రభుత్వ పథకాలు పొందేందుకు గాను సంబంధిత లబ్ధిదారులు వారిబ్యాంక్ ఖాతాల యొక్క ఎన్‌పీ సీఐనుయాక్టివేషన్ చేసుకోవాలన్నారు. అలాగే పాఠశాల సందర్శన ఏ విధంగా చేయాలి అనే అంశంపై కూడా పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఐపిపిబి సీనియర్ మేనేజర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై అందించే విత్తనాలను రైతులు వినియోగించుకోవాలి

కోటబొమ్మాళి, నవంబర్ 6 ప్రభాతవార్త



ప్రభుత్వం రైతులకు పంట కాలంను బట్టి సబ్సిడీపై అందించే విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ అన్నారు. ఆయన బుధవారం మండలం నిమ్మాడ రైతు సేవా కేంద్రంలో రబీ సీజన్‌లో రైతులు సాగు చేసే వేరుశనగ, మినప, పెసర, విత్తనాలను టెక్కలి వ్యవసాయసహాయ సంచాలకులు బీవి తిరుమలరావుతో కలిసి సబ్సిడీపై అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారులు మాట్లాడుతూ రబీ సీజన్‌లో మండలానికి 1000 క్వింటాలు వేరుశెనగ విత్తనాలను రైతుల సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచామని కావల్సిన రైతులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు, సర్పంచ్ కింజరాపు సురేష్, రైతులు పాల్గొన్నారు.

## భర్తపై భార్య, అత్తమామలు దాడి... కేసు నమోదు

కోటబొమ్మాళి, నవంబర్ 6 ప్రభాతవార్త

మండలం కురుడు గ్రామానికి చెందిన జలుమూరు దశమయ్యపై వాళ్ల అత్తవారైన దంత గ్రామానికి చెందిన అతని భార్య పావని, మామ బొమ్మాళి మహాలక్ష్మి, అత్త ఆదిలక్ష్మిలు దాడి చేశారు. వివరాల్లోకి వెళితే దశమయ్యకు భార్య పావనితో కొంత కాలం క్రితం విబేధాలు జరిగి దంతలో గల కన్నవారి ఇంటిలో ఉంటుంది. అయితే తన కుమారుడుకు ఆధార్‌కార్డు అవసరం కావడంతో అత్తవారు ఇంటిలో ఉన్న భార్య పావని దగ్గర ఉండడంతో బుధవారం వెళ్లి అడుగగా గతంలో జరిగిన విబేధాలు దృష్టిలో ఉంచుకుని భార్యతో పాటు అత్తమామలు దశమయ్యపై దాడి చేసి గాయపరిచారు. ఈ మేరకు దశమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి.సత్యనారాయణ తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

కంచిలి, నవంబర్ 6 ప్రభాతవార్త



కంచిలి మండలం పి.శాసనాం గ్రామానికి చెందిన 16 మంది ఇటీవల సోంపేట మండలం బారువ గ్రామానికి సీసీ రోడ్డు వేయడానికి లగేజీ బండిలో వెళ్తుండగా ఆ బండి బోల్తా పడడంతో అందులో ఉన్న ప్రతి ఒక్కరికి గాయాలయ్యాయి. మామిడిపల్లి గాయత్రి (26) తలకు దెబ్బ తగలడంతో ఆమె శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, మాజీ ఎఎంసి చైర్మన్ లడ్డుకేశవపాత్రో, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, మాజీ ఎఎంసి మెంబర్ తలగాన తిరుపతిరావు, స్థానిక సర్పంచ్ గుడ్డపద్ర వేణు, ఎంపీటీసీ సభ్యులు దుర్గాసి మాధవరావు, మాజీ సర్పంచ్ రమేష్‌గౌడో, స్థానిక నాయకులు కర్రి కూర్మారావు, రత్నాల అభిమన్యు, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ధరలకే మద్యం అమ్మకాలు చేయాలి

కంచిలి, నవంబర్ 6 ప్రభాతవార్త



కొత్తగా ఏర్పాటైన మద్యం దుకాణదారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యం అమ్మకాలు చేయాలని అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని సోంపేట ఎక్సైజ్ సీఐ కె.బేబీ పేర్కొన్నారు. బుధవారం సోంపేట ఎక్సైజ్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మద్యం దుకాణాల్లో ఒక వ్యక్తికి మూడు మద్యం బాటిళ్లు కన్నా ఎక్కువ ఇవ్వకూడదని ఒకవేళ ఇచ్చినట్లయితే మద్యం దుకాణదారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం దుకాణదారులు బెల్ట్‌షాపులు నిర్వహించరాదని, ఒకవేళ ఎక్కడైనా బెల్టు షాపులు నిర్వహించినట్లు ఫిర్యాదు అందితే మొదటి తప్పుగా 5 లక్షలు జరిమాని, రెండవసారి ఫిర్యాదు అందితే మద్యం దుకాణం లైసెన్స్ రద్దు చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాటుసారా విక్రయాలు జరుపరాదని, ఒకవేళ నాటుసారాతో దొరికినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. నాటుసారా అమ్ముతున్నట్లు ఎవరైనా ఫిర్యాదు చేస్తే తెలిపిన వ్యక్తి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సోంపేట ఎక్సైజ్ ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

## అండర్ 14 హాకీ క్రీడకు సూరిశెట్టి అఖిల ఎంపిక

కంచిలి, నవంబర్ 6 ప్రభాతవార్త



అండర్ 14 హాకీ క్రీడకు సూరిశెట్టి అఖిల ఎంపికైనట్లు కంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారాం తెలిపారు. బుధవారం ఆయన ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సూరిశెట్టి అఖిలకు అభినందించారు. ఈ నెల 8వ తేదీ నుంచి పదో తేదీ వరకు అనకాపల్లి జిల్లా నక్కపల్లి గ్రామంలో జరగబోవు అండర్ 14 స్కూల్ గేమ్స్‌లో పాల్గొని ఆడుతుందని చెప్పారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కిషోర్ ఖడంగా, కృష్ణారావు, రోజా రమణి అభినందించారు.

## మత్తు పదార్ధాలకు బానిస కావొద్దు

రేగిడి, నవంబర్ 6 ప్రభాతవార్త

మత్తు పదార్ధాలకు బానిస కావద్దని స్థానిక ఎస్సై నీలావతి సూచించారు. మండలం బూరాడ జంక్షన్ వద్ద బుధవారం తమ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. మాదకద్రవ్యాల రవాణాపై ఎస్సై నీలావతి వాహనాలను తనిఖీచేశారు. గంజాయి, డ్రగ్స్ వంటివి రవాణాపై దృష్టి సారించారు. రేయింబవళ్లు తేడా లేకుండా తమ సిబ్బందితో కార్లు, ఆటోలు, జీపులు, బస్సులు ఇతర వాహనాలను ఆపి తనిఖీలు చేపడుతున్నారు. మాదకద్రవ్యాలు అమ్మినా, విక్రయించినా చర్యలు తప్పవని అన్నారు. ఎస్సై నీలావతితో పాటు సిబ్బంది ఉన్నారు.

## వానరానికి అంతిమ సంస్కారాలు



కంచిలి, నవంబర్ 6 ప్రభాతవార్త

కంచిలి మండలం బూరగాం గ్రామం కూడలి వద్ద జాతీయ రహదారి దాడుతున్న వానరానికి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో వానరం అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికంగా ఉన్న గణిత అవధాని మద్దు తిరుపతిరావు, యువకులు పరపతి జగదీష్, బుడ్డ మహేష్, వంక రమణ, ఆబోతు ఢిల్లీరావు, మణిపాత్రో తదితరులు స్పందించి వానరంను తీసుకుని వెళ్లి గొయ్యి తవ్వి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ప్రమాదకరమైన బూరగాం కూడలి వద్ద అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు ప్రజాప్రతినిధులకు కోరుతున్నారు.

## హోటళ్లపై విజిలెన్స్ అధికారులు మెరుపు దాడులు

రాజాం, నవంబర్ 10 ప్రభాతవార్త



రాజాం పట్టణంలో అనధికారికంగా వినియోగిస్తున్న గ్యాస్ సిలెండర్లును విజిలెన్స్ అధికారులు పలు హోటళ్లపై మెరుపు దాడి చేసి గ్యాస్ సిలెండర్లును స్వాధీనం చేసుకున్నారు. గృహాలకు వాడే సబ్సిడీ గ్యాస్ సిలెండర్లును పలు హోటళ్లలో వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు మెరుపు దాడులు చేపట్టారు. స్థానిక నవదుర్గ టిఫిన్ సెంటర్‌లో 4, అలాగేమున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న రాజధాని హోటల్‌లో వినియోగిస్తున్న 5 సబ్సిడీ సిలెండర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారులు మాట్లాడుతూ విజిలెన్స్ ఎస్‌పి బి.ప్రసాద్ ఆదేశాల మేరకు మొత్తం 9 సబ్సిడీ సిలెండర్లును స్వాధీనం చేసుకున్నామని, అలాగే వీటి విలువ సుమారుగా 20వేలు ఉంటుందని తెలిపారు. ఈ దాడుల్లో పట్టుపడ్డ హోటల్ యాజమాన్యాలపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ అధికారులు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, అలాగే సివిల్ సప్లయ్ డిటి చిరంజీవిరావు, వీఆర్వో అవినాష్ తదితరులు ఉన్నారు.

## కిడ్నీ వ్యాధి బాధితురాలికి రూ.10వేలు అందజేత



కవిటి, నవంబర్ 6 ప్రభాతవార్త

కవిటి మండలంలోని పొడియాపుట్టుగ గ్రామానికి చెందిన జలంత్ర రాధ అనే మహిళ తీవ్ర కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్నారు. తన బాగోగులు చూసుకోవడానికి ఎవరూ లేరు. వైద్య ఖర్చుల కోసం చాలా ఇబ్బంది పడుతున్నారు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న స్పెషల్ గయ్స్ సభ్యులు తక్షణసాయంగా 10వేల రూపాయలు వైద్య ఖర్చుల కోసం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు కిడ్నీవ్యాధులు బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు మరియు దాతలు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సభ్యులు మరియు పొడియాపుట్టుగ గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## నీటి కోసం రైతులు జాగారం... ఎండిపోతున్న పొలాలు

సీతంపేట, నవంబర్ 6 ప్రభాతవార్త



సీతంపేట మండలంలోని వరి పొలాలు ఎండిపోతుండడంతో రాత్రి వేళల్లో నీటి కోసం రైతులు జాగారం చేయవల్సిన పరిస్థితి నెలకొంది. ఒక పక్క విష సర్పాలు భయం మరో పక్క నీటి కోసం రైతులు ఇబ్బందులు తప్పని పరిస్థితి నెలకొంది. వర్షాలు లేక పొట్ట దశలో వరిపొలాలు ఎండిపోతున్నాయి. కళ్ల ముందే పొలాలు ఎండిపోతుండడం వేలల్లో పెట్టుబడి పెట్టిన రైతులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో నీటి కోసం రోడ్ల పక్కన జాగారం చేస్తున్నారు. చెక్‌డ్యాంలో చెరువులు అభివృద్ధి పనులకు గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించకపోవడం, మరమ్మతులకు గురయ్యాయి. దీంతో చెరువులో చెక్‌డ్యాంలో నీరు నిల్వ ఉండని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి చెరువులు చెక్ డ్యాం మరమ్మతు లకు అవసరమైన నిధులు కేటాయించి రైతులను ఆదుకోవల్సిన అవసరం ఉందని గిరిజన రైతులు కోరుతున్నారు.

## పల్లెపండుగ కార్యక్రమంలో కూన రవికుమార్



సరుబుజ్జిలి, నవంబర్ 6 ప్రభాతవార్త

మండలంలో గల సవలాపురం పంచాయతీలో బుధవారం నిర్వహించిన పల్లెపండుగ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ పాల్గొని అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీ పల్లె పండుగ వారోత్సవాలు నిజంగా పల్లెలకు పండగేనని తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థని పూర్తిగా నాశనం చేసి నిర్లక్ష్యం చేశారని, గ్రామాల్లో రోడ్లు మురికి కాలువలు శిథిలావస్థకు చేరినా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే రహదారులు గ్రామాల్లో రోడ్ల మరమ్మతుల పనులు చేపట్టడం కోసం కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మూల సేవలాపురం గ్రామ పంచాయతీలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 58లక్షల ఎంజిఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో కొత్త రోడ్లు మరియు కాలువల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.పావని, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నందివాడ గోవిందరావు, శివాల సూర్యనారాయణ, అంబాల రాంబాబు, తల్లాడ ఈశ్వరరావు, కిల్లి సిద్ధార్ధ మండల పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ గ్రామసభలు



శ్రీకాకుళం/సారవకోట, నవంబర్ 6 ప్రభాతవార్త

భూసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ గ్రామసభలని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. బుధవారం పర్యటనలో భాగంగా సారవకోట మండలం అంగూరు గ్రామంలో రెవెన్యూ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తుందని రైతులు వాటిని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. సర్వేలో ఏమైనా లోపాలు ఉన్నట్లయితే రైతులు ధరఖాస్తులు చేసుకోవాలని వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. రీసర్వేలో పొరపాటులను సరిదిద్దేందుకే రెవెన్యూ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్‌కుమార్, తహాశీల్దార్, కూటమి నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## మెగా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం విజయవంతం



ఇచ్ఛాపురం, నవంబర్ 6 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన మెగా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం విజయవంతంగా జరిగింది. రైజ్ సంస్థల అధినేత డాక్టర్ పుల్లట ప్రవీణ్ ఆధ్వర్యంలో విశాఖపట్నం మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన శిబిరాన్ని ఎమ్మెల్యే బెందాళం అశోక్ ప్రారంభించారు. గుట్కా, ఖైని, పాన్ వంటి మసాలాలు వలన క్యాన్సర్‌కు గురౌతున్నారని ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధితో ప్రజలు సతమతమవుతున్నారని, ఇటీవల మహిళలకు అధికంగా క్యాన్సర్ వ్యాధి సోకుతుందని, ఈ ప్రాంతంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల కోసం ఈ ప్రత్యేక శిబిరం నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాళ్ల దిలీప్ యాదవ్, పత్రి తవిటయ్య, మాజీ ఎఎంసీ చైర్మన్ సీపాన వెంకటరమణ, పట్టణ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నందికి జాని, దక్కత ఢిల్లీరావు, సాడి సహదేవరెడ్డి, కాళ్ల జయదేవ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్

ఇచ్ఛాపురం, నవంబర్ 6 ప్రభాతవార్త



మండలంలో ఆర్‌అండ్‌బి శాఖ ఆధ్వర్యంలో గుంతలు లేని రోడ్లు కార్యక్రమంలో భాగంగా గుంతలు పూడ్చే కార్యక్రమానికి ఎమ్మెల్యే బెందాళం అశోక్ శ్రీకారం చుట్టారు. తులసిగాం, ఇన్నీసుపేట, ధర్మపురం, కేశుపురం, బూర్జపాడు మీదుగా 24లక్షల రూపాయలతో చేపట్టనున్న రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దక్కత ఢిల్లీరావు, సాడి సహదేవరెడ్డి, దక్కత కామేశ్వరరావు, బోర రాజేంద్రప్రసాద్, బోర సంధ్యారాణి, అంబటి ఈశ్వరరావు, బోర యువరాజు, శంకర్‌నారాయణ, పురుషోత్తం, అరుద్రమ్మ, శాంతమ్మ, రాజారావు, వాసు, లోకనాథం, తదితరులు పాల్గొన్నారు.

## ఒరిస్సా మద్యం బాటిళ్లుతో వ్యక్తి అరెస్ట్

ఇచ్ఛాపురం, నవంబర్ 6 ప్రభాతవార్త

స్థానిక ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో 9 ఒరిస్సా మద్యం బాటిళ్లును కలిగిన భిర్లంగి గ్రామానికి చెందిన రత్నాల భగవాన్‌దాస్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ దుర్గాప్రసాద్ చెప్పారు. గతంలో కూడా ఇతనిపై కేసులు ఉండడంతో బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## హైస్కూల్‌లో అగ్నిమాపక సదస్సు

వీరఘట్టం, నవంబర్ 6 ప్రభాతవార్త



మండలంలోని వీరఘట్టం, వండువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పాలకొండ అగ్నిమాపక శాఖ అధికారి జామి సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో అగ్నిమాపక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో మంటలను నివారించే పద్ధతులు స్టార్వేషన్, బ్లాంకెటింగ్, కూలింగ్ గూర్చి వివరించారు. మరియు ప్రమాదంలో గాయపడిన లేదా స్పృహ కోల్పోయిన వారిని సురక్షిత ప్రదేశానికి తరలించే ఫైర్ మ్యాన్ లిఫ్ట్ పద్ధతి, ముందు వెనుక పద్ధతి, నాలుగు చేతుల పద్ధతిలపై తర్ఫీదు ఇచ్చారు. పాలకొండ అగ్నిమాపక కేంద్రం ల్యాండ్ లైన్ నెంబర్ 08941260111 లేదా టోల్‌ఫ్రీ నెంబర్ 101 లేదా 9553918425లో ద్వారా సమాచారం అందించిన ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వండువ ప్రధానోపాధ్యాయులు కె.సూర్యనారాయణ, జి.దేవలింగం, జీవశాస్త్ర ఉపాధ్యాయులు సిహెచ్ రాంబాబు, హిందీ పండితులు, ఎ.నాగేశ్వరరావు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మారకద్రవ్యాల నిరోధంపై అవగాహన

సీతంపేట, నవంబర్ 6 ప్రభాతవార్త

మారక ద్రవ్యాల నిరోధంపై వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగిందని సీతంపేట ఎస్సై అమ్మన్నరావు తెలిపారు. బుధవారం కుడ్డపల్లి జంక్షన్ వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారణ, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత చిరునామా: **1.** మెస్సర్స్ వారాహి నారాయణ గణపతి సిమెంట్ బ్రిక్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : **శ్రీమతి పదాల బేబి రెడ్డి,** భర్త : పదాల రామచంద్రారెడ్డి, బురగం గ్రామం & పంచాయితీ, కంచిలి మండలం, శ్రీకాకుళం జిల్లా., **2. శ్రీమతి పదాల బేబి రెడ్డి,** భర్త : పదాల రామచంద్రారెడ్డి, డి.నెం. 17-156, బిఎస్ కాలనీ 2, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532284. **3. శ్రీ పదాల రామచంద్రారెడ్డి,** తండ్రి : సూరారెడ్డి, డి.నెం. 17-156, బిఎస్ కాలనీ 2, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532284. **4. శ్రీ తాడి సూర్యనారాయణ రెడ్డి,** తండ్రి: సత్యనారాయణ రెడ్డి, డి.నెం.4-8, పల్లపు వీధి, కుటుకులూరు, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533264. **5. శ్రీ కర్రి శ్రీనివాసరెడ్డి,** తండ్రి : కర్రి సత్యనారాయణ రెడ్డి, గాంధీ నగర్, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532284.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 01-11-2023**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.01-11-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.98,69,534/-** (అక్షరాల తొంభై ఎనిమిది లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.02.11.2023** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది. 25.01.2024**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 31-01-2024**న **(ఈనాడు : శ్రీకాకుళం జిల్లా (తెలుగు)** మరియు **ది హిందూ : విశాఖపట్నం అప్‌ట్ స్టేషన్ ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.01-11-2023**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తుల వివరములు**

**1. శ్రీ కర్రి శ్రీనివాసరెడ్డి మరియు శ్రీ తాడి సూర్యనారాయణ రెడ్డి గార్లకు చెందిన ఆస్తి : ఐటమ్ నెం.1:** శ్రీకాకుళం జిల్లా, సోంపేట సబ్ రిజిస్ట్రేషన్, సోంపేట మండలం, సోంపేట పంచాయితీ, మొగలికొత్తూరు గ్రామం, ఇందిరమ్మపేట వీధి చివర, ఖాళీ స్థలం దక్షిణం వైపు సమీప డోర్ నెం.17-407 వద్ద సర్వే నెం.220/4 లోని V ని సూచిస్తున్న కొలతలు తూర్పు - పడమర 40 అ॥లు, ఉత్తరం - దక్షిణం 50 అ॥లు, 2000 చ॥అ॥లు లేదా 222.22 చ॥గ॥లు మరియు 186.66 చ॥మీ॥లకు సమానమైన విస్తీర్ణం గల ప్లాట్ నెం.6 ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** బెండ్లం దామోదరం గారి ఖాళీ స్థలం, **దక్షిణం :** పూట్ల గాంధీ గారి ఖాళీ స్థలం, **పడమర :** బొండపల్లి సింహాచలం గారి ఖాళీ స్థలం, **ఉత్తరం :** రాజమార్గం (రోడ్డు). **ఐటమ్ నెం.2:** శ్రీకాకుళం జిల్లా, సోంపేట సబ్ రిజిస్ట్రేషన్, సోంపేట మండలం, సోంపేట పంచాయితీ, మొగలికొత్తూరు గ్రామం, ఇందిరమ్మపేట వీధి వెనుక వైపు, ఖాళీ స్థలం దక్షిణం వైపు సమీప డోర్ నెం.18-256 వద్ద సర్వే నెం.220/4 ని సూచిస్తున్న కొలతలు తూర్పు - పడమర 20 అ॥లు, ఉత్తరం - దక్షిణం 50 అ॥లు, 1000 చ॥అ॥లు లేదా 112 చ॥గ॥లు మరియు 93.33 చ॥మీ॥లకు సమానమైన విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** పదాల రామచంద్రారెడ్డి, తాడి సూర్యనారాయణ రెడ్డి గార్ల ఖాళీ స్థలం, **దక్షిణం :** పూట్ల మోహన్ దాస్ గాంధీ గారి ఖాళీ స్థలం, **పడమర :** తేజేశ్వరరావు గారి ఖాళీ స్థలం, **ఉత్తరం :** రాజమార్గం (రోడ్డు).

**2. శ్రీ పదాల రామచంద్రారెడ్డి మరియు శ్రీ తాడి సూర్యనారాయణ రెడ్డి గార్లకు చెందిన ఆస్తి :** శ్రీకాకుళం జిల్లా, కంచిలి మండలం, బురగం పంచాయితీ, బురగం గ్రామం వద్ద **1.** సర్వే నెం.40/5ఎ లోని ఎ.0.07 సెంట్లు లేదా 0.028 హెక్టార్లు, **2.** సర్వే నెం.40/4 లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, **3.** సర్వే నెం.40/11ఎ లోని ఎ.0.09 సెంట్లు లేదా 0.036 హెక్టార్లు, **4.** సర్వే నెం.40/6ఎ లోని ఎ.0.04 సెంట్లు లేదా 0.016 హెక్టార్లు, **5.** సర్వే నెం.40/10ఎ లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, **6.** సర్వే నెం.40/8ఎ లోని ఎ.0.24 సెంట్లు లేదా 0.096 హెక్టార్లు, **7.** సర్వే నెం.40/9ఎ లోని ఎ.0.16 సెంట్లు లేదా 0.064 హెక్టార్లు, **8.** సర్వే నెం.40/2 లోని ఎ.0.05 సెంట్లు లేదా 0.020 హెక్టార్లు, **9.** సర్వే నెం.41/2ఎ లోని ఎ.0.12 సెంట్లు లేదా 0.048 హెక్టార్లు, **10.** సర్వే నెం.41/3ఎ1 లోని ఎ.0.11 సెంట్లు లేదా 0.044 హెక్టార్లు, **11.** సర్వే నెం.39/14ఎ లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, **12.** సర్వే నెం.39/9ఎ లోని ఎ.0.07 సెంట్లు లేదా 0.028 హెక్టార్లు, **13.** సర్వే నెం.39/3 లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, **14.** సర్వే నెం.39/5 లోని ఎ.0.15 సెంట్లు లేదా 0.060 హెక్టార్లు, **15.** సర్వే నెం.39/12ఎ లోని ఎ.0.01 సెంట్లు లేదా 0.004 హెక్టార్లు, **16.** సర్వే నెం.40/3 లోని ఎ.0.11 సెంట్లు లేదా 0.044 హెక్టార్లు, **17.** సర్వే నెం.39/10ఎ లోని ఎ.0.03 సెంట్లు లేదా 0.012 హెక్టార్లు, **18.** సర్వే నెం.39/13ఎ లోని ఎ.0.04 సెంట్లు లేదా 0.016 హెక్టార్లు, **19.** సర్వే నెం.40/1 లోని ఎ.0.06 సెంట్లు లేదా 0.024 హెక్టార్లు, **20.** సర్వే నెం.40/7ఎ లోని ఎ.0.04 సెంట్లు లేదా 0.016 హెక్టార్లు, **మొత్తం ఎ.1.79 సెంట్లు లేదా 0.716 హెక్టార్లు లేదా 8663.6 చ॥గ॥లు లేదా 7277.42 చ॥మీ॥ల విస్తీర్ణం** గల మెట్ట భూమి యావత్తు ఆస్తి. **ఆస్తి హద్దులు: తూర్పు:** నీటి కాలువ, **దక్షిణం :** గుర్రు లక్ష్మీ నారాయణ, పైడిశెట్టి రాధారాణి & ఇతరుల మెట్ట భూమి, **పడమర :** గుర్రు చంద్రమ్మ, పైడిశెట్టి రాధారాణి & ఇతరుల మెట్ట భూమి, **ఉత్తరం:** జలాంత్రకోట రోడ్డు మరియు గుర్రు చంద్రమ్మ & ఇతరుల మెట్ట భూమి.

తేది: 06-11-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## టెస్ట్ ర్యాంకింగ్స్ టాప్ 20 నుండి కోహ్లీ ఔట్

**ఢిల్లీ:** ఐసీసీఐ టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్-20 నుండి స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ నిష్క్రమించాడు. ఇప్పటి వరకూ ఉన్న ర్యాంకింగ్స్‌లో తాజాగా విడుదల చేసిన జాబితాలో 8 స్థానాలకు దిగజారిన అతడు ప్రస్తుతం 22వ స్థానానికి పరిమితమయ్యాడు. ఇదే సమయంలో టాప్-10లోకి టీమిండియా మరో స్టార్ క్రికెటర్ రిషబ్ పంత్ దూసుకొచ్చాడు. గతంలో ఉన్నవాటి కంటే 5 స్థానాలు ఎగబాకి 6వ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ కూడా 2 స్థానాలు దిగజారి 26వ స్థానానికి చేరుకున్నాడు. యశస్వి జైస్వాల్ మాత్రం ఒక స్థానం కోల్పోయి 4వ పొజిషన్‌లో ఉన్నాడు. యంగ్ ప్లేయర్ శుభ్‌మన్ గిల్ ఈ ర్యాంకింగ్స్‌లో 4 స్థానాలను మెరుగుపరచుకుని 16వ పొజిషన్‌కు చేరుకున్నాడు. ఇక బౌలింగ్ ర్యాంకింగ్స్ లో భారత్ ప్లేయర్లు టాప్-10 పొజిషన్‌లో ఉన్నారు. రవిచంద్రన్ అశ్విన్ ఒక స్థానం దిగజారి 5వ స్థానానికి పడిపోగా, రవీంద్ర జడేజా 2 స్థానాలు మెరుగుపరచుకుని 6వ స్థానంలోను, జస్‌ప్రీత్ బుమ్రా 3వ స్థానంలో కొనసాగుతున్నారు. ఇక వాషింగ్టన్ సుందర్ మాత్రం 7 స్థానాలు మెరుగుపరచుకుని 46వ స్థానానికి చేరుకున్నాడు.



ఆట

## వరల్డ్ టైటిల్ మన్‌దీప్ కైవసం

**ఢిల్లీ:** భారత్ ప్రొఫెషనల్ బాక్సర్ మన్‌దీప్ జాంగ్రా అంతర్జాతీయ బాక్సింగ్ వేదికపై అపూర్వ విజయం సాధించాడు. ప్రపంచ బాక్సింగ్ సమాఖ్య (డబ్ల్యూబీఎఫ్) సూపర్ ఫెదర్ వెయిట్‌లో మన్‌దీప్ ప్రపంచ ఛాంపియన్‌గా ఆవిర్భవించాడు. కేమన్ ఐలాండ్స్‌లో జరిగిన ఈ ఈవెంట్ టైటిల్ పోరులో బ్రిటన్ బాక్సర్ కొనొర్ మెకింటోష్‌ను మన్‌దీప్ కంగుతినిపించాడు. 31 ఏళ్ల ఈ హరియాణా స్టార్ పంచ్ పవర్ ముందు బ్రిటన్ ప్రత్యర్థి నిలువలేకపోయాడు. ఆరంభ రౌండ్ నుండి ప్రత్యర్థిపై ముష్టిఘాతాలు కురిపించిన భారత్ బాక్సర్ మొత్తం 10 రౌండ్ల పాటు మెకింటోష్‌కు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగాడు. రౌండ్ రౌండ్‌కు తన పంచ్‌కు పదును పెరిగిపోవడంతో ప్రత్యర్థికి ఎటూ పాలుపోలేదు. అమెచ్యూర్ సర్క్యూట్స్‌లో 12 సార్లు రింగ్‌లోకి దిగితే కేవలం ఒకే ఒక్కసారి ఓడిన మన్‌దీప్ 11 సార్లు ఘన విజయం సాధించాడు. కాగా 2014 గ్లాస్కో కామన్వెల్త్ క్రీడల్లో జాంగ్రా రజత పతకం గెలిచాడు. మాజీ ఒలిపింక్ రజత పతక విజేత రాయ్ జోన్స్ జూనియర్ మన్‌దీప్‌ను ఛాంపియన్‌గా మలిచాడు.

# గంభీర్ X రోహిత్

## కోచ్, కెప్టెన్ మధ్య వార్

## భిన్నాభిప్రాయాలతో ఓటమి పరంపర

### రెండుగా చీలిన టీమిండియా



**ఢిల్లీ:** టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు కెప్టెన్ రోహిత్ శర్మకు మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. ఇద్దరూ వేర్వేరే అభిప్రాయాలతో ముందుకు వెళ్లడంతో దాని ప్రభావం జట్టుపై తీవ్రంగా చూపుతోంది. ఫలితంగా టీమిం డి యాలోని ఆటగాళ్లు రెండు వర్గాలుగా చీలిపోయినట్లు చర్చ జరుగుతోంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి ముందు ఈ విధమైన పరిణామాలు చోటు చేసుకోవడంతో దాని ప్రభావం జట్టుపై చూపే ఛాన్స్ ఉంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్స్‌కు చేరాలంటే భారత్ జట్టు ఆస్ట్రేలియాను తప్పని సరి పరిస్థితుల్లో 4 మ్యాచ్‌ల్లో ఓడించాల్సి ఉంటుంది. ఇందు కోసం టీమిండియా కోచ్, కెప్టెన్‌లు ఒకే మాటపై ఉండటం అత్యంత ముఖ్యం. బలమైన జట్టుగా గుర్తింపు పొందిన ఆస్ట్రేలియాను, పైగా తన స్వదేశంలో జరిగే మ్యాచ్‌లోను టీమిండియా ఓడించడం అంత సులభం కాదు. ఆస్ట్రేలియాను ఓడించడం భారత్ జట్టుకు కఠిన పరీక్షేఅవుతుంది. ప్రతీ పరుగులోనూ, షాట్‌లోనూ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. అయితే గంభీర్, రోహిత్‌ల మధ్య ఏర్పడిన మనస్పర్థలు జట్టును గందరగోళానికి గురి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే టెస్టు సిరీస్‌లో న్యూజిలాండ్ చేతిలో టీమిండియా ఘోర పరాజయాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ ఓటమి తర్వాత ఇప్పుడు భారత్ జట్టుపై అనేక ప్రశ్నలు తలెత్తు తున్నాయి. జట్టు ఎంపిక నుండి కోచ్, కెప్టెన్ల వ్యూహం వరకూ లోపాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పుడు ఈ ఓటమికి సంబంధిం చి ఓ నివేదికలో కొత్త వాదన వినిపిస్తోంది. దీని ప్రకారం కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ గౌతం గంభీర్ మధ్య చెడినట్లు తెలుస్తోంది. వీరి అభిప్రాయాల్లో చాలా తేడా ఉంది. రోహిత్ శర్మ ఏదో భిన్నంగా ఆలోచిస్తాడు. గంభీర్ వేరే అభిప్రాయాన్ని కలిగి ఉన్నట్లు ప్లేయర్ల మధ్య చర్చ జరుగుతోంది. వాస్తవానికి గంభీర్ కోచ్ అయినప్పటి నుండి భారత్ జట్టు ఎన్నో ఘోర పరాజయాలను ఎదుర్కోవాల్సి వచ్చింది. శ్రీలంకతో జరిగిన టెస్టు సిరీస్‌లోనూ భారత్ జట్టు పరాజయం పాలైంది. ఆ తర్వాత న్యూజిలాండ్‌పై ఘోర పరాజయాన్ని చవిచూసింది. స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో తొలిసారిగా 3-0 తేడాతో టీమిండియా వైట్‌వాష్ అయింది. గంభీర్ కోచింగ్‌లో టీమిండియా ఎన్నో అవమానకరమైన పరాజయాలను ఎదుర్కోవాల్సిన వస్తోందనే అభిప్రాయం జట్టు సభ్యుల్లో సైతం వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల్లో భారత్ జట్టు ఆస్ట్రేలియాతో తదుపరి టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా టీమిండియా ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో పాల్గొంటుంది. ఈ సిరీస్‌కు ముందు తెరపైకి గంభీర్, రోహిత్‌ల మధ్య విభేధాలు బయటపడటం విశేషం. రోహిత్, గంభీర్ హోమ్ టెస్టు మ్యాచ్‌లకు వివిధ రకాల పిచ్‌లను కోరుకుంటున్నారు. గంభీర్ ర్యాంక్ టర్నర్ పిచ్ కావాలని అంటున్నాడు. ఇది కాకుండా జట్టు ఎంపిక విషయంలో కూడా భిన్నాభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి. డిఫెన్సివ్‌గా ఆడాలని గంభీర్. అటాకింగ్ క్రికెట్ ఆడాలని రోహిత్ వేర్వేరు ఆలోచనలతో ఉన్నారు. రావడంతో దాని ప్రభావం జట్టుపై చూపుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.



## మహిళల వన్డే ర్యాంకుల్లో..

# టాప్ 10లోకి హర్మన్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా ప్లేయర్లు అదరగొట్టారు. భారత్ మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ టాప్ 10లోకి దూసుకెళ్లింది. ఈ మేరకు ఐసీసీ మహిళల వన్డే ర్యాంకులను విడుదల చేసింది. భారత్ క్రికెటర్లతో పాటు, న్యూజిలాండ్ ప్లేయర్లు తమ స్థానాలు, పాయింట్లను మెరుగుపర్చుకున్నారు. టీమిండియా కెప్టెన్ హర్మన్ 654 పాయింట్లతో మూడు స్థానాలు ఎగబాకి పాయింట్ల పట్టికలో 9వ ర్యాంక్‌కు దూసుకెళ్లింది. న్యూజిలాండ్‌పై వన్డే శతకం బాదిన స్మృతి మంధాన ర్యాంకింగ్స్‌లో ఎలాంటి మార్పు లేదు. ప్రస్తుతం మంధాన 728 పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. గతంలో పోలిస్తే 703 పాయింట్ల నుండి 728 పాయింట్కుఉ చేరింది. దీంతో టాప్-3 ర్యాంకుకు చేరువగా వచ్చింది. లారా వాల్వార్డ్ట్ 756 పాయింట్లు, నాట్ స్కివెర్ బ్రంట్ 760 పాయింట్లు, చమరి ఆటపట్టు 733 పాయింట్లుతో మూడు స్థానాల్లోన నిలిచారు. ఆల్ రౌండర్ దీప్తి శర్మ 538 పాయింట్లతో భారత్ తరపున టాప్-20లో నిలిచిన మూడో ప్లేయర్ కావడం విశేషం. ప్రస్తుతం ఆమె ఒక ర్యాంక్‌ను మెరుగు పర్చుకుని 19వ ప్లేస్‌లో ఉంది. ఇక బౌలింగ్ విభాగంలో దీప్తి శర్మ 2వ ర్యాంక్‌లో కొనసాగుతోంది. ప్రస్తుతం 703 పాయింట్లు సాధించినా ర్యాంక్ విషయంలో మాత్రం మార్పు లేదు. ఇంగ్లండ్ బౌలర్ సోఫీ ఎక్లెస్టోన్ 770 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉంది. భారత్ యువ బౌలర్ ప్రియా మిశ్ర ఏకంగా 77 స్థానాలను మెరుగుపర్చుకోవడం విశేషం. ఫలితంగా మొదటి సారి టాప్-100 ర్యాంకుల్లోకి దూసుకొచ్చింది. ప్రస్తుతం 271 పాయింట్లతో 83వ స్థానాన్ని దక్కించుకుంది. రేణుకా సింగ్ 424 పాయింట్లతో నాలుగు స్థానాలకు ఎగబాకి 32వ ర్యాంకు చేరింది. కాగా ఆల్ రౌండర్ల జాబితాలో దీప్తి శర్మ ఒక్క ప్లేయరే భారత్ నుండి టాప్-10లో నిలిచింది. దీప్తి 378 పాయింట్లతో 4వ స్థానంలో కొనసాగుతోంది. ఈ విభాగంలో దక్షిణాఫ్రికా ప్లేయర్ మరిజ్నె కాప్ 404 పాయింట్లతో మొదటి స్థానాంలో ఉంది. అలాగే ఐసీసీ మహిళల ఛాంపియన్‌షిప్‌లో 25 పాయింట్లతో భారత్ 3వ స్థానంలో నిలిచింది. 21 పాయింట్ల నుండి 20 పాయింట్లకు పడిపోయిన న్యూజిలాండ్ 6వ స్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ 28 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉన్నాయి.

## మలేసియాతో పోరుకు.. భారత్ ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

**ఢిల్లీ:** మలేషియా జట్టుతో హైదరాబాద్ వేదికగా జరిగే ఫిఫా ఇంటర్నేషనల్ ఫ్రెండ్లీ టోర్నమెంట్ కోసం అచల భారత్ ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) జట్టును ప్రకటించింది. 26 మందితో కూడిన ప్రాబబుల్స్‌ను ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 18వ తేదీన మలేషియాతో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ జరగనుంది. గత జనవరి నుండి మోకాలి గాయంతో బాధపడుతున్న డిఫెండర్ సందేశ్ జింగాన్ తిరిగి జట్టులో చోటు దక్కించుకున్నాడు.

ఈ భారత్ ఫుట్‌బాల్ జట్టులో గోల్ కీపర్లుగా అమ్రీందర్ సింగ్, గురుప్రీత్ సింగ్ సంధు, విశాల్ కైత్, డిఫెండర్లగా ఆకాశ్ సంగ్వాన్, అన్వర్ అలీ, ఆశిష్ రాయ్, చింగ్లెన్సనా సింగ్ కోన్షమ్, హ్మింగ్తన్మానియా రాల్టే, మెహతాబ్ సింగ్, రాహుల్ భేకే, రోషన్ సింగ్ నౌరెమ్, సందేశ్ జింగాన్, మిడ్‌ఫీల్డర్లుగా అనిరుధ్ థాపా, బ్రాండన్ ఫెర్నాండెజ్, జీక్సన్ సింగ్ తౌనోజామ్, జతిన్ ఎంఎస్, లాలెంగ్మానియా రాల్టే, లిస్టన్ కొలాకో, సురేష్ సింగ్ వాంగ్జామ్, విబిన్ మోహనన్‌నన్, ఫార్వర్డ్‌లుగా ఎడ్మండ్ లాల్రిండికా, ఇర్ఫాన్ యాదవ్, ఫరూఖ్ చౌదరి, లాలియన్ జులా చాంగ్టే, మన్వీర్ సింగ్, విక్రమ్ పర్తాప్ సింగ్ ఉన్నారు.



## మహిళల గ్రాండ్‌లో హంపి ఓటమి

**ఢిల్లీ:** ఫిడే మహిళల గ్రాండ్ ప్రీ రెండో అంచె ఆ రో రౌండ్లో భారత్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి ఓటమి పాలైంది. కజికిస్థాన్‌లోని షైంకెంట్‌లో జరిగిన ఈ రౌండ్‌లో తెల్ల పావులతో బరిలోకి దిగిన హంపిని గ్రీస్‌కు చెందిన స్టావ్‌రౌలా సోలకిడౌ 41వ ఎత్తులో ఓటమిపాల్చేసింది. మరో భారత్ జీఎం దివ్యాదేశ్‌ముఖ్ తన గేమ్‌ను డ్రా చేసుకుంది. ఈ పోటీల్లో ఓటమి లేకుండా దూసుకెళుతున్న రష్యా జీఎం అలెక్సాండ్రా గోరియాచ్కినా ఆరో రౌండ్లో జర్మనీకి చెందిన ఎలిజబెత్‌పై నెగ్గి మొత్తం 5 పాయింట్లతో టాప్‌లో కొనసాగుతోంది.

# స్టాక్ సూచీలకు అమెరికా ఎన్నికల జోష్

మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ వంటిషేర్లు లాభాల్లో ముగిసా

## వాణిజ్యం

**ముంబై, నవంబరు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ లాభాల్లో ముగిసాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం దాదాపు ఖరారైన వేళ, అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ రాణించాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకుపైగా లాభపడగా, నిఫ్టీ 24,500 పాయింట్లకు కాస్త దూరంలో నిలిచింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్క రోజులోనే రూ.8 లక్షల కోట్లు పెరిగి రూ.452 లక్షల కోట్లకు పెరిగింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో ట్రంప్ పైచేయి సాధించడంతో ముఖ్యంగా ఐటి షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఇన్ఫోసిస్, టిసిఎస్, రిలయన్స్ వంటి షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. నిఫ్టీ ఐటి సూచి దాదాపు 4శాతం మేర లాభపడింది. మరోవైపు ట్రంప్ వస్తే చైనాపై సుంకాల మోత మోగుతుందన్న కారణంలో హాంకాంగ్, షాంఘై మార్కెట్లు నష్టాల్లో ముగిసాయి. చివరికిసెన్సెక్స్ 901.50 పాయింట్లు పెరిగి 80,378.13 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 270.75 పాయింట్లు పెరిగి 24,484 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.30గా ఉంది. టిసిఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ వంటిషేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, యాక్సిస్‌బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# లక్ష కోట్ల కంపెనీగా 'వారీ ఎనర్జీస్'




**ముంబై, నవంబరు 6:** సోలార్ ప్యానెళ్ల తయారీ సంస్థ 'వారీ ఎనర్జీస్' షేర్లు సరికొత్త గరిష్టాలకు చేరింది. గతవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చిన షేర్లు బుధవారం ట్రేడింగ్ సెషన్‌లో దూసుకెళ్తున్నాయి. దలాల్ స్ట్రీట్‌లో లిస్ట్ అయిన వారంలోనే 49శాతం షేర్లు రాణించాయి. దీంతో లక్ష కోట్ల కంపెనీగా వారీ ఎనర్జీస్ అవతరించింది. వారీ ఎనర్జీస్ పబ్లిక్‌ఇష్యూ (ఐపిఒ) అక్టోబర్ 28న దాదాపు 70శాతం ప్రీమియంతో లిస్టయింది. కంపెనీ ఇష్యూ ధర రూ.1,503 కాగా, బిఎస్ఇలో 69.66శాతం ప్రీమియంతో రూ.2,550 వద్ద నమోదైంది. ఎన్ఎస్ఇలోనూ 66.33శాతం లాభంతో రూ.2500 వద్ద నమోదైంది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 67,866 కోట్లకు చేరింది. మార్కెట్ లిస్టింగ్ తర్వాత నుంచి ఏడు ట్రేడింగ్ సెషన్లలో కంపెనీ షేర్లు వరుసగా పుంజుకుంది. దీంతో ఇప్పటి వరకు వారీ ఎనర్జీ స్ షేర్లు 49.72శాతం లాభపడ్డాయి. బుధవారం మొత్తం 7.53 లక్షలషేర్లు చేతులు మారాయి. దీని విలువ రూ.271.59 కోట్లు. బిఎస్ఇలో కంపెనీ మార్కెట్ విలువ రూ.1,03,779.62 కోట్లకు చేరింది.

## మార్కెట్‌కు స్కోడా 'కైలాక్'

**న్యూఢిల్లీ, నవంబరు 6:** దేశీయ విఫణిలో అత్యంత ప్రజాదరణ పొందిన చెక్ రిపబ్లిక్ కార్ల తయారీ సంస్థ స్కోడా మరో కాంపాక్ట్ ఎస్‌యువిని కైలాక్ పేరుతో లాంచ్ చేసింది. ప్రత్యేకంగా భారతీయ వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని కంపెనీ ఈ కారును లాంచ్ చేసింది. దీని ధర రూ.7.89 లక్షలతో ప్రారంభమవుతుంది. ఈ కారు కోసం 2024 డిసెంబర్ 2 నుంచి బుకింగ్స్ స్వీకరించబడం ప్రారంభమవుతుంది. ఇప్పటికే మార్కెట్లో అందుబాటులో ఇతర స్కోడా కార్ల కంటే కైలాక్ కొంత భిన్నంగా ఉండడం చూడవచ్చు. 17 ఇంచెస్ అల్లాయ్ వీల్స్ పొందిన ఈ ఎస్‌యువి డ్యూయల్ డిజిటల్ స్క్రీన్‌లు, పవర్డ్ సీట్, లెథెరెట్ అప్హోల్స్టరీ, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ, యాంబియంట్ లైటింగ్, సిక్స్-స్పీకర్ కాంటన్ సౌండ్ సిస్టమ్ వంటి ఫీచర్స్ పొందుతుంది. స్కోడా కైలాక్ 1.0 లీటర్ టిఎస్ఐ పెట్రోల్ ఇంజిన్ పొందుతుంది. ఇది 114 బిహెచ్‌పి పవర్,




178 ఎన్‌ఎం టార్క్ అందిస్తుంది. ఇంజిన్ 6 స్పీడ్ మాన్యువల్, లేదా ఆటోమాటిక్ గేర్‌బాక్స్ ఆప్షన్స్ పొందుతుంది. ఈ కొత్త కారు మార్కెట్లో హ్యుండాయ్ వెన్యూ, కియా సోనెట్, మహీంద్రా ఎక్స్‌యువి 3 ఎక్స్‌ఒ, మారుతి ఫ్రాంక్స్, బ్రెజ్జా, టయోటా టైసర్ వంటి వాటిని ప్రధాన ప్రత్యర్థిగా ఉంటుంది.


## పసిడిపై యుఎస్ ఎన్నికల ఎఫెక్ట్

**ముంబై, నవంబరు 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోంది. ఈక్విటీ మార్కెట్ల నుంచి గోల్డ్, బాండ్స్, క్రిప్టో కరెన్సీల వరకు ఉంది. ప్రస్తుతం హోరాహోరీగా సాగుతున్న ఎన్నికల సమరంలో ట్రంప్ విజయానికి అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్న వేళ పసిడి ధరలు సైతం స్వల్ప పెరుగుదలను చూశాయి. ఈ క్రమంలో భారతీయ స్టాక్ మార్కెట్లు సైతం లాభాలతో ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి. 22 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు రూ.1000 పెరుగుదలను చూసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో నేడు పెరిగిన రిటైల్ గోల్డ్ ధరలను పరిశీలిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.7365, ముంబైలో రూ.7365, ఢిల్లీలో రూ.7380, కోల్‌కత్తాలో రూ.7365, బెంగళూరులో రూ.7365, కేరళలో రూ.7365, వడోదరలో రూ.7370, అహ్మదాబాదులో రూ.7370, జైపూరులో రూ.7380, కోయంబత్తూరులో రూ.7365, మంగళూరులో రూ.7365, నాశిక్‌లో రూ.7368, మైసూరులో రూ.7365, అయోధ్యలో రూ.7380, బళ్లారిలో రూ.7365, గురుగ్రాములో రూ.7380, నోయిడాలో రూ.7380 వద్ద కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు నిన్నటితో పోల్చితే 100 గ్రాములతో పోల్చితే నేడు 1100 రూపాయల పెరుగుదలను చూసింది. దీంతో దేశంలోని ప్రముఖ నగరాల్లో పెరిగిన గోల్డ్ విక్రయ ధరలను గమనిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.8035, ముంబైలో రూ.8035, ఢిల్లీలో రూ.8050, కోల్‌కత్తాలో రూ.8035, బెంగళూరులో రూ.8035, కేరళలో రూ.8035, వడోదరలో రూ.8040, అహ్మదాబాదులో రూ.8040, జైపూరులో రూ.8050, కోయంబత్తూరులో రూ.8035, మంగళూరులో రూ.8035, నాశిక్ లో రూ.8038, మైసూరులో రూ.8035, అయోధ్యలో రూ.8050, బళ్లారిలో రూ.8035, గురుగ్రాములో రూ.8050, నోయిడాలో రూ.8050గా ఉన్నాయి. ఏపీతెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖలో గ్రాము ధర రూ.7365గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.8035 వద్ద ఉంది. ఇదే క్రమంలో హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.7365గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.8035 వద్ద కొనసాగిం ది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి బుధవారం రూ.1,05,000 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి.



## ట్రంప్ గెలుపు.. ఆన్‌సైట్ టెక్కీల పరిస్థితి ఏమిటి!

**వాషింగ్టన్, నవంబరు 6:** అమెరికా ఎన్నికల ఫలితాల్లో ట్రంప్ ప్రభంజనం కొనసాగుతున్న వేళ.. భారతీయ ఐటీ పరిశ్రమ భవిష్యత్తు ఎలా ఉండనుందనే ప్రశ్నలు చాలా మందిలో ఉన్నాయి. దీనికి తోడు టెక్ జాబ్ కొట్టాలి అమెరికాలో గ్రీన్ కార్డ్ పట్టాలి అని ఆశల్లో ఉన్న భారతీయ ఐటీ నిపుణుల పరిస్థితిపై కూడా అనేక అనుమానాలు వినిపిస్తున్నాయి. ట్రంప్ గెలుపు దాదాపుగా ఫిక్స్ అయిన వేళ భారతీయ స్టాక్ మార్కెట్లలోని లిస్టెడ్ ఐటీ కంపెనీల షేర్లను కొనేందుకు ఇన్వెస్టర్లు ఎగబడుతున్నారు. ట్రంప్ రాకతో అమెరికా ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకోవటం వల్ల చాలాకాలంగా మందగించిన ఐటీ పరిశ్రమ వ్యాపారం వేగంగా పెరుగుతుందని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. తాజాగా ట్రంప్ ఫలితాలపై మాట్లాడుతూ అమెరికాలో తిరిగి స్వర్ణయుగం తన పరిపాలనలో వస్తుందని చెప్పారు. మేక్ అమెరికా గ్రేట్ అగెయిన్ అంటూ నినదించారు. అయితే ట్రంప్ ఎన్నికతో భారతీయ ఐటీ సంస్థలు భారీ ప్రభావాన్ని చూడనున్నాయని విశ్లేషకులు ఇప్పటికే వెల్లడించారు. హెచ్1బి వీసా పాలసీల నుండి అవుట్‌సోర్సింగ్ నిబంధనల వరకు భారతీయ టెక్ దిగ్గజాలను ప్రభావితం చేసే అనేక నిర్ణయాలను రానున్న రోజుల్లో కనిపించనున్నాయి. ప్రతిభావంతులైన వర్కర్లు, భారతీయ ఐటీ సంస్థలపై ఊహించిన స్థాయిలో ప్రభావం కనిపించకపోవచ్చని కొందరుభావిస్తున్నారు. వాస్తవానికి ట్రంప్ అమెరికన్లకు స్థానిక ఉద్యోగాలను అందిస్తారని చాలా మంది భావిస్తున్నారు. ఇప్పుడు అందరి చూపు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్, ఐటీ వంటి రంగాల్లో పనిచేయటానికి వచ్చే విదేశీ వ్యక్తులకు అందించే హెచ్1బి వీసాలపైనే ఉంది. ఐటీ దిగ్గజాలైన టీసీఎస్, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్సీఎల్ టెక్ సంస్థలు తమ అమెరికన్ క్లయింట్ల అయితే దీనిపై ఇటీవలి కాలంలో అధ్యక్ష



అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు భారతీయ ఐటీ నిపుణులపై ప్రభావం గురించి ఆందోళనలను రేకెత్తించాయి. నిపుణులు దీనిపై ఏమంటున్నారనే విషయాన్ని పరిశీలిస్తే.. ట్రంప్ గెలిచిన తర్వాత కూడా హెచ్1 బీ వీసాల విషయంలో పెద్దగా ఎలాంటి మార్పులు చేయకపోవచ్చని భావిస్తున్నట్లు యూఎస్ ఆధారిత కొట్చెన్‌లో ఎల్‌ఎల్‌పీ తెలిపింది.

## సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ ఛైర్మన్‌గా ఇండిగో కో-ఫౌండర్

**ముంబై, నవంబరు 6:** ఇండిగో కో-ఫౌండర్ 'రాకేష్ గంగ్వాల్' అమెరికాలోని ప్రధాన విమానాశ్రయాల్లో ఒకటైన సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. జులైలో బోర్డులో మెంబర్‌షిప్‌గా చేసిన గంగ్వాల్, ఇటీవల 108 మిలియన్ డాలర్ల విలువైన షేర్లను కొనుగోలుచేశారు. కొత్త బోర్డుకమిటీ అధ్యక్షుల పేర్లతో పాటుగా గంగ్వాల్ స్వతంత్ర బోర్డు ఛైర్మన్‌గా వ్యవహారిస్తారని ప్రకటించింది. సౌత్‌వెస్ట్ ఎయిర్ లైన్స్ తిరిగి బలమైన ఆర్థిక పనితీరును మార్గ నిర్దేశం చేసేందుకు ప్రెసిడెంట్, సిఇఒ బాబ్ జోర్డాన్ సహకారం కూడా ఉంటుందని గంగ్వాల్ పేర్కొన్నారు. సెప్టెంబరు 30, అక్టోబరు ప్రారంభంలో గంగ్వాల్ 3.6 మిలియన్ షేర్లను సౌత్‌వెస్ట్‌లో కొనుగోలు చేశారు. ఒక్కో షేరుకు 29 డాలర్ల నుంచి 30 డాలర్ల మధ్యలో ఉన్నాయి. మొత్తం పెట్టుబడి 108 మిలియన్ డాలర్లు. గంగ్వాల్ వరల్డ్‌స్పాన్ టెక్నాలజీస్‌కు ఛైర్మన్ అండ్ సిఇఒగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈయన ఐఐటి కాన్పూర్ పూర్వ విద్యార్థి. 2022లో స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీని స్థాపించారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.